




తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

గురువారం 25.01.2024 | సంపుటి : 10 సంచిక : 195 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

హైదరాబాద్ Simultaneously Published from Hyderabad & Karimnagar ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్







# ఫిబ్రవరిలో మెగా డీఎస్సీ

## మార్చిలో గ్రూప్ 2 నిర్వహిస్తాం •ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం

• నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు • ఏడాదికి పదివేల ఉద్యోగాలు: మంత్రి కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**యాదాద్రి భువనగిరి(జనంసాక్షి):** వచ్చే నెలలో మెగా డీఎస్సీ వేసి టీచర్ల పోస్టలను భర్తీ చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రడ్డి అన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీకోసం కసరత్తు చేస్తున్నామని అన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అననారు. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరోసారి విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ నేతలు ఐదు ఆరు నెలల్లో తీహార్ జైల్లో ఉంటారని అన్నారు. కేటీఆర్ కారు సర్వీసింగ్‌కి పోయిందని అంటున్నారని కారు సర్వీసింగ్ కు కాదు ఫిట్ నెస్ అయిపోయి స్క్రాప్ కింద షెడ్డుకు పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై అక్కసుతో మాట్లాడుతున్నారని అన్నారు. గంధమల్ల ప్రాజెక్టును పూర్తి చేసి ఆలేరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. ఆలేరు నియోజకవర్గనికి వచ్చిన మొదటిసారి 100 కోట్లు అభివృద్ధి పనులకు మంజూరు ఇచ్చానని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు.

**పార్లమెంట్ ఎన్నికల్లోపే నోటిఫికేషన్**

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీకి సిఎం రేవంత్ రెడ్డి వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఓ వైపు ఆరు గ్యారెంటీల అమలుపైనా కసరత్తు సాగుతోంది. ఇప్పటికే మూసేసిన పాఠశాలలను తెవాలని సిఎం రేవంత్ ఆదేశించారు., ఇందుకోసం మెగా డిఎస్సీ నిర్వహించాలని కూడా ఆదేశించారు. ఈక్రమంలో తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ముందడుగు పడింది. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు డీఎస్సీ అనుబంధ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ఈమేరకు పదవీ విరమణ చేయనున్న ఉపాధ్యాయుల వివరాలు సేకరిస్తోంది. ఈ సంవత్సరం మొత్తం 3,800 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు పదవీ విరమణ చేయనున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి వీరంతా 2021లోనే పదవీ విరమణ చేయాల్సి ఉండగా.. అప్పటి కేసీఆర్ ప్రభుత్వం రిటైర్‌మెంట్ వయసును మిగతా 2లో..

## ఆరుగురు ఐఏఎస్‌ల బదిలీ

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో ఆరుగురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన అధికారులు వీరే.. ఎన్.శ్రీధర్ – ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి మిగతా 2లో..

# ఎంపీ ఎన్నికలపై కాంగ్రెస్ కసరత్తు



## గెలుపు గుర్రాల కోసం వేట

• ఇప్పటికే నియోజకవర్గాల వారీగా పార్టీ బలబలాలపై జిల్లా, ఇంఛార్జీమంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి ఆరా
• రేపటి నుంచి క్షేత్రస్థాయిలో పర్యటన
• నేడు బూత్‌స్థాయి ఏజెంట్లతో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమావేశం
• మొత్తం 17 స్థానాల్లో ఇద్దరు నుంచి నలుగురు టికెట్ ఆశిస్తున్న నాయకులు

**హైదరాబాద్(జనంసాక్షి):** పార్లమెంట్ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో పార్టీబలోపేతంతో పాటు అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ దృష్టి సారించింది. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ఉమ్మడి జిల్లాల పరిధిలోని అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పార్టీ బలబలాలపై జిల్లా, ఇంఛార్జీమంత్రులతో ఆరాతీశారు. ఈ నెల 26 నుంచి క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు. బూత్‌స్థాయిలోని ఏజెంట్లు కీలకంగా వ్యవహరించడంతో అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించామన్న భావన కాంగ్రెస్‌లో వ్యక్తమవుతోంది. పార్లమెంట్ ఎన్నికల్లో వారి సేవలను సమర్థంగా వినియోగించుకునేలా నాయకత్వం ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. అందులో భాగంగా గురువారం బూత్‌స్థాయి ఏజెంట్లతో ఎల్బీస్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమావేశం కానున్నారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి వారికి దిశానిర్దేశం చేయనున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బలమైన అభ్యర్థుల కోసం కాంగ్రెస్ రాష్ట్రనాయకత్వం వేట సాగిస్తోంది. మొత్తం 17 స్థానాల్లో ఇద్దరు నుంచి నలుగురు టికెట్ ఆశిస్తున్నారు. వరంగల్ స్థానం ఎస్సీకి రిజర్వ్ అయినందున అద్దంకి దయాకర్‌ని బరిలో దింపే యోచనలో ఉండగా మరో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య టికెట్ ఆశిస్తున్నారు. నాగర్‌కర్నూల్ నుంచి పోటీకి సంపత్‌కుమార్, మల్లురవితోపాటు చారకొండ వెంకటేశ్ మిగతా 2లో..

# దీదీ ఒంటరి పోరాటం

## అదే బాటలో ఆప్

### పార్లమెంట్ ఎన్నికల్లో ఇరు పార్టీలు సొంతంగానే పోటీ

**కోల్‌కతా(జనంసాక్షి):** పశ్చిమ బంగా ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలసి పోటీచేసే ప్రసక్తి లేదన్నారు. బెంగాల్లో బిజెపిని ఓడించాలంటే తాను ఒంటరి పోరాటం చేయడమే మంచిదని నిర్ణయించానని అన్నారు. అందుకే ఈ సారి జరగబోయే లోక్‌సభ ఎన్నికలకు ఒంటరిగానే వెళ్తామని వెల్లడించారు. రాష్ట్రంలోని 42 సీట్లకు సంబంధించి కాంగ్రెస్‌తో ఎలాంటి సంప్రదింపులు జరగలేదన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాతే పొత్తుపై తదుపరి నిర్ణయం తీసుకుంటామని వివరించారు. కాంగ్రెస్ తో కలిసి కాకుండా ఈ సారికి ఒంటరిగానే ఎన్నికల బరిలో పోరాడతామని తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర గురించి తనకు సమాచారం లేదని మమతా బెనర్జీ స్పష్టం చేశారు. కాగా.. మమతా బెనర్జీపై కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి చేసిన వ్యాఖ్యలు తీవ్ర మిగతా 2లో..



# మూసీపై ముందుకు

### నది పునరుజ్జీవ ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డితో బ్రిటీష్ హైకమిషనర్ భేటీ



**హైదరాబాద్(జనంసాక్షి):** సీఎం రేవంత్ రెడ్డి బుధవారం సచివాలయంలో బ్రిటిష్ హై కమిషనర్ అలెక్స్ ఎల్లిస్‌తో భేటీ అయ్యారు. లండన్‌లోని థేమ్స్ రివర్ ప్రాజెక్టు తరహాలో హైదరాబాద్‌లో మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు సీఎం అలెక్స్ ఎల్లిస్‌తో తన ఆలోచనలను పంచుకున్నారు. ఇటీవల లండన్ పర్యటనలో అక్కడ థేమ్స్ నది నిర్వహిస్తున్న తీరు, రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు అభివృద్ధి చేసిన తీరును ప్రత్యేకంగా అధ్యయనం చేసినట్లు చెప్పారు. అదే మోడల్‌లో హైదరాబాద్‌లో మూసీ నదిని పునరుజ్జీవింప జేసేందుకు చేస్తున్న ప్రణాళికలను, ప్రాజెక్టుకు సంబంధించిన అవుట్ లైన్, థేమ్స్ నది తరహాలో అభివృద్ధి, తదితర అంశాలను ఆయనతో చర్చించారు. నదీ ఒడ్డున అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నదీ సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. పర్యావరణాన్ని కాపాడుతూ, సహజ వనరులకు విఘాతం లేకుండా మూసీ నదిని అభివృద్ధి చేస్తామని సీఎం అన్నారు. మిగతా 2లో..

# మెహదీపట్నం స్కైవాక్‌కు లైన్‌క్లియర్

• రక్షణ శాఖ భూములు అప్పగించిన కేంద్రం
• సీఎం చొరవతో స్పందించిన కేంద్ర ప్రభుత్వం



**హైదరాబాద్ (జనంసాక్షి):** హైదరాబాద్ సిటీలో మెహదీపట్నంలో స్కై వాక్ నిర్మాణానికి లైన్ క్లియర్ అయింది. త్వరలోనే స్కై వే నిర్మించనున్నట్లు హెచ్‌ఎండిఏ ప్రకటించింది. పెరిగిన ట్రాఫిక్ రద్దీ కారణంగా రోడ్లపై నడిచి వెళ్లే వారి భద్రత దృష్ట్యా ఇక్కడ స్కై వే నిర్మించాలనే ప్రతిపాదనలు ఎప్పటినుంచే ఉన్నాయి. రైతు బజార్ ప్రాంతంలో ఉన్న తమ భూములను ఇచ్చేందుకు కేంద్ర రక్షణ శాఖ అంగీకరించకపోవటంతో పీటముడి పడింది. రక్షణ శాఖ పరిధిలోని 0.51 ఎకరాల స్థలం తమకు బదిలీ చేయాలని గత ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవటంతో స్కై వాక్ పనులు నిలిచిపోయాయి. దీంతో అత్యంత రద్దీ ఉండే మెహదీపట్నం రైతు బజార్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరిగిపోయింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే సిటీలో ట్రాఫిక్ రద్దీని అధిగమించే చర్యలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. జనవరి 5వ తేదీన ఢిల్లీకి వెళ్లినప్పుడు ప్రత్యేకంగా రక్షణ శాఖ మంత్రిని కలిశారు. అక్కడున్న రక్షణ శాఖ భూములను మిగతా 2లో..

# మేం పార్టీ మారడం లేదు

## సమస్యలపై చర్చకు సీఎం రేవంత్‌తో భేటీ

### ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వెల్లడి

**హైదరాబాద్(జనంసాక్షి):** తాము పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఖండించారు. మంగళవారం సీఎంను కలిసి నియోజకవర్గాల సమస్యలు పరిష్కరించాలని, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరినట్లు స్పష్టం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిని కలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మిగతా 2లో..





## కెనడాలో కుప్పకూలిన కార్మికుల విమానం

### ఆరుగురి మృతి

**ఒట్టావా(జనంసాక్షి):** కెనడాలో విమాన ప్రమాదం చోటుచేసుకుంది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కార్మికులతో వెళ్తున్న విమానం కూలిపోవడంతో ఆరుగురు మృతి చెందారు .నార్త్‌వెస్ట్ టెరిటరీస్‌లో ఈ దుర్ఘటన జరిగింది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. రియో టింటో మైనింగ్ సంస్థకు చెందిన దియావిక్ వజ్రాల గని వద్దకు కొందరు కార్మికులతో పోర్ట్ స్మిత్ నుంచి చిన్న విమానం బయలుదేరింది. టేకాఫ్ అయిన కాసేపటికే మిగతా 2లో..



# బండి ఓ విఫల ఎంపీ

• ఆయన చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలి
• దేవుడితో రాజకీయాలు ముడిపెట్టడం సరికాదు
• బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):** కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఐదేండ్లు ఎంపీగా ఉన్న బండి సంజయ్ కరీంనగర్‌కు ఒక్క గుడి తెచ్చిండా? ఒక్క బడి తెచ్చిండా అని ప్రశ్నించారు. కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ స్థాయి సోషల్‌మీడియాలో వారియర్స్‌తో బుధవారం జరిగిన సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. పార్లమెంటు సభ్యుడిగా కరీంనగర్ నియోజకవర్గానికి ఏం చేశావని నిలదీశారు. దమ్ముంటే ఐదేండ్లలో చేసిన అభివృద్ధిపై బోయిన్‌పల్లి వినోద్‌కుమార్‌తో చర్చకు రావాలని సవాలు విసిరారు.ఐదేండ్లలో కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ చేసింది ఏందంటే.. మనకు క్యాలెండర్ గురించి మాత్రం మంచిగ చెప్పిండు అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. అన్నా.. ఇవాళ ఏ వారం అన్న? అంటూ బండి సంజయ్ గతంలో చేసిన ప్రసంగాన్ని ప్రదర్శించారు. ఇవాళ ఏ వారం అన్న.. రేపు ఏ వారం అన్న.. గిదేనా.. గీపాటి దానికి కరీంనగరోళ్లు క్యాలెండర్ కొనుక్కుంటే అయిపోతుండే.. ఎంపీ ఎందుకు అంటూ చమత్కరించారు.'బండి సంజయ్ మాట్లాడినా.. బీజేపీ మాట్లాడినా.. ఎట్లుందంటే.. వాళ్లు వచ్చినంకనే మనకు బొట్టు పెట్టుడు నేర్పిండ్రు.. మిగతా 2లో..


## కూలిన రష్యా సైనిక విమానం

ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలు సహా 74 మంది మృతి 10లో

## ఫిబ్రవరి 16న భారత్ బంద్

రైతు నేత రాకేష్ టికాయత్ ప్రకటన 2లో

## జ్ఞానవాపి మసీదు సర్వే నివేదికపై కీలక ఆదేశాలు

సర్వేను ఇరువర్గాలకు ఇవ్వాలన్న కోర్టు 2లో


# ఇజ్రాయెల్ వైఖరితో ప్రపంచ శాంతికి ముప్పు

### ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ఆందోళన



**న్యూయార్క్(జనంసాక్షి):** స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటును ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వ్యతిరేకించడాన్ని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ తప్పుబట్టారు. ఈ వైఖరి మారకపోతే.. ప్రపంచ శాంతికి సవాల్ విసురుతున్న ఇరు దేశాల వివాదం సుదీర్ఘకాలం కొనసాగే ప్రమాదం ఉందని తెలిపారు. చాలా చోట్ల తీవ్రవాద సంస్థలు పుట్టుకు రావొచ్చని హెచ్చరించారు. ఐరాస భద్రతా మండలి సమావేశంలో మంగళవారం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."పాలస్తీనా ప్రజల స్వతంత్ర దేశ ఏర్పాటు హక్కును ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిందే. రెండు దేశాల ఏర్పాటు పరిష్కారాన్ని ఎవరు నిరాకరించినా ఆ నిర్ణయాన్ని తిరస్కరించాల్సిందే. ఎలాంటి స్వతంత్రం, హక్కులు, గౌరవం లేకుండా అంతమంది పాలస్తీనా మిగతా 2లో..

# ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ త్వరలో పునః ప్రారంభం



### అందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది: మంత్రి శ్రీధర్ బాబు

**జగిత్యాల జనవరి 25(జనంసాక్షి ప్రతినిధి):** జగిత్యాల జిల్లాలో ఎంతోకాలంగా మూతపడి ఉన్న ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీని త్వరలో పునః ప్రారంభించడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యవస్థ కాదని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.రాష్ట్ర ఐటి శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా నూతన ప్రభుత్వంలో బాధ్యతలు చేపట్టిన అనంతరం మొట్టమొదటిసారిగా జగిత్యాల విచ్చేసిన సందర్భంలో బుధవారం రాత్రి జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా మిగతా 2లో..



## మూసీపై ముందుకు

కాగా, రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్, ఎకో టూరిజానికి తమ సహకారం ఉంటుందని ఎల్లిస్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, డిప్యూటీ హై కమిషనర్ గారేత్ వైన్ ఒవేన్, తదితరులు పాల్గొన్నారు.

## మేం పార్టీ మారడం లేదు

జహీరాబాద్ ఎమ్మెల్యే కె.మాణిక్ రావు మంగళవారం సాయంత్రం సీఎంను ఆయన నివాసంలో కలిశారు. ఒకేసారి నలుగురు ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు రేవంత్ ను కలవడంపై ఆసక్తి నెలకొంది. వారు పార్టీ మారుతున్నారంటూ పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. దీనిపై తెలంగాణ భవన్ లో బుధవారం మీడియాతో మాట్లాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పష్టత ఇచ్చారు. తాము పార్టీ మారే ప్రసక్తే లేదని.. కేసీఆర్ వెంటే ఉంటామని చెప్పారు. ప్రొటోకాల్ కోసం, తమ నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల కోసమే సీఎం రేవంత్‌ని కలిసినట్టు వివరణ ఇచ్చారు. ఈ మేరకు బుధవారం ఉమ్మడిగా మీడియా సమావేశంలో వెల్లడించారు. తమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంతో పూర్తి విశ్వాసంతో పని చేయడానికి సిద్దంగా ఉన్నామని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తెలిపారు. మెదక్ జిల్లా బీఆర్ఎస్ గడ్డ అని, ఆ నమ్మకంతోనే 10 స్థానాల్లో 7 చోట్ల బీఆర్ఎస్‌ను గెలిపించారని ఆమె అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తామని ఆమె అన్నారు. రాజకీయ దురుద్దేశంతో కొంతమంది ప్రచారం చేస్తున్నారని ఆమె ఖండించారు. మా పార్టీ నాయకత్వానికి మా మీద ఎలాంటి అపనమ్మకం లేదు. కానీ గందరగోళం సృష్టించాలనే ప్రయత్నంతో ఈ ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ అధిష్ఠానానికి నలుగురు ఎమ్మెల్యేలు వివరణ ఇవ్వబోతున్నారని వార్తలు వస్తున్నాయి. అలాంటిదేమీ లేదు. ఎవరికీ వివరణ ఇవ్వడంలేదు. మాపై పార్టీకి నమ్మకం. మాకు కూడా పార్టీపై నమ్మకం, గౌరవం ఉన్నాయని సునీతా లక్ష్మా రెడ్డి తెలిపారు. ఈ ప్రచారాన్ని ఖండిస్తున్నాను. ఎవరికీ వివరణ ఇవ్వడానికి రాలేదు. ప్రజల్లో ఒక గందరగోళాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే మా నాయకులు, కార్యకర్తలు ఎవరూ ఎలాంటి గందరగోళానికి గురికావొద్దు. దురుద్దేశంతో లేనిపోని మాటలు చెప్తున్నారు. అప్రతిష్ఠపాలు చేసే విధంగా వ్యవహరిస్తున్నారు. సీఎం గారితో నిన్న ప్రోటోకాల్, మాకు ఎస్కార్ట్, పైలెటింగ్ ఇవ్వడంలేదని చెప్పాం. అదేవిధంగా కొన్ని అభివృద్ధి కార్యక్రమాల గురించి సీఎంతో మాట్లాడాం అని సునీతా లక్ష్మారెడ్డి వివరించారు. 30 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని, తామే చేర్చుకోవడానికి సిద్ధంగా లేమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించిన నేపథ్యంలో జరిగిన ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. వారు పార్టీ మారుతున్నారంటూ పార్టీ వర్గాల్లో ప్రచారం జోరుగా సాగిన విషయం తెలిసిందే.

## కెనడాలో కూలిన కార్మికుల విమానం

దానికి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌తో సంబంధాలు తెగిపోయాయి. ఈ తర్వాత రన్‌వే చివర నుంచి కిలోమీటర్ పరిధిలో విమానం కుప్పకూలిందని అధికారులు గుర్తించారు. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందగా.. ఒక వ్యక్తి ప్రాణాలతో బయటపడినట్లు మీడియా వర్గాలు వెల్లడించాయి. అయితే ఆ వ్యక్తి పరిస్థితి మాత్రం తెలియరాలేదు. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. దీనిపై విమానయాన సంస్థ నార్త్‌వెస్టర్న్ ఎయిర్ స్పందించింది. కుప్పకూలిన విమానం ఛార్టర్ ఫ్లైట్ అని పేర్కొంది. ఈ ప్రమాదంతో పోర్ట్‌స్మిత్ నుంచి విమాన సేవల్ని తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఘటనపై దర్యాప్తు చేపట్టేందుకు కెనడా రవాణా భద్రతా బోర్డు ప్రత్యేక బృందాన్ని నియమించింది.

## ఫిబ్రవరి 16న భారత్ బంద్

### రాకేష్ టికాయత్ ప్రకటన

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఫిబ్రవరి 16న భారత్ బంద్‌ను పాటించనున్నట్లు రైతు సంఘం నాయకుడు రాకేష్ టికాయత్ ప్రకటించారు. పంటలకు గరిష్ఠ మద్దతు ధర కల్పించే చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘాలతో పాటు వ్యాపారులు సైతం తమ నిర్ణయానికి మద్దతు ఇవ్వాలని కోరారు. భారత్ బంద్ లో సంయుక్త కిసాన్ మోర్చా తో సహా అనేక రైతు సంఘాలు పాల్గొననున్నాయి. రైతులు కూడా ఆ రోజు పొలాలకు వెళ్లకూడదని కోరారు. ఎంఎస్‌పి హామీ చట్టం, నిరుద్యోగం, అగ్నివీర్ పథకం, పెన్షన్ స్కీమ్‌లు వంటి వాటితో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని రాకేష్ టికాయత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దుకాణదారులు మాత్రం షాపులు తెరిచి రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ఇది రైతుల సమ్మె మాత్రమే కాదని.. ఈ సమ్మెలో ఇతర సంస్థలు కూడా పాల్గొంటాయని చెప్పారు. ఈ సమ్మె ద్వారా ప్రభుత్వానికి గట్టి సందేశం పంపాలని కోరారు.

# ఫిబ్రవరిలో మెగా డీఎస్సీ

మూడేళ్లు పెంచిన నేపథ్యంలో ఇప్పటి వరకు పనిచేస్తున్నారు. మార్చి నెలాఖరు నుంచి పదవీ విరమణలు ప్రారంభం కానున్నాయి. కొత్తగా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాల్సి ఉండటంతో పాఠశాల విద్యాశాఖ ఆయా గణాంకాలను సేకరించింది. గతేడాది ఆగస్టులో 5,089 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ ఖాళీల సంఖ్యను పెంచి 'మెగా డీఎస్సీ' చేపట్టాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే పాత నోటిఫికేషన్‌కు సుమారు మరో 5 వేల ఖాళీలను కలిపి అనుబంధ నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేలోపు అనుబంధ నోటిఫికేషన్ జారీ చేయాలని భావిస్తున్నారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు బోధించేందుకు దాదాపు 1,500 స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టులను కూడా భర్తీ చేయాలని అనుకుంటున్నారు. ఇప్పటికే పనిచేస్తున్న వారికి పదోన్నతులు తదితర వాటిపై ప్రభుత్వం నుంచి తుది నిర్ణయం రావాల్సి ఉంది. మొత్తానికి ముఖ్యమంత్రి వద్ద మరోసారి చర్చించి తుది ఆమోదం పొందాల్సి ఉందని.. తాము అంతా సిద్ధం చేసి ఉంచామని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఏడాది అత్యధికంగా హైదరాబాద్‌లో 370 మంది టీచర్లు రిటైర్ కానున్నారు. మేడ్చల్‌లో–260, ఖమ్మం–240, రంగారెడ్డి 210, సంగారెడ్డి–200, నిజామాబాద్‌లో–190 మంది ఉన్నారు. అతి తక్కువగా నారాయణపేటలో 40 మంది రిటైర్ కానున్నారు. రాష్ట్రంలో మొత్తం మంజూరైన ఉపాధ్యాయ పోస్టులు 1.22 లక్షలు కాగా... ప్రస్తుతం 1.03 లక్షల మంది పనిచేస్తున్నారు. అంటే పనిచేస్తున్న వారిలో ఈ సంవత్సరం 3.7 శాతం మంది రిటైర్ కానునున్నారు. మార్చి నెలాఖరులో 360 మంది పదవీ విరమణ చేయనుండగా.. జూన్‌లో అత్యధికంగా 700 మంది విశ్రాంత ఉపాధ్యాయులుగా మారనున్నారు. పదవీ విరమణ చేయనున్న మొత్తం ఉపాధ్యాయుల్లో 80 శాతానికిపైగా పురుషులే ఉన్నారు. ఇప్పుడు రిటైర్ అవుతున్నవారంతా 30 సంవత్సరాల క్రితం నియమితులైనవారే ఉన్నారు.

## బండి ఓ విఫల ఎంపీ

వాళ్లు వచ్చినంకనే మనకు గుళ్లకు పోవుడు అలవాటు అయ్యింది.. వాళ్లు వచ్చినంకనే దేవుడిని మనకు పరిచయం చేసినట్టు బిల్డప్ ఇస్తరు' అని కేటీఆర్ అన్నారు. మనం కూడా హిందువులమే.. మనం కూడా హిందూ ధర్మాన్ని బలంగా నమ్మేవాళ్లమే అని తెలిపారు. కానీ వాళ్లలా దేవుడిని ఏనాడూ రాజకీయంగా వాడుకోలేదని స్పష్టం చేశారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ప్రపంచమే అబ్బురపరిచే విధంగా కట్టినా.. దాన్ని రాజకీయం చేయాలని కేసీఆర్ ఏనాడు ప్రయత్నం చేయలేదని వివరించారు. దేవుడిని, ధర్మాన్ని శ్రద్ధతో.. అకుంఠిత భక్తితో కొలిచేవాళ్లు దేవుడిని రాజకీయాల్లోకి గుంజరని అన్నారు. బండి సంజయ్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఐదేండ్లలో కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా ఏం చేశారని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు సమాధానం చెప్పే సత్తా ఉందా? అని నిలదీశారు. స్థలం మీరు చెప్పండి.. టైమ్ మీరు చెప్పండి.. మీరు ఎక్కడికి చెబితే అక్కడికి మా వినోద్ అన్న వస్తడు. వినోద్ అన్నతో ముఖాముఖి బహిరంగ చర్చకు సిద్ధమేనా అని సవాలు విసిరారు. హిందీ, ఇంగ్లిష్, తెలుగు ఏ భాషలో మాట్లాడుతావో నీ ఇష్టమని అన్నారు.మాట్లాడితే మతం అనే బండి సంజయ్.. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వేములవాడ రాజన్న ఆలయం.. ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయాలకు ఐదు పైసలు అయినా తెచ్చిండా అని కేటీఆర్ ప్రశ్నించారు. నీ నియోజకవర్గంలోని మూడు గుడులకు నరేంద్ర మోదీని అడిగి ఐదేండ్లలో ఐదు పైసలు అయినా తెచ్చావా? అని నిలదీశారు. ఒక్క గుడి కట్టలే.. ఒక్క బడి కట్టలేదని విమర్శించారు. ఏపీ సీఎం జగన్, టీటీడీ బోర్డు చైర్మన్ ను కలిసి కరీంనగర్‌లో అద్భుతమైన అపురూపమైన



వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని గంగుల కమలాకర్, బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ కట్టించారని చెప్పారు. కానీ బండి సంజయ్ మాత్రం గుడికి పైసలు తేలేదు.. ఒక్క నవోదయ పాఠశాల తీసుకురాలేదని విమర్శించారు.' వినోద్‌కుమార్ పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు ట్రిపుల్ ఐటీ కరీంనగర్‌కు దాదాపు వచ్చినంత పనైంది. కానీ ఈలోపు ఎలక్షన్స్ వచ్చి ఆ పని ఆగిపోయింది. కనీసం ఆ ట్రిపుల్ ఐటీ అయినా చేయగలిగినవా?' అని బండి సంజయ్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు సాంక్షన్ అయిన కొత్తపల్లి–మనోహరాబాద్ రైలును అయినా తీసుకురాగలిగినవా? అని అడిగారు. ఇవాళ సిద్దిపేట దాటి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోకి రైలు కూడా అడుగుపెట్టలేదంటే.. బండి సంజయ్ చేతగానితనం కాదా? అని అన్నారు. బండి సంజయ్ అట్టర్‌ఫ్లాఫ్ ఎంపీ కాదా? అని అడిగారు. బండి సంజయ్ ఐదేండ్లు ఎంపీగా ఉంటే ఏం ఒరిగిందని ప్రశ్నించారు. లోక్‌సభ సభ్యుడిగా బండి సంజయ్ పార్లమెంటులో మాట్లాడడని అన్నారు. వినోద్‌కుమార్ ఎంపీగా ఉన్నప్పుడు లోక్‌సభలో 570 ప్రశ్నలు అడిగితే.. ఆయన కేవలం 50 ప్రశ్నలే అడిగిండు అని తెలిపారు. ఇలాంటి ఎంపీ కావాల్నా? విద్యావంతుడైన మన తరఫున మన గళం, మన బలం, మన దళంగా విరుచుకుని పడే వినోద్‌కుమార్ కావాల్నో ఆలోచించుకోవాలని సూచించారు.

## దీదీ ఒంటరి పోరాటం

దుమారం రేపాయి. ఆమె అవకాశవాది అని విమర్శించారు. దీదీ సహకారం లేకుండానే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీ చేయాలని ఆయన కోరారు. అధిర్ వ్యాఖ్యలతో ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల్లో గందరగోళం నెలకొంది. బెంగాల్‌లో కాంగ్రెస్‌కు మమతా బెనర్జీ కేవలం రెండు సీట్లు మాత్రమే ఆఫర్ చేశారని, సీట్ల కోసం కాంగ్రెస్ వెంపర్లాడదని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**దీదీ బాటలోనే ఒంటరి పోరుకు ఆప్**

కేంద్రంలోని అధికార ఎన్డీయేపై ఉమ్మడి పోరు కోసం జట్టు గా ఏర్పడిన విపక్షాల 'ఇండియా కూటమికి బీటలు వారుతున్నాయి.ఇప్పటికే పశ్చిమ బెంగాల్ లో సార్వత్రిక ఎన్నికలకు ఒంటరిగానే వెళ్తామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ బుధవారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రకటన వెలువడిన కొద్ది గంటలకే ఆమ్‌ఆద్మీ పార్టీ కూడా కాంగ్రెస్ కు షాకిచ్చింది. పంజాబ్‌లో తాము ఒంటరిగానే పోటీ చేస్తామని వెల్లడించింది. మమతా బెనర్జీ ప్రకటనపై పంజాబ్ సీఎం భగవంత్‌మాన్ స్పందిస్తూ హస్తం పార్టీతో పొత్తుపై క్లారిటీ ఇచ్చారు. "పంజాబ్‌లో మొత్తం 13 లోక్‌సభ స్థానాల్లో ఆప్ బరిలోకి దిగుతుంది. ఇందుకోసం 40 మంది అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేశాం. సర్వే చేసిన తర్వాత అభ్యర్థులను ఖరారు చేస్తాం. రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో మేం విజయం సాధిస్తాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### ఆరుగురు ఐఏఎస్ అధికారుల బదిలీ

అమోయ్ కుమార్ – పశుసంవర్ధక శాఖ సంయుక్త కార్యదర్శి టి.వినయ్ కృష్ణారెడ్డి – వైద్యారోగ్య శాఖ సంయుక్త కార్యదర్శి హరీశ్ – రోడ్లు, భవనాల శాఖ సంయుక్త కార్యదర్శి పి.కాత్యాయని దేవి – టీఎస్ఐఆర్డీ సీఈవో సుశీల్ కుమార్ – గనుల శాఖ డైరెక్టర్

## మెహదీపట్నం స్కైవాక్‌కు లైన్‌క్లియర్

తమకు బదిలీ చేయాల్సిన అవసరాన్ని వివరించటంతో మంత్రి సానుకూలంగా స్పందించారు. అక్కడున్న డిఫెన్స్ జోన్ కు ఇబ్బంది లేకుండా కేంద్ర ప్రభుత్వం సూచించిన మార్పులకు అనుగుణంగా స్కై వే డిజైన్ లో సీఎం పలు మార్పులు చేయించారు. సవరించిన కొత్త ప్రతిపాదనలను ఇటీవలే కేంద్రానికి పంపించారు. స్కై వే నిర్మాణానికి అవసరమైన మేరకు భూముల కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం బుధవారం ఆమోదం తెలిపింది. మొత్తం 3380 చదరపు గజాల స్థలాన్ని తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించనుంది. బదిలీ చేసిన భూములకు బదులుగా కేంద్రం డిఫెన్స్ విభాగానికి రూ.15.15 కోట్ల విలువైన మౌలిక వసతులు కల్పించాల్సి ఉంటుంది. మరి కొంత స్థలానికి పదేండ్ల పాటు లైసెన్స్ రుసుం చెల్లించాలనే నిబంధన విధించింది. నాలుగు వారాల్లోనే ఈ భూములను అప్పగించేందుకు కేంద్ర రక్షణ శాఖ అంగీకరించింది. దీంతో మెహదీపట్నం స్కై వాక్ పనులకున్న ప్రధాన అడ్డంకి తొలిగిపోయింది. ముంబాయి హైవే లో అత్యంత కీలకమైన రైతు బజార్ జంక్షన్ లో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించనుంది. వీలైనంత వేగంగా ఈ స్కైవే నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ఇజ్రాయెల్ వైఖరితో ప్రపంచ శాంతికి ముప్పు

ప్రజలు ఒక ప్రాంతంలో ఉండడం అసలు ఊహించలేం" అని గుటెరస్ అన్నారు. హమాస్–ఇజ్రాయెల్ ఘర్షణలు.. ప్రాంతీయంగా అల్లకల్లోలానికి దారితీస్తాయనే అంచనాలు నిజమవుతున్నాయని తెలిపారు. అందుకు ఇటీవల లెబనాన్, యెమెన్, సిరియా, ఇరాక్, పాకిస్థాన్‌లో జరిగిన దాడులను ఉదాహరణగా చూపారు. వెంటనే ఇరు పక్షాలు కాల్పుల విరమణ పాటించాలని సూచించారు. గుటెరస్ కాల్పుల విరమణ పిలుపును ఐరాసలోని ఇజ్రాయెల్ రాయబారి గిలద్ ఎర్డన్ తిరస్కరించారు. 2023 అక్టోబర్ 7న తమపై అత్యంత క్రూరంగా దాడి చేసిన హమాస్ పై పోరాటం కొనసాగుతుందని తేల్చి చెప్పారు. ఏమాత్రం వెనక్కి తగ్గినా హమాస్ మిలిటెంట్లు మరింత రెచ్చిపోయి ఇజ్రాయెల్‌పై దాడులకు తెగబడతారని తెలిపారు. ఈ వివాదానికి మూలం ఇరాన్‌లోనే ఉందని ఆరోపించారు. హమాస్, హెజ్‌బొల్లా, హౌతీలకు ఆ దేశమే ఆయుధాలు సరఫరా చేస్తోందన్నారు.ఇప్పటి వరకు ఇజ్రాయెల్ దాడుల్లో 25 వేల మంది పాలస్తీనా పౌరులు మరణించారని గాజా ఆరోగ్య శాఖ మంత్రి వెల్లడించారు. దాదాపు 85 శాతం మంది ప్రజలు వలస వెళ్లారని తెలిపారు. మిగిలిన వారు తీవ్ర ఆకలితో అలమటిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

## జ్ఞానవాపి మసీదు సర్వే నివేదికపై కీలక ఆదేశాలు

### సర్వేను ఇరువర్గాలకు ఇవ్వాలన్న కోర్టు

**వారణాసి(జనంసాక్షి):**

జ్ఞానవాపి మసీదు సర్వే నివేదికపై వారణాసి జిల్లా కోర్టు బుధవారంనాడు కీలక ఆదేశాలిచ్చింది. సర్వే నివేదిక హార్డ్ కాపీని పిటిషనర్లు, కేసు సంబంధీకులకు అందజేయాలని పేర్కొంది. అయితే నివేదక ప్రతిని మాత్రం తర్వాత బహిరంగం చేస్తారు. నెలరోజుల క్రితం ఆర్కియాల జికల్ సర్వే ఆఫ్ ఇండియా ఏఎస్ఐ తమ నివేదికను సీల్ వేసిన కవర్‌లో కోర్టుకు అందజేసింది. దీనిపై కోర్టు బుధవారంనాడు ఇచ్చిన ఆదేశాల ప్రకారం కోర్టు ఉత్తర్వు సాయంత్రానికి అందుతుంది. అనంతరం సంబంధిత పార్టీలు కోర్టుకు దరఖాస్తు చేసుకోవాలి. సర్వే నివేదికను ఫోటోకాపీ తీసి వారికి అందిస్తారు. జ్ఞానవాసి కేసులో ఏఎస్ఐ నివేదక కీలకం కానుంది. హిందూ ఆలయంపై మసీదు కట్టారని హిందూ వర్గాల వాదనగా ఉంది. దీనిని ముస్లిం వర్గాలు తోసిపుచ్చుతున్నాయి. వాజుఖానా ప్రాంతంలో ఒక శివలింగం దొరికిందని, గతంలో ఇక్కడ దేవాలయం ఉందనడానికి ఇది నిదర్శనమని హిందూ వర్గం వాదిస్తుండగా, అది శివలింగం కాదని, ఫౌంటైన్ అని మసీదు కమిటీ వాదనగా ఉంది. దీనిపై జ్ఞానవాపి మసీదు ఆవరణలో గత ఆగస్టు 4న ఏఎస్ఐ సర్వే నిర్వహించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సీల్ వేసిన వాజుఖానా ఏరియా మినహా మిగతా ప్రాంతంలో ఏఎస్ఐ సర్వే సాగింది

# అభివృద్ధిపై చర్చకు నేను సిద్ధం.. మీరు సిద్ధమా?

**వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న దగ్గర బహిరంగ చర్చకు రమ్మను • బీజేపి, కాంగ్రెస్ తూర్పు పడమర ఎన్నటికీ కలవవు**

**కేసీఆర్ కుటుంబానికి తప్ప ఆయన ఎవరికి ఉపయోగపడ్డారు • నేను ఎంపీ అయ్యాక వార్నింగ్ ఇస్తే అధికారులు దిగొచ్చింది నిజం కాదా**

**కేటీఆర్, వినోద్ కుమార్ లపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ ఫైర్**

కరీంనగర్ బ్యూరో, జనవరి 24 (జనం సాక్షి) :బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన సవాల్ పై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. కరీంనగర్ ఎంపీగా నేను చేసిన అభివృద్ధి ఏమిటో, తెచ్చిన నిధులపై మీ అయ్యతో చర్చించేందుకు నేను సిద్ధంగా ఉన్నా.. నీకు దమ్ముంటే ఎములాడ రాజన్న దగ్గరకో, కొండగట్టు అంజన్న దగ్గరకే రమ్మను బహిరంగ చర్చకు నేను రడీ అంటూ ప్రతి సవాల్ విసిరారు. ఎంపీగా తాను వేల కోట్ల నిధులు తీసుకొచ్చానని పేర్కొన్న బండి సంజయ్ ఆ వివరాలను వెల్లడించారు. దీంతోపాటు తాను చేసిన అభివృద్ధిపై రూపొందించిన పుస్తకాన్ని చూపిస్తూ నేను ఎన్ని నిధులు తెచ్చానో మచ్చుకు కొన్నింటితో పుస్తకంలో పొందుపరిచా ఇవి చదువుకోండి. దమ్ముంటే చర్చకు మీ అయ్యను తీసుకురావాలని చెప్పారు. కేటీఆర్ వల్లే బీఆర్ఎస్ సర్వనాశనమైందని ప్రజలు ఓడించినా కేటీఆర్ లో అహంకారం తగ్గలేదని, విర్రవీగుతున్నాడని మండిపడ్డారు. ఆయన ఎంత మొరిగినా కరీంనగర్ లో బీఆర్ఎస్ కు డిపాజిట్ రాదని, ఆ పార్టీది మూడోస్థానమేనని జోస్యం చెప్పారు.కరీంనగర్ లోని అశోక్ నగర్ కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ లపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేటీఆర్ ఇంకా అధికారంలో ఉన్నానని భావిస్తున్నడని అదే అహంకారం కన్పిస్తోందని కేసీఆర్ పాలనలోని అరాచకాలను, అవినీతిని బయటపెట్టిందే బీజేపి అందుకే జనం ఆ పార్టీని బొందపెట్టారని తెలిపారు. అయినా సిగ్గు లేకుండా అరువు జిల్లా నేతను తీసుకొచ్చి మొరుగుతున్నడని బండి సంజయ్ ఏం చేసిండో మీ



అయ్య(కేసీఆర్ ను) రమ్మను చర్చించేందుకు సిద్ధమని నువ్వెన్ని మొరిగినా నీ కుటుంబ గుత్తాధిపత్యాన్ని నమ్మే స్థితిలో తెలంగాణ ప్రజలు లేరన్నారు. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ది మూడో స్థానమేనని బీఆర్ఎస్ కు డిపాజిట్ రాదని ఇక్కడున్న సోకాల్డ్ మేధావి(వినోద్ కుమార్) టిప్పర్ దరఖాస్తులు పంపిండు తప్ప ఒక్క పని చేయలేదన్నారు.కేసీఆర్ కుటుంబానికి ఆయన ఉపయోగపడ్డారే తప్ప కరీంనగర్ కు చేసిందేమీ లేదని కరీంనగర్, జగిత్యాల, కరీంనగర్?వరంగల్ జాతీయ రహదారి పనులకు నిధులు తెచ్చిందెవరు?. ఆయన ఎంపీగా ఉన్నన్నాళ్లు కరీంనగర్?వరంగల్ రోడ్డు అధ్వా న్నంగా ఉండి యాక్సిడెంట్స్ అవుతుంటే ఎన్నడైనా నిధులు తెచ్చినవా? హెడ్డేవా చేశారు.నేను ఎంపీగా ఉంటూ వేలాది కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చిన, కేంద్ర మంత్రితో మాట్లాడి కరీంనగర్..వరంగల్, కరీంనగర్..జగిత్యాల, ఎల్కతుర్తి?సిద్దిపేట జాతీయ రహదారి విస్తరణ పనులసహా రోడ్ల నిర్మాణం కోసం దాదాపు రూ.8వేల కోట్లకు పైగా నిధులు తెచ్చిందెవరు? మీ అయ్య తెచ్చిండా?....తెచ్చింది నేనే కదా?. కేంద్రంతో మాట్లాడి కరీంనగర్, వరంగల్ రోడ్డు రిపేర్లకు రూ.41 కోట్లు తెచ్చిన మీరేం చేశారు?కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ నిధులు తెచ్చింది నేనే కదా? తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణానికి నిధులు తెచ్చింది నేనే కదా?? శాతవాహన యునివర్శిటీకి అటానమస్ హోదా, ఎస్సారార్ కాలేజీకి 12బీ హోదా తెచ్చిందెవరు? నేనే కదా? మీ అయ్య తెచ్చిండు అనుకున్నవా?కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 3 వేల ఇండ్లు మంజూరు చేయించిన, మీరు కడతానంటే కేంద్రంతో మాట్లాడి ఇంకా 10 వేల ఇండ్లయినా తీసుకొస్తానని చెబితే, నువ్వు చేసిందేమిటి? ఆ నిధులను దారి మళ్లించింది మీరు కాదా? నేను నిధులు తీసుకొస్తే? వాటికి కొబ్బరికాయలు కొట్టి మేమే తెచ్చినట్లుగా ఫోజు కొట్టింది మీరు కాదా?.2015లో కరీంనగర్ ను స్మార్ట్ సిటీ కింద గుర్తించి రూ.196 కోట్లు మంజూరు చేస్తే ఆ నిధులను 4 ఏళ్లపాటు మళ్లించిన మూర్ఖులు బీఆర్ఎస్ నేతలనీ కేంద్రం విసిగిపోయి 2019 ఆగస్టులో ఒకసారి, నవంబర్ లో మరోసారి లేఖ రాసింది నిజం కాదా? మీరు నిధులు ఎందుకు దారి మళ్లిస్తున్నరు? మీరు వాటిని ఖర్చు చేయడంతోపాటు మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తరా? లేదా? అని నిలదీసిన మాట వాస్తవం కాదా? 2020లో మళ్లీ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసి నిలదీసినా ఎందుకు పట్టించుకోలేదు? అప్పుడు ఈ మేధావి ఏం చేసిండు? సీఎంను గల్లా పట్టుకుని ఎందుకు నిలదీ యలేదన్నారు.నేను పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఉంటూ మీటింగ్ పెడితే ఈ లేఖలను బయపెడితే అప్పటి సంబంధిత అధికారి అరవింద్ కుమార్ నీళ్లు నమిలిన మాట వాస్తవం కాదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీ త్వరలో పునః ప్రారంభం

అధ్యక్షతన ఏర్పాటైన సమీక్ష సమావేశంలో జిల్లా ప్రగతి, అభివృద్ధి తదితర అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తో పాటుగా ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్, జగిత్యాల, కోరుట్ల చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మేడిపల్లి సత్యం తో పాటుగా జిల్లా అదనపు కలెక్టర్లు దివాకర, బిఎస్ లత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, ప్రగతి గురించి మరియు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన తర్వాత చేపట్టిన ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం కార్యక్రమం సంబంధించిన వివరాలు, అభివృద్ధి, రాజీవ్ ఆరోగ్యశ్రీ వల్ల పేదలకు పొందిన లబ్ధి తదితర అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో జరిగే అభివృద్ధి అంశంలోప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ కార్యక్రమం చివరి లబ్ధిదారునికి చేరవేయడంలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించేది, బాధ్యతతో ప్రభుత్వానికి సహకరించేది అధికార యంత్రాంగమైనని శ్రీధర్ బాబు అన్నారు. కొత్తగా ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటుగా రాజీవ్ ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంపు పథకాలను సమర్థవంతంగా ప్రవేశపెట్టి నిర్మాణాత్మకమైన ఆలోచనలతో ఈ ప్రభుత్వం ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు. ప్రజా పాలన కార్యక్రమంతో ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకం అందేలా చేపట్టడమే ఈ కార్యక్రమం లక్ష్యమని వివరించారు. అలాగే సంవత్సరాల తరబడి నిరుపయోగంగా ఉన్న జగిత్యాల జిల్లాలోని ముత్యంపేట చక్కర కర్మాగారాన్ని త్వరలోనే పునః ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని.. ఇందుకు అవసరమైన కార్యక్రమాల గురించి ప్రభుత్వానికి తగు సూచనలు చేయాలని శాసనసభ్యులకు సూచించారు. అంతేకాకుండా ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడే కార్యక్రమం అయినా... ఎవరైనా సూచనలు చేయవచ్చునని.. ఒక పాజిటివ్ దృక్పథంతో ప్రభుత్వం ముందుకు వెళుతూ, అన్ని వర్గాల నుంచి సూచనలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అలాగే పారిశ్రామిక రంగంను కూడా జగిత్యాల జిల్లాలో అభివృద్ధి పరచాలని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు అన్నారు. సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తో పాటు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు డా. సంజయ్ కుమార్, డా. సంజయ్ తమ తమ నియోజకవర్గాల్లో అవసరమైన అభివృద్ధికి సంబంధించి నిధులు మంజూరు చేయాలని, పెండింగ్ పనులను కొనసాగించాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును కోరారు. ఇక జగిత్యాల నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం సంబంధించి నిధులు, గత 2009 సంవత్సరంలో చేపట్టిన నిర్మాణాలు, లబ్ధిదారులకు అందించడానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు తదితర అంశాలపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వివరించారు. ఇంకా మంత్రి శ్రీధర్ బాబు తనదైన శైలిలో అధికారులతో మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు వెళుతున్న తీరును అభినందిస్తూ.. జిల్లా కలెక్టర్ తో పాటుగా అధికార యంత్రాంగం పనితీరును ప్రశంసించారు. అంతేకాకుండా ప్రభుత్వం అంటే రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థ కాదని.. ప్రజలకు ఉపయోగకరమైన పనులు చేస్తూ.. అన్ని వర్గాల వారి సంక్షేమం కోరడమే తమ ధ్యేయమని మరోసారి స్పష్టం చేశారు. సమీక్ష సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్ లు దివాకర, బిఎస్ లతతో పాటుగా అధికార యంత్రాంగం శ్రీధర్ బాబును ఘనంగా సన్మానించారు..

## చైనాలో ఘోర అగ్ని ప్రమాదం..

### – 25 మంది మృతి

**బీజింగ్(జనంసాక్షి):** చైనాలో ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 25 మంది మరణించగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు తెలిపారు.వివరాల్లోకి వెళితే.. చైనాకు ఆగ్నేయంగా ఉన్న జియాంగ్జీ ప్రావిన్స్‌లోని షిన్‌యూ నగరంలో ఓ షాపింగ్ కాంప్లెక్స్‌లో బుధవారం మధ్యాహ్నం 3:24 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అవి పక్కనే ఉన్న దుకాణాలకు వ్యాపించాయి. దీంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించడంతో చాలా మంది లోపల చిక్కుకుపోయారు. ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని 120 మందిని కాపాడినట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టినట్టు వెల్లడించారు.చైనాలో భవన సముదాయాలు, కర్మాగారాల్లో అగ్ని ప్రమాదాలు సర్వసాధారణమైపోయాయి. ఐదు రోజుల క్రితం మధ్య చైనాలోని హెనాన్ ప్రావిన్స్‌లో ఓ పాఠశాలలో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 13 మంది ప్రాణాలు కోల్పోయారు.

## ఎర్రసముద్రంలో అలజడి వేళ.. భారత్ వైమానిక విన్యాసాలు!

**ఢిల్లీ(జనంసాక్షి):** ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకొని హౌతీ ఉగ్రవాదులు ఇటీవల దాడులకు పాల్పడుతున్న సంగతి తెలిసిందే. నౌకలపై వరుస దాడులు, హైజాక్ వంటి ఘటనలపై అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ పరిణామాల నడుమ భారత్ సహా ఫ్రాన్స్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సంయుక్తంగా భారీ వైమానిక విన్యాసాలు చేపట్టాయి. డెసర్ట్ నైట్ పేరుతో నిర్వహిస్తున్న గగనతల విన్యాసాల్లో.. మూడు



దేశాలకు చెందిన అత్యాధునిక యుద్ధ విమానాలు, ఫైటర్ జెట్‌లు పాల్గొన్నాయి.భారత వాయుసేనకు చెందిన ఫైటర్ జెట్లతో పాటు సీ–130–జే రవాణా విమానాలు, గాల్లోనే ఇంధనం నింపే సామర్థ్యం కలిగిన విమానాలు పాల్గొన్నాయి. మూడు దేశాల వాయుసైన్యం మధ్య సమన్వయం, పరస్పర సహకారం మెరుగుపరచుకునే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించింది.

తెలంగాణ ప్రభుత్వము
రోడ్లు & బిల్డింగ్స్ డిపార్టుమెంట్
టెండరు నోటీసు
short NIT No.28 /EE/DB/ HD /2023-24 dt:18.01.2024
పనులు సంఖ్య (08):పనులపేర్లు : వోఆర్, కోర్టు, సర్వే పనులు చేయుట గురించి.అంచనా విలువ రూ.26.02లక్షలు.టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడ్ మరియు బిడ్ దాఖలు తేది: 22.01.2024 నుండి 29.01.2024 సా॥ 3.30గం॥ల వరకు. టెక్నికల్ బిడ్ ప్రారంభతేది: 29.01.2024 సా॥ 3.30గం॥లు నుండి ప్రైస్‌బిడ్ ప్రారంభతేది:29.01.2024 సా॥ 4గం॥ల వరకు.వివరాలకు @ www.tender.telangana.gov.in లోచూడలరు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి) డివిజన్, నిజామాబాద్
DIPR No.2535-DP/CL/ADVT/1/2023-24

# ప్రజాసేవ కోసం ఖాకీ వదిలి ఖద్దరు ధరిస్తా

- ఎస్పీ దుంగ్రోతు నాగరాజు



**మహబూబాబాద్ బ్యూరో, జనవరి 24 (జనంసాక్షి) :** ప్రజాసేవ కోసం ఖాకీ వదిలి ఖద్దరు ధరిస్తానని హైదరాబాద్ డిజిపి ఆఫీస్ ఎస్పీ దుంగ్రోతు నాగరాజు అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లాలో ఆయన పర్యటించారు. మొదట కురవి వీరభద్రస్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కురవి నుండి వందలాది యువతతో బైక్ ర్యాలీ ద్వారా మహబూబాబాద్ కు చేరుకొని మహబూబాబాద్ లోని అనాధ శరణాలయంలో అనాధ బాలబాలికలతో గడిపారు. అనాధ శరణాయలయం నిర్వాహకులు విజయ్ మహబూబాబాద్ డిఎస్పీ గా నాగరాజు విధులు నిర్వహించినప్పుడు చేసిన సాయం గుర్తుకు చేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా అనాధ శరణాలయం నిర్వాహకులు విజయ్ దంపతులతో ముచ్చటిస్తూ తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని, తనకు ఎప్పుడైనా ఫోన్ కాల్ ద్వారా సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో ముచ్చటిస్తూ మహబూబాబాద్ డిఎస్పీ గా విధులు నిర్వహించిన కాలంలో మహబూబాబాద్ ప్రజలతో తనకు విడదీయలేని అనుబంధం ఏర్పడిందని, ఇక్కడి ప్రజలు చాలా చైతన్యం కలవారని, గుడుంబా నిర్మూలనకు నడుం బిగించి గిరిజన కుటుంబాలను రక్షించడంలో తనకు ఇక్కడి ప్రజలు, మీడియా ఎంతగానో సహకరించారని, తనను డీఎస్పీగా చూడకుండా తమలో ఒకరిగా "నాగరాజు దోస్త్" గా తనకు ప్రత్యేక స్థానాన్ని కల్పించారని తెలిపారు. కాగా ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇక ఖాకీ వదిలి మహబూబాబాద్ ప్రజల సేవ కోసం ఖద్దరు వేసి మానుకోట ప్రజలకు ఎంపీగా సేవలు అందించాలని యోచిస్తున్నట్టు నాగరాజు తన మనసులో మాటను తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ తరుపున టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్టు, అదృష్టం బాగుంటే, తనకు టికెట్ నుండి మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి పోటీలో నిలుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఏప్రిల్ కే తాను రిటైర్ కావాల్సిందని, ప్రభుత్వం మరో మూడేళ్లు సర్వీస్ పెంచడంతో ఇంకా సర్వీస్ లో కొనసాగుతున్నానని, టికెట్ లభిస్తే పోలీస్ ఖాకీ యూనిఫామ్ తీసేసి మానుకోట ప్రజల కోసం ఖద్దరు వేసి ప్రజాసేవకు అంకితమవుతానని తెలిపారు. అనంతరం దళిత హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆ సంస్థ వ్యవస్థాపకులు గొర్రె చిట్టిబాబు ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముని అక్షింతలు కానుకగా అందించి ఎస్పీ నాగరాజుకు శుభాకాంక్షలు తెలుపుతూ సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్పీ నాగరాజు అభిమానులు, అనుచరులు మంద విక్రమ్ గౌడ్, మలిశెట్టి వేణు, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులూ జిలకర యాలాద్రి, శాంతన్ రామరాజు, సిహెచ్పి వ్యవస్థాపకులు గొర్రె చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విశ్వవిద్యాలయ స్థల పరిశీలన

- గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్



**ములుగు ప్రతినిధి,జనవరి24(జనం సాక్షి):** గిరిజన విశ్వవిద్యాలయ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్దం చేసినట్లు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా.ఎ.శరత్ తెలిపారు. బుధవారం గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా. ఎ.శరత్,డిప్యూటీ రిజిస్ట్రార్ (ఎస్టేట్) అభిషేక్ కుమార్,రిజిస్టర్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ దేవీపిష్ నిగమ్ లతో కలిసి జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయం ఎదురుగా కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఐటిడిఎ పిఓ అంకిత్ జిల్లా కేంద్రం లో దేశంలోనే ప్రతిష్టాత్మకమైన గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు హైదరాబాద్ నుండి విచ్చేసిన కార్యదర్శి, రిజిస్ట్రార్ లకు మ్యాప్ చూపించి,వివరాలను తెలియపరిచారు.ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ గిరిజన యూనివర్సిటీ కోసం మొత్తం 337ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగిందని,సంబంధిత స్థలాన్ని రెవెన్యూ అధికారులు ట్రైబల్ వెల్ఫేర్ శాఖకు బదలాయింపు చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ సంవత్సరం యూనివర్సిటీ ఏర్పాటులో భాగంగా తాత్కాలిక తరగతుల నిర్వహణ కోసం ములుగు మండలం లోని ట్రైబల్ యూత్ ట్రైనింగ్ సెంటర్ జకారం లో తరగతులను ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ కళ్యాణ్ రెడ్డి, ఆర్డిఓ కే.సత్య పాల్ రెడ్డి, ఏఈ సీపీడబ్ల్యుడి జె.నవీన్ ములుగు తహసీల్దార్ విజయభాస్కర్ సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

# 28న మధ్య ప్రదేశ్ కు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

- ఓబీసీ ఫ్రంట్ చేపట్టబోయే 'పీడిత్ అధికార్ యాత్ర'ను ప్రారంభించనున్న ఎమ్మెల్సీ కవిత




**హైదరాబాద్, జనవరి 24 (జనంసాక్షి) :** ఈ నెల 28వ తేదీన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో పర్యటించనున్నారు. మధ్య ప్రదేశ్ ఓబీసీ హక్కులు ఫ్రంట్ ఆధ్వర్యంలో జరగబోయే యాత్రకు ముఖ్య అతిథిగా హాజరువుతారు. ఫ్రంట్ వ్యవస్థాపకుడు, ప్రముఖ బీసీ నాయకుడు దామోదర్ సింగ్ యాదవ్ చేపట్టబోయే 'పీడిత్ అధికార్ యాత్ర'ను ఆ రాష్ట్రంలోని దాతియా పట్టణంలో ఎమ్మెల్సీ కవిత ప్రారంభిస్తారు. ఓబీసీ హక్కల కోసం పోరాటం చేస్తున్న దామోదర్ సింగ్ యాదవ్ కు మద్దతుగా ఎమ్మెల్సీ కవిత అక్కడి ప్రజానికాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనేక సంవత్సరాలుగా ఓబీసీల హక్కులు, డిమాండ్ల సాధన కోసం మధ్య ప్రదేశ్ కేంద్రంలో దామోదర్ సింగ్ యాదవ్ పోరాటాన్ని సాగిస్తున్నారు.

# మానవత్వం చాటుతున్న ఎస్ఐ చల్ల రాజు

- అన్న చేతిలో దాడికి గురైన చెల్లికి పరామర్శ
- మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రి యాజమాన్యంతో చర్చలు
- ఆపరేషన్ కోసం ఎన్ఎస్ఆర్ వైద్యుల ఏర్పాట్లు
- బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చి ఆర్థిక సాయం అందజేత



**వెంకటాపూర్(రామప్ప)జనవరి24 (జనం సాక్షి):** వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన పొన్నం సారక్కను తన అన్న అయినా పొన్నం సమ్మయ్య ఆస్తికోసం గొడ్డలితో దాడి చేసి గాయపరిచిన సంఘటన తెలిసిందే కాగా,వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు బుధవారం ఆరెపల్లి సమీపంలోని ఎన్ఎస్ఆర్ ఆస్పత్రికి చేరుకొని అన్న చేతిలో తీవ్రంగా గాయపడ్డ సారక్కను పరామర్శించారు.సారక్క ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకోవడంతో పాటు మెరుగైన వైద్యం కోసం ఎన్ఎస్ఆర్ యజమాన్యంతో ప్రత్యేకంగా మాట్లాడారు ఎస్సై రాజు తీసుకుంటున్న ప్రత్యేక చొరవకు స్పందించిన యజమాన్యం సారక్కకు ఆపరేషన్ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. అదేవిధంగా బాధిత కుటుంబ సభ్యులను సైతం కలిసి అధైర్య పడకండి అంటూ భరోసా ఇవ్వడంతోపాటు వైద్య ఖర్చు నిమిత్తం కొంతమేర ఆర్థిక సహాయాన్ని సైతం అందించి మరోమారు మానవత్వాన్ని చాటుకున్నారు. వృత్తిరీత్యా ఎంతో బిజీగా ఉండే పోలీసులు సైతం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారికి అండగా నిలుస్తున్న తీరు ను వెంకటాపూర్ ప్రజలు అభినందిస్తున్నారు.ఏదేమైనప్పటికీ సంఘటన జరిగిన 20 నిమిషాల్లోనే సంఘటన స్థలానికి చేరుకొని బాధితురాలని ఆస్పత్రికి తరలించడంతోపాటు దాడికి కారణమైన పొన్నం సమ్మయ్య, పొన్నం ఇందిరాలను రిమాండ్ చేసి జైలుకు పంపించిన తీరు సైతం అభినందనీయమని పలువురు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.



# మేడారం జాతర భక్తుల సౌకర్యాలను పరిశీలించిన జిల్లా ఎస్పి డాక్టర్ పి.శబరీష్

**ములుగు ప్రతినిధి,జనవరి24(జనం సాక్షి):** మేడారం జాతర సమిపిస్తున్నందున రోజు రోజుకు వనదేవతల దర్శనార్థం భక్తుల తాకిడి పెరుగుతున్నందున భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాట్లను జిల్లా ఎస్పి స్వయంగా పరిశీలించారు.అనంతరం జిల్లా ఎస్పి భక్తులను క్యూ లైన్ ఏర్పాట్లు ఇతర సౌకర్యల పట్ల వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి రవీందర్,పస్రా సిఐ శంకర్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ముధోల్ గురుకులంలో ఏసీబీ తనిఖీలు



**ముథోల్, జనవరి 24(జనంసాక్షి) :** ముధోల్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో బుధవారం ఏసిబి డిఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. గురుకుల పాఠశాల నిర్వహణ పట్ల ఆరోపణలు రావడంతో ఏసిబి అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు.పాఠశాలలో కొనుగోలు చేసిన ఫర్నిచర్ సరకులు, భోజన శాల,స్టోర్ రూమ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. పలు వివరాలను పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పాఠశాల నిర్వహణ, విద్యా ప్రమాణాలు,భోజన నాణ్యత పరిశీలించారు. ఇందులో ఏసిబి సీఐలు సునీల్, జాన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి జెఎన్‌టియులో నేడు జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

- హాజరుకానున్న రాష్ట్ర గవర్నర్

**హైదరాబాద్, జనవరి 24 (జనంసాక్షి) :** జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు ఈ నెల 25వ తేదీ ఉదయం 9 గంటలకు కూకట్ పల్లి జె.ఎన్.టి.యు ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ డాక్టర్ శ్రీమతి తమిళిసై సౌందర్ రాజన్ పాల్గొంటారు. ఇంకా ఈ కార్యక్రమం లో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శ్రీమతి శాంతి కుమారి, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సి.ఈ.ఓ) వికాస్ రాజ్, డిప్యూటీ సి.ఈ.ఓ లోకేష్ కుమార్, స్టేట్ ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ తదితరులు పాల్గొంటారు. కూకట్ పల్లి జె.ఎన్.టి.యు ఆడిటోరియంలో నిర్వహించే జాతీయ స్థాయి ఓటరు దినోత్సవం వేడుకల కోసం ఏర్పాట్లను బుధవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. సమర్థవంత ఏర్పాట్ల పై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రశాంత వాతావరణంలో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి నిర్దేశించిన ప్రకారం గా సిట్టింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆడిటోరియం సంబంధించిన మొదటి గేట్ నుండి వి వి ఐ పి లు, రెండో గేట్ నుండి అధికారులు సమావేశానికి హాజరయ్యే వారికి ప్రవేశం ఉంటుందని ఒక్కో బ్లాక్ కు ఒక్కొక అధికారి ని బాధ్యున్ని చేస్తూ జోనల్ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ లకు ఆదేశాలు జారీ చేశారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్‌కు రక్తవీర్ పురస్కార్ - 2024 అవార్డు ప్రదానం



**ఏటూరునాగారం, జనవరి24 (జనంసాక్షి) :** లూయిస్ అందుల ఆదర్శ పాఠశాల ఆటోనగర్, వరంగల్ లో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి సందర్భంగా జయంతి ఉత్సవాలు నిర్వహించి, నివాళులు అర్పించి అనంతరం రక్తదానం చేస్తూ, రక్తదానంపై అవగాహన కల్పిస్తున్న రక్తదాతలకు రక్తవీర్ పురస్కార్ - 2024 అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక సేవకుడు,17 సార్లు రక్తదానం చేయడంతో పాటు రక్తదానంపై అవగాహన కల్పిస్తున్న బ్లడ్ డోనర్, మోటివేటర్ గజ్జెల సుమన్ కు రక్తవీర్ పురస్కార్ 2024 అవార్డు అందజేశారు. ఈ అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు, డాక్టర్ బరుపాటి గోపి, డాక్టర్ మేఘన, డాక్టర్ అజిత్ అహ్మద్, అందుల పాఠశాల నిల్వకురాలు నలివేలి కళ్యాణి, మనం ఫౌండేషన్ అధ్యక్షులు రాజేందర్, జాక్సన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సాయి ప్రతాప్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, పోట్లశ్రీ రాము, అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్, మండల భూపాల్, పాలకుర్తి విష్ణు, ఎస్ కె ముస్తఫా, ఊరటి రవికుమార్, యాద రవి కుమార్, మోడెం రాజశేఖర్ గౌడ్, గుల్లెపెల్లి శివకుమార్, బొలుగొడ్డు సతీష్, బొలుగొడ్డు అమృత్ వర్మ, మూల మధుకర్ రెడ్డి, కనుకుంట్ల నాగరాజు కు అవార్డులు ప్రదానం చేశారు.

# ఉద్యోగుల సంక్షేమమే టీఎన్జీవోస్ ధ్యేయం



**వరంగల్ ఈస్ట్, జనవరి 24 (జనం సాక్షి) :** వరంగల్ నగరంలోని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ ఆధ్వర్యంలో జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం ఎన్నికల అధికారిగా నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో టీఎన్జీవోస్ వరంగల్ సిటీ యూనిట్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని అన్ని కార్యాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులు టీఎన్జీవోస్ సభ్యత్వం పొందాలని తద్వారా టీఎన్జీవోస్ సంఘం బలోపేతానికి కృషి చేయాలని అదేవిధంగా నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించి, ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వరంగల్ సిటీ యూనిట్ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సహాధ్యక్షులు హేమానాయక్, ఉపాధ్యక్షులు వంశీ, గద్దల రాజు, సంయుక్త కార్యదర్శి దుర్గారావు, పాలకుర్తి మధు, ఇంద్రసేనారెడ్డి, చల్లా శ్రీ జ్యోతి, రమాదేవి, ఎంజీఎం యూనిట్ అధ్యక్ష కార్యదర్శుల రవికుమార్, రవీందర్, నాగేశ్వరరావు నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రమీలావతి, తిరుమల, రాజేశ్వరి జిల్లా నాయకులు శంకేసి రాజేష్, శ్రీకాంత్, భాను మరియు నగరంలోని అన్ని ప్రభుత్వ శాఖలలోని ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న రైతు పక్షపాతి నిరంజన్ రెడ్డి

- పలువురి పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి




**వనపర్తి బ్యూరో జనవరి 24 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లాలోని వివిధ మండలాల్లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పలువురిని పరామర్శించి మానవత్వం చాటుకున్నారు. వనపర్తి మండల పరిధిలోని పెద్దగుడెం గ్రామానికి చెందిన నాగపురి.ఆంజనేయులు చెందిన రెండు ఎద్దులు ప్రమాదంలో మరణించాయి. ఇట్టి విషయం తెలుసుకున్న నిరంజన్ రెడ్డి గ్రామాన్ని సందర్శించి నిర్లక్ష్యంతో ముగజీవుల ప్రాణాలు పోయినాయని సానుభూతి తెలిపారు.వ్యవసాయంపై ఆధారపడి జీవించే ఆంజనేయులు కి తాను స్వయంగా పెంచిన రెండు కోడెలను అందించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి ఉదారతకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా గ్రామములో చనిపోయిన పార్టీ కార్యకర్త వెంకటమ్మ కుమారుడు సాయికుమార్ కి 2లక్షల రూపాయల జీవిత భీమా చెక్ అందజేశారు. పట్టణములో 12వ వార్డ్ వడ్డే.రమేష్ ఇటీవల ప్రమాదానికి గురై చేయి విరగడంతో బాధితుని ఇంటికి వెళ్ళి పరామర్శించారు. పెబ్బేర్ మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు అల్లుడు వరుణ్ యాదవ్ ప్రమాదంలో మరణించాడు. ఇట్టి విషయం తెలుసుకున్న నిరంజన్ రెడ్డి వరుణ్ తల్లితండ్రులను పరామర్శించి నాకు అత్యంత సన్నిహిత కుటుంబములో విషాదం జరగడం దురదృష్టకరం అని ఈ లోటు పుడ్చలేంది మనో నిబ్బరంతో వుండాలని నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్లు గట్టు. యాదవ్,కరుణశ్రీ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, చెన్నారాములు, గౌని బుచ్చారెడ్డి,వైస్ చైర్మన్. కర్రె స్వామీ, పాతపల్లి. గోవిందు,కౌన్సిలర్స్,మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం, వనం రాములు సర్పంచ్ కొండన్న, దేవేందర్, మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, లక్ష్మీకాంత్ రెడ్డి,అశోక్ కుమార్, తిరుమలయ్య, బుచ్చిబాబు, బాలస్వామి, కౌన్సిలర్ అలివేలు గోపాల్, సత్తి, బాలస్వామి,వడ్డే.రాజు, వడ్డే యాదగిరి, వడ్డే శ్రీహరి, శ్రీనివాస్ మాజీ సర్పంచ్ నరసింహా, సునీల్ వాల్మీకి పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
25 జనవరి 2024

# బుల్లెట్ కంటే బ్యాలెట్ బలమైనది

భారతదేశంలో ప్రజాస్వామ్యానికి పునాది ఓటు. ప్రజాస్వామ్యం ద్వారా ప్రజలకు శక్తివంతమైన హక్కు ఇవ్వబడింది. ఓటు వేయడం ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. దేశ భవిష్యత్తు మనం వేసే ఓటు మీదనే ఆధారపడి ఉంటుంది. ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుంది. బలమైన దేశాన్ని సృష్టించేందుకు, ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి ఓటు చాలా అవసరం. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం. ఇక్కడ ప్రతి పౌరుడు ఓటు వేయడానికి ప్రాథమిక హక్కును కలిగి ఉంటాడు. మనం ఓటు వేసినప్పుడు మన విలువలు అమలులోకి వస్తాయి మరియు మన గొంతులు వినబడతాయి. ఓటు ద్వారానే మనం సరైన నాయకుడిని ఎన్నుకుంటాం. సరైన నాయకుడిని ఎన్నుకోకపోతే దేశ ప్రగతికి, అభివృద్ధికి ఆటంకం ఏర్పడి దేశ ప్రజల రాజకీయ, ఆర్థిక, సామాజిక అభివృద్ధి కుంటుపడుతుంది. ఓటు వేయకపోతే ఫిర్యాదు చేసే హక్కును కోల్పోతాం. ఓటు విలువైనది. ఇది ప్రజాస్వామ్య సమాజంలో మనకు ఉన్న అత్యంత శక్తివంతమైన అహింసా సాధనం మరియు మనం దానిని ఉపయోగించాలి. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఓటు గురించి తెలుసుకునే ఉద్దేశ్యంతో ఎన్నికలను నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తున్న భారత ఎన్నికల సంఘం స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం జనవరి 25 వ తేదీని జాతీయ ఓటరు దినోత్సవంగా 2011సంవత్సరం నుండి దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నాం.




**జాతీయ ఓటర్ల దినోత్సవం లక్ష్యాలు, ఆవశ్యకత :** జాతీయ ఓటర్ల దినోత్సవం భారతదేశ ప్రజలకు ముఖ్యమైన రోజు. జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రజాస్వామ్యం పట్ల బాధ్యతను పెంపొందించడం, ఓటు గురించి అవగాహన పెంచడం మరియు సమాచారాన్ని అందించడం సాధారణ ప్రజలలో అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎన్నికల ప్రక్రియలో యువ ఓటర్లు పాల్గొనేందుకు, ప్రోత్సహించేందుకు 2011లో జనవరి 25న తొలిసారిగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకున్నారు. 18 సంవత్సరాల వయసున్న కొత్త ఓటర్లు, ఎన్నికల రికార్డుల్లో పాల్గొనడానికి తక్కువ ఆసక్తిని చూపిస్తున్నారని, వారి నమోదు స్థాయి కొన్ని సందర్భాల్లో 20 నుంచి 25 శాతానికి తగ్గిపోవడంతో సమస్యను సమర్థవంతంగా పరిష్కరించేందుకు, దేశవ్యాప్తంగా 8.5 లక్షల పోలింగ్ కేంద్రంలలో ప్రతి సంవత్సరం జనవరి 1 నాటికి 18 ఏళ్ల వయస్సు వచ్చే అర్హతగల అన్ని ఓటర్లు గుర్తించడానికి తీవ్ర ప్రయత్నాలు చేపట్టాలని భారత ఎన్నికల కమిషను నిర్ణయించింది. ఇటువంటి అర్హత కలిగిన ఓటర్లు సమయానికి నమోదు చేసి ప్రతి సంవత్సరం జనవరి 25న వారి ఎన్నికల ఫోటో గుర్తింపు కార్డు అందచెయ్యాలని, ఈ చొరవ యువతకి సాధికారత, వారి బాధ్యతలను నిర్వర్తించటానికి స్ఫూర్తినిస్తుందని, ఈ అవసరాన్ని గుర్తించిన భారత ప్రభుత్వం ఈ రోజును జాతీయ ఓటర్ల దినోత్సవంగా ప్రకటించింది. కొత్త ఓటర్లను శక్తివంతం చేయడానికి, ఉదాసీనతను ఎదుర్కోవడానికి మరియు దేశం యొక్క భవిష్యత్తును రూపొందించడంలో చురుకుగా నిమగ్నమైన యువతరాన్ని పెంపొందించడానికి ఇది ఉద్దేశపూర్వక చర్య. కొత్త ఓటర్లను ప్రోత్సహించడం మరియు నమోదును పెంచడం ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యం. జాతీయ ఓటర్ల దినోత్సవం పౌరులకు వారి ఎన్నికల హక్కులు మరియు బాధ్యతల గురించి అవగాహన కల్పించడానికి ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి ఉపయోగపడుతుంది. చురుకైన పౌరులపై బలమైన ప్రజాస్వామ్యం నిర్మించబడుతుందని నొక్కి చెప్పినందున జాతీయ ఓటర్ల దినోత్సవం చాలా ప్రాముఖ్యతను కలిగి ఉంది. మార్పు తీసుకొచ్చే శక్తి అర్హులైన ప్రతి ఓటరు చేతుల్లోనే ఉందని ఇది గుర్తుచేస్తుంది. ముఖ్యంగా యువత ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క ప్రాముఖ్యత గురించి ఎన్నికల ప్రక్రియలో ఎక్కువ మంది పాల్గొనేలా ప్రోత్సహించడం మరియు అర్హులైన ఓటర్ల నమోదును పెంచడమే ఈ రోజు ప్రధాన కార్యక్రమం. ఇది స్వేచ్ఛాయుత మరియు నిష్పక్షపాత ఎన్నికల ప్రాముఖ్యతను కూడా నొక్కి చెబుతుంది. ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కలిగించి దేశాభివృద్ధిలో దాని పాత్రపై అవసరాన్ని తెలుపుతుంది. జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుక ఎన్నికల జవాబుదారీతనం మరియు పారదర్శకతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఇది మన దేశ భవిష్యత్తును రూపొందించడంలో మనమందరం పోషించే కీలక పాత్రను గుర్తు చేస్తుంది. ఇది ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రక్రియ మరియు భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది. యువత ఆకాంక్షలు ప్రతిబింబించే ఉద్దేశ్యంతో 1988లో ప్రజాస్వామ్యంలో యువ గొంతులు పోషించే కీలక పాత్రను గుర్తించి అర్హతగల ఓటరు వయస్సును 21 నుండి 18కి తగ్గించింది. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులు అందరికీ భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా ఓటు హక్కును కల్పిస్తున్నది. ఓట్లు వేసిన అభ్యర్థులను ఓటర్లు అని పిలుస్తారు.

**స్వతంత్ర భారతదేశపు మొదటి ఓటరు :** ఈయన పేరు శ్యామ్ శరణ్ నేగి. వృత్తి రీత్యా ఉపాధ్యాయుడు. యాదృచ్ఛికంగా ఈ వ్యక్తిని స్వతంత్ర భారతదేశపు మొదటి ఓటరుగా రికార్డ్ సృష్టించాడు. 1947లో బ్రిటిష్ పాలన ముగింపు తరువాత భారతదేశంలో 1951లో మొదటిసారిగా జరిగిన సాధారణ ఎన్నికలలో మొదటి ఓటు వేసాడు. శరణ్ నేగి 1917 జూలై 1న హిమాచల్ ప్రదేశ్‌లోని కల్పాలో జన్మించారు. అక్టోబర్ 25 ,1951 నాడు కిన్నౌర్లో మొదటిసారిగా ఓటు వేశారు.

**భారతదేశంలో ఓటింగ్ ప్రాముఖ్యత :** ఓటు హక్కు పౌరులకు తమకు నచ్చిన నాయకులను ఎన్నుకునే మరియు ఎన్నికైన నాయకులను జవాబుదారీగా ఉంచే అధికారాన్ని ఇస్తుంది. పౌరులు తమ ప్రతినిధులను ఎన్నుకునే హక్కును వినియోగించుకోవడానికి మరియు నిర్ణయం తీసుకునే ప్రక్రియలో పాల్గొనడానికి ఇది అనుమతిస్తుంది. ఓటింగ్ ద్వారా, వ్యక్తులు తమ ఎన్నికైన అధికారులను వారి చర్యలు మరియు విధానాలకు జవాబుదారీగా ఉంచే అధికారం కలిగి ఉంటారు. ఓటింగ్ అనేది సామాజిక మరియు రాజకీయ సమానత్వాన్ని ప్రోత్సహిస్తూ, న్యాయమైన మరియు పారదర్శకమైన ఎన్నికల ప్రక్రియను నిర్ధారిస్తుంది.ప్రజల సంకల్పం మరియు ఆకాంక్షలను ప్రతిబింబించే ప్రభుత్వాన్ని స్థాపించడంలో ఇది సహాయపడుతుంది. ఓటు వేయడం ద్వారా, పౌరులు వివిధ సమస్యలపై తమ అభిప్రాయాలను తెలియజేయడానికి మరియు దేశ అభివృద్ధికి దోహదపడే అవకాశం ఉంది. ఓటింగ్ సమాజంలోని అట్టడుగు వర్గాలకు అధికారం కల్పిస్తుంది, వారి జీవితాలను ప్రభావితం చేసే విషయాలలో చెప్పడానికి వీలు కల్పిస్తుంది. ఓటు వేయడం ఒక హక్కు మాత్రమే కాదు...! పౌర కర్తవ్యం కూడా ...! ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా వ్యక్తులు ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొంటారు మరియు దేశం యొక్క మొత్తం పురోగతికి దోహదం చేస్తారు. పౌరులందరూ ఓటు వేయడాన్ని దేశ నిర్మాణానికి తమ సహకారంగా భావించాలి, 'దేశం ప్రధానం' అనే స్ఫూర్తితో ఓటు వేయాలి.

**జాతీయ ఓటర్ల దినోత్సవం 2024 కోసం కీలక కార్యక్రమాలు:** ఎన్నికల ప్రక్రియ, నమోదు విధానాలు మరియు సమాచార ఓటింగ్ యొక్క ప్రాముఖ్యత గురించి ఓటర్లకు అవగాహన కల్పించడానికి భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ప్రచారాలను ప్రారంభించనుంది. ఇంకా నమోదు చేసుకోని అర్హులైన ఓటర్లను నమోదు చేసుకోవడానికి ప్రత్యేక ఓటరు నమోదు డ్రైవ్‌లు నిర్వహించబడతాయి. వికలాంగులతో సహా ఓటర్లందరికీ పోలింగ్ స్టేషన్లు అందుబాటులో భారత ఎన్నికల సంఘం ఉండేలా నిర్ధారిస్తుంది. ఓటరు అవగాహన సందేశాలను వ్యాప్తి చేయడానికి మరియు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు ఉపయోగించబడతాయి. ప్రభుత్వ విభాగాలు మరియు మీడియా గ్రూపులు వంటి వాటాదారులకు కూడా ఓటర్లలో సహకారం కోసం వారి అత్యుత్తమ పాత్రకు జాతీయ అవార్డులు ఇవ్వబడతాయి.

**(జనవరి 25 జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా..)**



**జనక మోహన్‌రావు దుంగ**
అధ్యాపకుడు, శ్రీకాకుళం
8247045230

# రాం, రహీంకు సమాన న్యాయమేది!





*రామ రాజ్యం లో రాం, రహీం కు సమాన న్యాయం ఉండేదని 1929 లో హింద్ స్వరాజ్ లో రాసిన ఒక లేఖలో మహాత్మా గాంధీ స్పష్టంగా పేర్కొనడం జరిగింది.యంగ్ ఇండియా లో రాసిన ఒక లేఖలో ప్రాచీన కాలం రామరాజ్యం లో ప్రజాస్వామ్యం ఉండేదని, కుక్కకు కూడా న్యాయం జరిగేది అంటారు. రామ రాజ్యం అంటే హిందూ రాజ్యం కాదు.అంటారు. కాని ఇప్పుడు దేశంలో వందల ఏండ్లుగా లక్షల రామ మందిరాలు భారతదేశం లో ఉన్నాయి. భద్రాచలం లో రాముడు, సీత కళ్యాణం ఘనంగా జరుగుతుంది.అన్ని చోట్ల రాముడు, సీతకు మందిరాలు ఉన్నాయి.500 ఏండ్ల తర్వాత తానే రాముడుని తీసుకుని వచ్చినట్లు పీఎం నరేంద్ర మోడీ చెప్పడం, చెప్పుకోవడం రాజకీయ కరణ కాక ఇంకేమి అవుతుంది? పీఎం మోడీ పది ఏండ్ల పాలనలో రాం, రహీం ఒక్కటే అన్నారా? వారికి సమాన న్యాయం లభించిందా? అందరికీ సమాన న్యాయం మాట ను ఎందుకు మాట్లాడడం లేదు?రామమందిరం ప్రారంభం కార్యక్రమం లో పీఎం మోడీ హవ భావాలు ఒక రాజు మాదిరి కనిపించాయి.*

పీఎం ను బీజేపీ నేతలు విష్ణు అవుతారం గా అభివర్ణిస్తాడు.హిందూ రాజ్యం పేరిట ప్రజాస్వామ్యం ను, రాజ్యాంగం ను ఖతం చేసే కుట్ర జరుగుతున్నది. ఆర్ఎస్ఎస్, బీజేపీ వాళ్ళు తప్ప ఇతరులు ఎవరు అయోధ్య లో కనిపించలేదు. అంబానీ లాంటి వేల కోట్లు బ్యాంకులకు రుణాలు ఎగొట్టిన వారెందరో అక్కడ కనిపించారు. వంద మందికి పైగా ధనవంతులు, సినిమా యాక్టర్లు కనిపించారు.పీఎం శాంతి ఉపన్యాసంలో హింస దాగి ఉన్నదా?అనిపించింది. మరో వైపు అద్వానీ, నడ్డ, అమిత్ షా లాంటి వారు ఎవరు కూడ మందిర ప్రారంభోత్సవంలో కనిపించలేదు.బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఈ సారి బీజేపీ నిభారీ 400 ఎంపీ సీట్ల తో గెలిపించాలని రాజకీయ ఉపన్యాసం చేస్తాడు! కాల చక్రంలో భారీ మార్పు 2024 జనవరి 22 న జరిగిందని పీఎం మోడీ పేర్కొన్నారు. నిజమే రాముడి మందిరం, ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ను పీఎం మోడీ ఇలా రాజకీయకరణ చేసారని విమర్శలు ఉన్నాయి. ఇదే రోజు బెంగాల్ లో అక్కడి సీఎం మమతా బెనర్జీ సర్వమతాల ప్రజల భారీ ర్యాలీని తాను ముందు నిలబడి నిర్వహించారు. హిందూ, ముస్లిం, సిక్కు, ఈసాయి ల పెద్దలు కూడ పాల్గొని, భారతదేశం కుల, మతాలకు అతీతం అయ్యిందని చాటి చెప్పారు.భారత్ ఒక లౌకిక రాజ్యం, ప్రజాస్వామ్య దేశం, రాజ్యాంగం కు కట్టుబడి పాలకులు, ఏ పార్టీ వారు అయినా పాలించాల్సిన పరిస్థితి ఉంది. అయితే అందుకు భిన్నంగా వ్యవహారం ఉన్నది. రాముడి సందేశం బదులు, బీజేపీ, ఆర్ఎస్ఎస్ ల సందేశం, ఉపదేశం కనిపించింది. ఒక వైపు అస్సాం లో న్యాయ్ యాత్ర నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ను బీజేపీ అధికారం లో అక్కడ ఉన్న కారణంగా అక్కడి సీఎం హేమంత్ బిస్వశర్మ అడ్డుకున్నారు. అక్కడ శ్రీ శంకర్ దేవ్ మందిర్ కు వెళ్ళ కుండా రాహుల్ ను అడ్డుకున్నారు. అక్కడే రాహుల్ తన టీమ్ తో కలిసి ధర్నా చేపట్టారు. రఘుపతి రాఘవ రాజారామ్, పతీత పావన సీతారాం, ఈశ్వర్, అల్లా తోరే నామ్ అంటూ నినాదాలు చేశారు.ఇదే సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ నార్త్ ఈస్ట్ విద్యార్థులను బానిసలుగా మార్చే కుట్ర జరుగుతున్నది అన్నారు. భారత్ భవిష్యత్తు అయిన యువతను నిర్వీర్యం చేసే బీజేపీ ప్రమాదకర వ్యూహం ను అర్థం చేసుకోవాలన్నారు.దేశం లో శాంతి యుతంగా స్వతంత్రము సాధింపు లో కీలకంగా వ్యవహరించిన గాంధీ మహాత్ముడి భారత్, ఇక్కడి సంస్కృతి, ఆలోచన విధానం సెక్యులరిజం, రాజ్యాంగం లో అందరికీ సమాన న్యాయం ఉంటుంది.కానీ పీఎం నరేంద్ర మోడీ మాటల్లో మాత్రం ఎక్కడ కూడ రాం, రహీం, అంథోని, సింగ్ లకు సమాన న్యాయం జరుగలేదు!10 ఏండ్లు గా మాయం అయ్యింది! ఉద్యోగం, వైద్యం, విద్య, ఆకలి, ని అడగొద్దు! ప్రశ్నించవద్దు!ప్రశ్నిస్తే కేసులు, జైల్లే!దొంగ బాబాలు, సన్యాసులకు, రేపిస్ట్ లకు, మర్డరర్ లకు స్వేచ్ఛ!ఎన్నికల్లో గెలువడానికి, ఇదీ మన పీఎం మోడీజీ కా ఆఖరి 2024 పార్లమెంట్ ఎన్నికలలో విజయం కోసం తంత్రం! మంత్రం!



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# గాయపడ్డ తెలంగాణ కోలుకునేదెలా?

భౌగోళికంగా జీవనదులైన క్రిష్ణా గోదావరుల మధ్య నెలకొన్న తెలంగాణ ప్రాంతం అత్యంత వెనుకబడిన ప్రాంతంగా వుండిపోవడానికి కారణం ఇక్కడ సుదీర్ఘకాలం కొనసాగిన ఫ్యూడల్ వ్యవస్థనే. ఈనాడుఈ ఫ్యూడల్ వ్యవస్థ బలహీనపడిపోయి తెలంగాణ అభివృద్ధి పథంలోకి ప్రవేశించడానకి కారణం ఆ ఫ్యూడలిజానికి వ్యతిరేకంగా సాగిన రెండు పెద్ద పోరాటాలే. మొదటిది తెలంగాణ సాయుధ పోరాటంగా పేరుపడ్డ జమీందారి, జాగీర్దారీ వ్యతిరేక పోరాటం కాగా, రెండవది తెలంగాణ రైతాంగ పోరాటంగా పేరుపడి ప్రధానంగా పీపుల్స్ వార్ పార్టీ నాయకత్వంలో సాగిన భూస్వామ్య వ్యతిరేక పోరాటం. ఈ ఫ్యూడల్ వ్యతిరేక పోరాటాలకు తోడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన వుద్యమంగా పేరొంది రెండు దఫాలుగా సాగిన ప్రాంతీయ అస్థిత్వ వుద్యమాల ను కూడా పేర్కొనవలసి వుంది. ఫ్యూడల్ వ్యతిరేక వుద్యమాల వల్ల ఫ్యూడలిజం బలహీనపడిపోగా, ప్రాంతీయవాద వుద్యమాల పర్యవసానంగా ప్రాంతీయ బూర్జువ వర్గం బలపడి 2015 లో అధికారం చేజిక్కించుకుంది. రెండవ తెలంగాణ వుద్యమంలో ఆనాటికి బలంగా వున్న విప్లవ కమ్యూనిస్టు శక్తులు సైతం పాల్గొనడంతో 2014 నాటికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన సుగమమయింది. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎవరి పాత్ర ఏమైనప్పటికీ , ఎవరి ఆశలు ఏమైనప్పటికీ దాని ఫలితం మొత్తం ఒక్క కుటుంబం చేతిలోకి వెళ్లింది. రాష్ట్రంలో రూ.5 లక్షల పై బడి బిల్లులు ఏవైనా కేసీఆర్ కుటుంబ సభ్యులు పర్యవేక్షనలో రిలీజ్ అవుతాయంటే పరిస్థితిఎంటో అర్థం చేసుకోవచ్చు. మైనింగ్ ఫర్మిషన్లు, భూ సెటిల్ మెంట్లు, రియల్ ఎస్టేట్ , ఇసుక రీచ్ ఒక్కటేమిటి ప్రతి ఆదాయ వనరులు టీఆర్ఎస్ నాయకత్వంలోని క చిన్న కాంట్రాక్టర్ల కూటమి తన్నుకుపోగా, తక్కిన అన్ని శక్తులు నిశ్చేష్టులయి చూస్తుండిపోయాయి. మరోపక్క బంగారు తెలంగాణ నిర్మాణం పేర ఆదివాసుల, దళితుల, మైనార్టీల బతుకులను లేకుండా చేసాడు. రాష్ట్రంలో దొర పాలన తో విప్లవకారులను, వారి సానుభూతిపరులను క్రూరంగా హత్యలు చేసింది. ప్రజా సంఘాల నాయకులను విప్లవకారులకు సహకరిస్తున్నారనే పేరిట వందలాది మంది యువజనులను , విద్యార్థులను , ప్రజలను జైళ్ల పాలు చేసింది. విప్లవ ప్రజా సంఘాలను రాష్ట్రంలో నిషేదించి భావ ప్రకటన స్వేచ్ఛకు ఎలాంటి అవకాశాలు లేకుండా చేసింది. సరిగ్గా అదే సమయానికి అట్టడుగు వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తూ భూస్వామ్య వర్గాన్ని తరిమికొట్టిన మావోయిస్టులు ఎన్నికల బహిష్కరణ పేరుతో పాపపంకిలమైన ఎన్నికలకు దూరంగా వుండడం, తీవ్రనిర్బంధం తోడై ఇక్కడి నుంచి షిఫ్ట్ అవడంతో తీసుకోవడంతో తెరాసకు తలుపులు బార్లా తెరవబడ్డాయి. ఎన్నికల్లో పాల్గొనే ఎం.ఎల్. పార్టీలు కానీ, తెలంగాణ వుద్యమంలో శక్తిగా నిలిచిన కోదండరామ్ పార్టీ పెట్టుకున్న కానీ ఈ ప్రవాహాన్ని అడ్డుకోలేకపోవడంతో కేసీఆర్ చేతికి పాలకుండ మొత్తం చిక్కింది. ఈ తొమ్మిదిన్నరేళ్లు తెలంగాణ అన్ని రంగాల్లో దోపిడీ చేసి తెలంగాణ ములుగ పిల్చివేశాడు కేసీఆర్.

ఆచరణ సాధ్యమయిన ప్రత్యామ్నాయం లేకపోవడంతో విప్లవ కమ్యూనిస్టు శక్తులు సైతం వ్యక్తిగతస్థాయిలో బూర్జువా పార్టీలతో కొట్టుకుని పోయారు. భూస్వామ్య శక్తుల కబంధ హస్తాల నుండి విముక్తి అయిన తెలంగాణ లోని వుత్పత్తి శక్తులలో ఎక్కడ లేని అభివృద్ధి కనబడుతుంటే సహజ వనరులప్పీ కొత్తగా తలెత్తిన బూర్జువా శక్తుల పరమైనాయి. దేశంలో ఎక్కడా లేనంతగా వనరుల దోపిడి జరగడానికి కారణం తెలంగాణలో పతనమయిన భూస్వామ్య శక్తుల స్థానాన్ని శ్రామిక వర్గం భర్తీ చేయకపోవడమే.

భూస్వామ్యాన్ని దెబ్బతీసిన మిలిటెంట్ శక్తులు, అదే భూస్వామ్యం కాంట్రాక్టర్లు, పోలీసు ఆఫీసర్ల రూపంలో తెలంగాణను విశ్రుంఖలంగా ఏలుతుంటే ఎన్నికల మీద శాపనార్థాలు పెడుతూ కూర్చున్నారు తప్ప సరైన ప్రత్యామ్నాయం చూపడం లో వైఫల్యం చెందడం ఫలితంగా , ప్రజాస్వామిక తెలంగాణ అనే లక్ష్యం కాగితాల మీద మిగిలిపోగా, రక్తపుటేరుల్లో తెలంగాణ



నిజరూపం దాల్చింది. కనుచూపు మేరలో కమ్యూనిస్టులు కానరాకుండా పోయినారు.

దొరలకు వ్యతిరేకంగా పూరంతా ఏకమవ్వడంతో కమ్యూనిస్టులు కుల వ్యవస్థ నడుములు విరచగలిగారు. కానీ భౌతికంగా తామే తరిమివేయబడడంలో భావజాల రంగంలో కుల వ్యవస్థ తిరిగి విషం చిమ్మనారంభించింది. కుల వ్యవస్థను కూకటి వేళ్ళతో పెకిలించి వేయడానికి కమ్యూనిస్టులు నడుం బిగించాలి. ఎన్నికల ద్వారా కులాన్ని బలోపేతం చేయాలని పాలక వర్గం చూస్తున్నది. వర్గ పోరాటం ద్వారా కమ్యూనిస్టులు కుల నిర్మూలనకు నాయకత్వం వహించాలి. విస్తృతంగా కులాంతర వివాహాలు జరపడానికి పూనుకోవాలి. అన్ని కులాల్లో వున్న పీడిత వర్గాలను సమీకరించి గ్రామాధిపత్యాన్ని నిర్వహించడానికి పీడిత వర్గాలను సన్నద్ధం చేయాలి. గ్రామాధిపత్యాన్ని నిలుపుకునే క్రమంలోనే కుల నిర్మూలన ఆవశ్యకతను పీడిత కులాలన్నటి చేత గుర్తింప చయగలం తప్పఅందుకు మరే మార్గము లేదని పట్టు వదలకుండా ప్రజలకు బోధించాలి.

కాంగ్రెస్ పార్టీనే బి.జె.పి కి ప్రత్యామ్నాయంగా మరల ముందుకు వస్తున్నది. బలమైన ప్రతిపక్షం లేదు. కనుక కాంగ్రెస్ పార్టీనే దిక్కు అని వాదించే వారి సంఖ్య కూడా పెరుగుతున్నది. కర్నాటక ఎన్నికల ఫలితాలు ఈ ధోరణికి మరింత బలాన్నిచ్చాయి. తెరాస విచిత్రంగా భారాస (బి.ఆర్.ఎస్) రూపమెత్తి బి.జె.పి కి వ్యతిరేకంగా ప్రజాస్వామిక ముసుగు తగిలించుకోవడానికి కూడా ప్రయత్నించి బొక్కబోర్ల పడింది. తెలంగాణలో బి.జె.పి. కి అంతగా బలం లేకపోవడమే కాక, తెరాస, బ.జ.పా కి బి. టీం గా వ్యవహరిస్తున్నదని అని మాములు ప్రజలు సైతం గుర్తించారు. డిసెంబర్ 3న భారతీయ రాష్ట్ర సమితి ఓడిపోయి కల్వకుంట్ల చంద్రకశేఖర్ రావు గద్దే దిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికార పగ్గాలు చేపట్టినారు.

కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఆరు పథకాల గ్యారెంటి కన్నా ముఖ్యమంత్రిగా రేవంత్ నోట దొర గడీల కూల్చి ప్రజాస్వామ్య పునరుద్ధరణ ప్రజా పాలన చేస్తానని.. పాలకులు కాము సేవకులము అని ప్రమాణస్వీకర సమయంలోనే ప్రగతి భవన్ కంచెలు బద్దలుకావడం తెలంగాణ ప్రజలు, ప్రజాస్వామికవాదులు సంబురాలు చేసుకున్నారు. 60 రోజుల నిండని ప్రభుత్వం పై ఒక అంచనకు రావడం తొందరపాటు అవుతుందనుకున్నా రెండు మూడు ఘటనలు ఆక్షేపణీయమే. ఫార్మాసిటీ రద్దు అని మాట మార్చడం, వరంగల్, నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ భూములలో పేదలు వేసుకున్న గుడెసెలపైకి పోలీసులు, బుల్డోజర్లతో ఆర్ధరాత్రి దాడికి దిగి కూల్చడం, హైదరాబాద్ లో రామ్ కే నామ్ డాక్యుమెంటరీ ప్రదర్శనను అడ్డుకోవడం, నిర్వాహకులపై కేసులు పెట్టడం రేవంత్ అంటున్న ప్రజా పాలన పై వ్యతిరేకతను పెంచే చర్యలు మాత్రమే.

కాంగ్రెస్ పార్టీ చరిత్రలో ఫాసిస్టు పోకడలకు కొరతేమీ లేదు. అటూ మైనారిటీలను, ఇటు దళితులను అణచివేయడంలో వీరి పాత్రేమీ తక్కువ కాదు. ఏ హిందుత్వ పోకడలకు వీరేమీ దూరంగా వుండలేదు. కాకపోతే ,ఆరెస్సెస్ తో వీరి సంబంధం పరోక్షంగా వుంటే వారిది ప్రత్యక్ష సంబంధం. ఇతర ధోరణులకు , ప్రయోజనాలకు వీరు కొద్దిగా చోటు కల్పిస్తుంటే వారు ఫాసిస్టు ధోరణులు నగ్నంగా ప్రదర్శిస్తున్నారు. ఇపుడున్న పరిస్థితుల్లో ఈ తేడా పరిగణించదగినదే అయినప్పటికీ , అంత మాత్రం చేతనే కాంగ్రెస్ పార్టీని ప్రజాతంత్ర శక్తిగా గుర్తించలేము. ప్రస్తుతం అసంఘటితంగా వున్నప్పటికీ ,తెలంగాణలో విప్లవ ప్రగతిశీల శక్తుల బలం చాలా ఎక్కువ. ఈ కారాణాల వల్ల ప్రగతిశీల శక్తులు ఈ తరుణంలో ప్రజల చేతిలో మట్టికరచి ప్రజా వ్యతిరేక ముతా నిలిచిన తెరాస మళ్లి రాష్ట్రంలో కొలుకునే అవకాశం కనబడడం లేదు. టీఆర్ఎస్ బీఆర్ఎస్ పార్టీ నిర్మాణం ఇంత పెద్ద పార్టీ భారత దేశంలో లేదంటడు. వాస్తవంలో ఈ పార్టీ నిర్మణం ఎక్కడిది.? కేసీఆర్ అనుకున్నడు ఎం ఎల్ ఏ లను ఎపుడైతే రాజులు అనుకున్నడో అంటే ఇది రాజ్యం అనుకున్నడు. ఆయన రాజు అనుకున్నపుడు ఇది రాజ్యమే అయితది. రాజ్యంలో వున్నోళ్లు రాజుకు బానిసలు .. బంట్లు అనే కల్చర్ పెరుగుతది కదా.. ఓటర్లు ..ప్రజలు అనే సంబంధం పోయి వీళ్లంతా నా బానిసలు నేను రాజును రాజు అంటే ఎంటి రాజు ఎది చెబితే అదే చట్టం కదా... రాజుకు వ్యతిరేకంగా మాట్లడకూడదు.. అది జరిగింది తెలంగాణలో ఈ పదేళ్లు. అందుకే కేసీఆర్ చక్రవర్తిని అనుకున్నడు. ఎం ఎల్ ఎ లు రాజులము అనుకున్నరు. ఈ రాజులంత చక్రవర్తికి కేసీఆర్ కు ఓబిడియంట్ గా వుంటే సరిపొతదని అనుకున్నరు. ఇదంత ఫ్యూడల్ ఒక రకంగా రాచరిక స్ట్రక్చర్ . టీఆర్ఎస్ పార్టీ నిర్మాణం డెమోక్రటిక్ సిస్టమ్ ను డెవలప్ చేయలేదు. కేవలం అధ్యక్షుడు మాత్రమే పోలిట్ బ్యూరో కూడా లేదు. వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు, సెక్రటరీ జనరల్ తప్పా.. తండ్రి-కొడుకుల మధ్య పార్టీ లో ఏం జరుగుతుందో ఎవ్వనికి తెలువని విషయం ఈ పరిస్థితిలో తెలంగాణ లో ఎర్రజెండా పూర్వస్థితికి బౌతిక పరిస్థితి అనుకూలంగా వుందని చెప్పోచ్చు. ఈ పరిస్థితిలో

దేశవ్యాప్త స్థాయిలోగానీ మోతాదులో కాంగ్రెస్తో ఒప్పందం కుదుర్చుకోవడం అవసరం కావచ్చు. కానీ, దానికున్న పరిమితులు గుర్తించకపోయినా.. పైపెచ్చు కాంగ్రెస్ పార్టీని ప్రజాస్వామిక శక్తియని కీర్తించిన నిన్నటిదాక టీఆర్ఎస్ తో పడుతున్న ఇబ్బందులన్నీ పునరావృతం కాకతప్పదు. ఆ పని చేసిన పార్టీలు, సంస్థలు ప్రజల ముందు దోషులుగా నిలబడక తప్పదు.

ఏ షరతులతో ప్రగతిశీల శక్తులు , వామపక్షాలు కాంగ్రెస్ తో ఒప్పందానికి రాగలవు?

మొట్టమొదటిది భూస్వామ్య శక్తులను కూలదోసే క్రమంలో ప్రజలు సాధించుకున్న అన్ని విజయాలను -అంటే భూస్వాముల భూముల స్వాధీనం పంచుకున్న భూములువగైరా-గ్యారంటీ యివ్వాలి. ధరణి ఫోర్టల్ ను పైపైన విమర్శినంత మాత్రాన సరిపడదు. దొరల చేతుల్లో పడావుగా పడివున్న భూములు ఇపుడు సస్యశ్యామలం అవుతుండటంతో ఈ సమస్య సుదీర్ఘకాలం కొనసాగగలదు. ఈ సందులో కార్పొరేటు సంస్థలు చొరబడి కారుచౌకగా ఈ భూములను హస్తగతం చేసుకోగలవు. తెలంగాణలో వనరుల దోపిడిని అరికట్టాలి. పర్యావరణాన్ని పరిరక్షించడం ద్వారా కరువులను వరదల నివారణను గ్యారంటీ యివ్వాలి.

> కాంగ్రెస్ పార్టీనే బి.జె.పి కి ప్రత్యామ్నాయంగా మరల ముందుకు వస్తున్నది. బలమైన ప్రతిపక్షం లేదు. కనుక కాంగ్రెస్ పార్టీనే దిక్కు అని వాదించే వారి సంఖ్య కూడా పెరుగుతున్నది. కర్నాటక ఎన్నికల ఫలితాలు ఈ ధోరణికి మరింత బలాన్నిచ్చాయి. తెరాస విచిత్రంగా భారాస (బి.ఆర్.ఎస్) రూపమెత్తి బి.జె.పి కి వ్యతిరేకంగా ప్రజాస్వామిక ముసుగు తగిలించుకోవడానికి కూడా ప్రయత్నించి బొక్కబోర్ల పడింది. తెలంగాణలో బి.జె.పి. కి అంతగా బలం లేకపోవడమే కాక, తెరాస, బ.జ.పా కి బి. టీం గా వ్యవహరిస్తున్నదని అని మాములు ప్రజలు సైతం గుర్తించారు. డిసెంబర్ 3న భారతీయ రాష్ట్ర సమితి ఓడిపోయి కల్వకుంట్ల చంద్రకశేఖర్ రావు గద్దే దిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికార పగ్గాలు చేపట్టినారు.

భూస్వామ్య శక్తులను కూలదోయడం వల్ల వుత్పత్తి శక్తులు ఇప్పటికే యిబ్బడిముబ్బడిగా పెరిగినాయి. కానీ , వనరులన్నీ కార్పొరేటు శక్తుల కబంధ హస్తాల్లో యిరుక్కుపోయి వున్నందువల్ల ఇది తీవ్రమైన నిరుద్యోగానికి దారి తీసింది. లిదేశభక్తి యుతమైనటువంటి , శాస్త్రీయమైనటువంటి పారిశ్రామిక విధానాన్ని అనుసరించడం ద్వారా నిరుద్యోగాన్ని , నిత్య దారిద్ర్యాన్ని నివారించాలి. ఆ విషయాలన్నీ రాష్ట్రంలో నూతనంగా అధికరంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందు పెట్టాలి.

ప్రజా పాలన, ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని ప్రకటన చేసినప్పటికీ అవి అమలు జరుగుతాయన్న గ్యారంటీ లేదు. వాటిని అమలు చేయించుకోవడం కోసం ప్రజలు అప్రమత్తంగా వుండి నిరంతరమైన పోరాటం జరపాలి. ఇందుకోసం ప్రజలకు పౌరహక్కులు గ్యారంటీ చేయబడాలి. తెలంగాణలో రక్తపాతాన్ని నివారించడం కోసం మావోయిస్టు పార్టీతో మరోసారి చర్చలు జరుపాలి. విప్లవ ప్రజా సంగాలపై నిషేధం ఎత్తివేయాలి. కేసీఆర్ ప్రభుత్వం అక్రమంగా బానయించిన ఊపా వంటి కేసులను ఎత్తివేయాలి. ఇవాన్నీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందు లిఖీత పూర్వకంగానే ప్రకటించాలి. పైన పెర్కొనబడ్డ కార్యక్రమం సోషలిజం కాదు, నూతన ప్రజాస్వామికం కాదు. ఈవి ఇపుడు నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం ముందు కనీస కార్యక్రమంగా వుండాలి. అటువంటి పద్దతుల్లోను , షరతులోనూ మాత్రమే ... రహస్య ఒడంబడికలకు తావివ్వరాదు. ఎటువంటి అరమరికలకు తావు లేకుండా స్పష్టమైన కార్యక్రమంతో ముందుకు వెళ్లాలి. అపుడే సాధించకున్న తెలంగాణ రాష్ట్ర ఫలితాలను భవిష్యత్తు తరాలు అనుభవించగలుగుతాయి.

తెలంగాణ కోసం అశేష త్యాగాలు చేసిన తరం వారి కుటుంబాలు, ఆ జనరేషన్లు ఇంకా సజీవంగానే వున్నాయి. ఈ శక్తులు కట్టలు తెంచుకుని బయటకు రావాల్సిన సమయంఅసన్నమైంది. కేసీఆర్ చేతిలో మోసపోయినట్లుగా .. ,మరోసారి కాంగ్రెస్ చేతిలో మోసపోకుండా సమాయత్తం కావలసిన తరుణమిది. స్పష్టమైన ప్రణాళికతో పల్లెబాట, ప్రజా పట్టి విశ్రుతంగా ప్రజలను సమీకరించి వారి హక్కులు ప్రయోజనాలు అన్యాక్రంతం కాకుండా కాపాడవలసిన బాధ్యత భూస్వామ్య శక్తులను నీరుగార్చిన వారిదే. ఈ ప్రయత్నాలకు ప్రధానంగా ప్రజాస్వామిక -లౌకిక వాద వేదిక గా సఫలిక్రుతమైతే అది దేశవ్యాప్తంగా ప్రజాస్వామిక శక్తులకు గొప్ప వుత్తేజాన్నిచ్చి ఫాసిస్టు శక్తులను రాష్ట్రంలో బలపడకుండా కీలక పాత్ర వహించగలదు.

**బండి. దుర్గాప్రసాద్**
**తెలంగాణ ప్రజాస్వామిక వేదిక కన్వీనర్**
**79811 84205**

# చివరి శ్వాస వరకు కేసీఆర్ వెంటే..

- అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డిని కలిస్తే తప్పేంటి?
- దుష్ప్రచారం చేస్తే కఠిన చర్యలు
- గత ప్రభుత్వంలో జారీ అయిన జీవోలు అమలు చేయాలని విన్నవించాం.. అమలు చేస్తామని సీఎం హామీ ఇచ్చారు..
- నియోజకవర్గ అభివృద్ధి కోసం వందసార్లు అయినా కలుస్తాం.. పరిష్కారం కోసం పోరాటం చేస్తాం..
- కెసిఆర్ ఆశీర్వాదంతోనే మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించాం..
- పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు, జనవరి 24 (జనంసాక్షి) :** కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు కేసీఆర్ వెంటే నడుస్తామని.. కెసిఆర్ ఆశీర్వాదంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించామని.. నమ్ముకున్న ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎన్నిసార్లైనా కలుస్తామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాదులోని బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సహచర శాసనసభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ కేసీఆర్ గారి ఆశీర్వాదంతో..మినీ ఇండియా గా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గ ప్రజల నమ్మకంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించడం జరిగిందని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం కల్పిద్దామని అధికారం కట్టబెట్టారని.. ఈ నేపథ్యంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం గత ప్రభుత్వంలో మంజూరైన జీవోల అమలు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం జరిగిందే తప్ప.. ఎటువంటి రాజకీయ ఉద్దేశాలు లేవని ఆయన విస్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ సమస్యల పరిష్కారం కోసం ఎన్నిసార్లైనా సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తామని ఈ విషయంలో ఎటువంటి అనుమానాలకు తావు లేదని తెలిపారు. సమస్యలు పరిష్కారం కానీ పక్షంలో పోరాటాలకు సైతం సిద్ధమని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులను కలిశారని అదే విధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం తాము ముఖ్యమంత్రి కలిశామని ఈ అంశంపై రాజకీయ దుష్ప్రచారం చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలిపారు. రాజకీయ వైరుధ్యాలు ఉంటే రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వారిని కలవడం తప్పా అని ప్రశ్నించారు.కాకమ్మ కబుర్లు చెబుతూ అధికార కాంగ్రెస్ పార్టీ కాలం వెళ్లదీస్తే ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంటు నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో తిరిగి కెసిఆర్ ని ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటామని తెలిపారు.సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు మానుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# 2023 క్యూ4లో టాప్ పొజిషన్‌లో మాస్టర్ సర్టిఫైడ్ ఎథికల్ హ్యాకర్లు

- కెఎల్ డీమ్డ్ టు బి వర్సిటీ కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్ విద్యార్థులు





**హైదరాబాద్, జనవరి 24 (జనంసాక్షి) :** కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ కి చెందిన ఇద్దరు బిటెక్ కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విద్యార్థులు 2023 క్యూ4లో ప్రపంచంలోనే టాప్ పొజిషన్‌లను సాధించారు. మహమ్మద్ ఫాతిమా గ్లోబల్ ర్యాంకింగ్స్‌లో 1వ స్థానాన్ని పొందారు. అదే సమయంలో బి. హర్ష సాయి సింగ్ ప్రతిష్టాత్మకమైన 2వ స్థానాన్ని దక్కించుకున్నాడు. ఈ ఇద్దరు విద్యార్థులు సిఈహెచ్ మాస్టర్ విద్యార్థులు. సాంకేతిక నైపుణ్యం, అంకితభావాన్ని వీరు ప్రదర్శించారు. ఈసీ -కౌన్సిల్ నుండి సర్టిఫైడ్ ఎథికల్ హ్యాకర్లు (సిఈహెచ్)గా సర్టిఫికేషన్ పొందారు. కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ కి చెందిన మెంటర్లు, ఫ్యాకల్టీ మార్గదర్శకత్వంలో, ఈ విద్యార్థులు ప్రధాన ఆపరేటింగ్ సిస్టమ్‌లు, డేటాబేస్‌లు, నెట్‌వర్క్‌లలోని లోపాలను విజయవంతంగా వెలికితీశారు. థ్రెట్ వెక్టర్ ఐడెంటిఫికేషన్ , నెట్‌వర్క్ స్కానింగ్, ఓఎస్ గుర్తింపు, దుర్బలత్వ విశ్లేషణ, సిస్టమ్/వెబ్ హ్యాకింగ్, మరిన్నింటిని కలిగి ఉన్న కఠినమైన సవాళ్ల ద్వారా వారి సైబర్ భద్రతా నైపుణ్యాలు గుర్తించబడ్డాయి. వారు నిజమైన కార్పొరేట్ నెట్‌వర్క్‌ను ప్రతిబింబించే 6-గంటల ఛాలెంజ్‌లో అద్భుతంగా రాణించారు. పరిశ్రమలో ఎదుర్కొంటున్న వాస్తవ-ప్రపంచ సవాళ్లను ప్రతిబింబించే 20 క్లిష్టమైన దృశ్యాలను పరిష్కరించారు.

# అధ్యాపకుడికి డాక్టరేట్

**బేల, జనవరి 24 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని కీర్తన డిగ్రీ కళాశాల లో అధ్యాపకుడుగా పని చేస్తున్న గెడం ప్రవీణ్ కు ఉస్మానియా యూనివర్సిటీ హిందీ విభాగం నుండి డాక్టరేట్ లభించింది. ప్రొఫెసర్ మాయదేవి పర్యవేక్షణ లో "ఎక్కీస్ సాదికే హిందీ ఉపన్యాస్ మే ఆదివాసీ జన్ జీవన్"అనే అంశంపై పరిశోధన చేశారు. బేల మండలంలోని కంగార్ పూర్ గ్రామానికి చెందిన గెడం ప్రవీణ్ బాల్యం నుండి ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో పీజీ ఉస్మానియా యూనివర్సిటీ నుండి చేశారు. ఇటీవలే నాగార్జున విశ్వవిద్యాలయం నుండి మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ సాధించిన ఆయన బుధవారం ఉస్మానియా నుండి పిఎహెచ్డీ సాధించారు. ఈ సందర్భంగా కీర్తన డిగ్రీ కాలేజ్ ఛైర్మన్ పవన్ కుమార్ ,ప్రిన్సిపాల్ డా వరప్రసాద్ రావు ప్రవీణ్ ని అభినందించారు.

# జాతీయ స్థాయి అండర్ 14 ఖోఖో పోటీలకు ఎంపిక



**శామీర్ పేట్, జనవరి 24 (జనంసాక్షి) :** బుధవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూముకుంటలో జాతీయ స్థాయి అండర్ 14 ఖో-ఖో పోటీలకు ఎంపికైన జి సాయి 7వ తరగతి విద్యార్థిని స్థానిక వార్డ్ కౌన్సిలర్ బి. రాజు యాదవ్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు . అదేవిధంగా గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి పాఠశాల స్థాయి క్రీడోత్సవాలని కౌన్సిలర్ రాజు యాదవ్ ప్రారంభించి, బహుమతు లకు 5000 రూపాయలు అంద జేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు శ్రీమతి మేరీ, నాగ శారద, అన్నపూర్ణ, వనజ, రజిని తిరుమలేష్ ,వరలక్ష్మి, అమీనా, శ్రీదేవి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్రీమతి శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చుకుని సువర్ణాధ్యాయం లిఖిద్దాం

- ఐదు లక్షలు విరాళంగా అందజేస్తా
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చుకుని సువర్ణాధ్యాయం లిఖిద్దామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు . మహబూబ్ నగర్ పట్టణం లోని ప్రభుత్వ మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో రిపేర్లో జరిగిన లోపాల వలన సీలింగ్ పెచ్చులు ఓడిపడుతున్నాయని సమాచారం అందడంతో బుధవారం ఆయన పాఠశాలను సందర్శించారు . ఒకవేళ విద్యార్థులు ఆసమయంలో తరగతి గదిలో ఉండి ఉంటే పెను ప్రమాదం సంభవించేదని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగుజాగ్రత్త తీసుకోవాలని ఆయన మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ , డిఇఓ రవీందర్ లకు ఎమ్మెల్యే సూచించారు. పాఠశాల విద్యార్థులతో పాటు , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ బాసిత్ , మున్సిపల్ ఇంజనీర్ బస్వరాజ్ , డీఇ బెంజిమెన్ లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ప్రతి తరగతి గదిని క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల తో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వంట గది లేకపోవడం వల్ల



వర్షాకాలంలో ఇబ్బంది జరుగుతుంది అని ఎమ్మెల్యే దృష్టికి రావడం తో వెంటనే షెడ్ తయారీకి ఖర్చు ఎస్టిమేట్ ఇవ్వమని ఇంజనీరింగ్ అధికారులు ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని కోరారు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ , స్కిల్ డెవలప్మెంట్ హబ్లుగా మార్చడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గత సంవత్సరం పదవతరగతి లో వచ్చిన ఫలితాలపై సంతృప్తి లేదని, ఈ సంవత్సరం 100 శాతం ఫలితాలు సాధించేందుకు అవసరమైన స్పెషల్ తరగతులు నిర్వహించాలని , ప్రతి ఒక్క విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎంతోమందికి విద్యా దానం ద్వారా భవిష్యత్తును ప్రసాదించిన ఈ విద్యాలయాన్ని బాగుచేసే బాధ్యత తమదన్నారు . నా వంతుగా ఐదు లక్షల రూపాయల విరాళం అందజేస్తా అని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి ప్రదీప్ కుమార్, మున్సిపల్ ఇంజనీర్స్ బస్వరాజు, , బెంజిమన్, పాఠశాల సిబ్బంది శ్రీనివాసులు, వెంకట్ రెడ్డి, సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ సి జె బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

# భవ్యమందిర నిర్మాణంలో కరసేవకుల పాత్ర కీలకం



**హైదరాబాద్, జనవరి 24 (జనంసాక్షి) :** 500 ఏండ్ల సుదీర్ఘ పోరాటాలతో అయోధ్యలో రామమందిర పునర్నిర్మాణం జరిగిందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. రాముడు జన్మించిన పుణ్యభూమిలో రామమందిరం నిర్మించాలని ప్రపంచంలోని సనాతన ధర్మీయులు ఎన్నో కలలుగన్నారని, ముఖ్యంగా భవ్య మందిర నిర్మాణంలో కరసేవకుల పాత్ర కీలకమని, వారి త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. ఎంతోమంది వారి జీవితాలను త్యజించి, కుటుంబాలను వదులుకొని సుదీర్ఘ పోరాటం చేశారని తెలిపారు. కోట్లాది మంది ప్రజల ఆకాంక్షను నరేంద్ర మోదీ ప్రభుత్వం నెరవేర్చిందని డాక్టర్ కె.లక్ష్మణ్ తెలిపారు. అయితే సనాతన ధర్మాన్ని నాశనం చేయడమే కొన్ని రాజకీయ పార్టీలు పనిగా పెట్టుకున్నాయని మండిపడ్డారు. ధర్మాన్ని నాశనం చేయాలనుకునేవారు.. చివరికి వారే నాశనమవ్వకతప్పదని హెచ్చరించారు. భాగ్యనగర్ శివాజీ సేవా సమితి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ముద్రించిన చత్రపతి శివాజీ సేవా పురస్కార్ పుస్తకాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ ఆవిష్కరించారు.

### కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న పట్ల హర్షం

సామాన్య బీసీ కులంలో పుట్టిన వ్యక్తికి భారతరత్న పురస్కారం దక్కడం గొప్ప విషయమని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. బీహార్ మాజీ సీఎం, జన్ నాయక్ కర్పూరీ ఠాకూర్ శత జయంతి వేడుకలను బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడారు. కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ప్రకటించడం బీసీలకు అత్యంత గౌరవం ఇచ్చినట్లుగా భావిస్తున్నామని చెప్పారు. వెనుకబడిన సామాజిక వర్గాలకు న్యాయం జరిగేలా కర్పూరీ ఠాకూర్ గారు కృషి చేశారని ఆయన కొనియాడారు.

# సహజవనరుల సంరక్షణ కోసం జాతీయ సదస్సు

**ఎల్బీనగర్, జనవరి23, (జనంసాక్షి) :** సామర్థ్య పెంపుదల మరియు అనుభవాలను పంచుకోవడం పై వర్క్ షాప్ నీరు మరియు సహజ వనరుల సంరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్త ల గురించి విషయ పరిజ్ఞాన నిపుణులతో హైదరాబాద్ లోని హొటల్ మారియట్ లో సెహగల్ ఫౌండేషన్, డిసిబి బ్యాంక్, ఎన్ఐఆర్డిపిఆర్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నీటి భద్రతను పెంపొందించే దిశగా వ్యూహాలు గ్రామీణ నీటి వనరుల నిర్వహణ కోసం సాంకేతికత నేతృత్వంలోని పర్యవేక్షణ యంత్రాంగం మరియు సంస్థాగత సామర్థ్యం పెంపుదల అంశాలపై




చర్చించడం జరిగింది. ఉత్తమ గ్రామ పంచాయితీ లు గా రాష్ట్ర, దేశ స్థాయిల్లో అవార్డులను కైవసం చేసుకున్న సర్పంచులు, ఎన్జీఓ ల ప్రతినిధులు పర్యావరణ ప్రేమికులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెహగల్ ఫౌండేషన్ సీఈఓ అంజలి మఖిజా, డిసిబి బ్యాంక్ ప్రజా సంభందాలు మార్కెటింగ్ శాఖాధికారి గౌరవ్ మెహతా, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి తెలంగాణ సెక్రెటరీ సందీప్ కుమార్ సల్తానియా, జాల సత్యనారాయణ సహాయ సంచాలకులు జలమండలి భూగర్భ జల విభాగం, రాజేష్ రంగరాజన్ వాటర్ ఎయిడ్ స్టేట్ ప్రోగ్రాం డైరెక్టర్, లలిత్ మోహన్ శర్మ, సలాహుద్దీన్, రామచంద్రుడు, రామకృష్ణ, గిరిధర్, జయటిచౌరే, కవితా జీవన్, జీ మీనాక్షీ, స్వరూపరాణి, రమేష్, షకీల్ అహ్మద్ వివిధ స్వచ్ఛంద సంస్థ ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 'బేటీ బచాబో.. బేటీ పడావో'ను మరింత ముందుకు తీసుకెళ్లాలి

- జాతీయ బాలికల దినోత్సవంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 22 (జనంసాక్షి) :** బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా మరింత ముందుకు తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందని బాలికల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. బుధవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమాధికారి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్లో 14వ జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమన్ని ప్రారంభించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. బాలికలకు ఉండే హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకారం వంటి అంశాలపై అవగాహనా కలిగిస్తూ దేశంలో బాలికలను ముందుకు నడిపించేందుకు బాలికల సంఖ్యను పెంచేందుకు, వారికి తగిన రక్షణ, ఆరోగ్యకర వాతావరణం కల్పించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలో వివరించారు. "భేటీ బచావో భేటీ పడావో " అనే పథకంతో దేశ వ్యాప్తంగా బాలికల రక్షణ, చదువు దిశగా ప్రయత్నిస్తుందన్నారు. బాలికల సంక్షేమం కోసం జరుగుతున్న కార్యక్రమాలను మరింత ముందుకి తీసుకెళ్తుందని తెలిపారు. అనంతరము బాలికలు సమాజానికి మణిహారం, బాలికలకు రక్షణ కల్పిద్దాం వారి బంగారు భవితకు పునాది వేదం స్వేచ్ఛా యుతమైన వాతావరణం మరియు పోషకాహారం అందించి వారి అభివృద్ధికి తోడ్పడుదాం బాలికలను బ్రతకనిద్దాం, చదవనిద్ధం 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేద్దాం మన వంతు సహాయం అందించి బంగారు తెలంగాణకు



బాటలు వేద్దామని అదనపు కలెక్టర్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ కమిటీ ఛైర్ పర్సన్ రాజారెడ్డి, కమిటి సభ్యులు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రఘునాథ్ స్వామి, జిల్లా విద్యాశాఖ అధికారులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు, రాచకొండ, సైబరాబాద్ షీ - టీమ్ అధికారులు, ఎన్జీవో, మహిళా శిశు సంక్షేమ శాఖ తరపున సీడీపీవోలు, సూపర్వైజర్లు, మహిళా సాధికారత బృంద సభ్యులు, ఐసీపీఎల్, ఐసీడీఎస్ చైల్డ్ లైన్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. బాలికల దినోత్సవం వారోత్సవాలలో వివిధ పాఠశాలలు, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ లో నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

# పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం



**అల్వాల్, జనవరి 24 (జనంసాక్షి) :** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ అన్నారు. ఏఐసిసి కమిటీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ఆదేశాలనుసారం మల్కాజ్గిరి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మల్కాజ్గిరి నియోజకవర్గంలోని అల్వాల్ పంజాబ్ కమ్యూనిటీ హాల్లో కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీల సమావేశం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు అశోక్ రెడ్డి అధ్యక్షతన వహించగా ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ హాజరై మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంచడం శుభ పరిణామం అందుకే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లోపే మిగతా గ్యారెంటీ పథకాలను అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంతోష్ రెడ్డి, సంజీవ్ కుమార్, కొండల్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, నాగేశ్వరరావు, సూర్య కిరణ్, రాజసింహారెడ్డి, ఉదయ్, వెంకటేష్, కృష్ణ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 11, 12 తేదీల్లో ఖమ్మంలో

# టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు

- టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్



**వరంగల్ ప్రతినిధి, జనవరి 24 (జనం సాక్షి) :** ఫిబ్రవరి 11, 12 తేదీల్లో ఖమ్మంలో జరిగే టీపీటీఎఫ్ రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభల గోడ పత్రిక ను టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర ఆవిష్కరించారు. బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠాశాల సుబెదారిలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథి గా హాజరైన రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ పాల్గొని ప్రసంగించారు. 1944 లో ఏర్పడిన ఎపిటిఎఫ్ ఏడు దశాబ్దాలుగా విద్యారంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంస్థపరంగా విద్యా వ్యాప్తికి ఐక్యవేదిక ద్వారా ఎన్నో ఉద్యమాలు నిర్వహించిం దన్నారు. అందరికి సమాన విద్య అందాలని ఎజెండగా పనిచేసింది అని అన్నారు. కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని దానికి నిరాశ మిగిలింది అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ దర్శిని,సంపాదకులు వి.అజయ్ బాబు,పూర్వ రాష్ట్ర కార్యదర్శి బెల్లం కొండ రమేష్,పూర్వ ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు బైరి స్వామి మాట్లాడుతూ అంతరాలు లేని విద్య ప్రజలకు ప్రధాన అంశంగా ఉచిత విద్య కామన్ స్కూల్ విద్యా విధానం శాస్త్రీయ విద్య కొరకు ఖమ్మం లో జరిగే విద్య వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు విద్యార్థులు.. విద్యను కాంక్షించే వారందరూ పాల్గొనాలని అసమాన సమాజంలో సమాన విద్య, సాధ్యసాధ్యాలు, అంతరాలలేని విద్య, ప్రజలకు ప్రభుత్వ బాధ్యత, ఫాసిజం బుద్ధి జీవుల పాత్ర , మహిళా స్థితిగతులు కర్తవ్యాలు లాంటి అంశాల మీద ప్రొఫెసర్ బుర్ర రమేష్, ఏ.నరసింహారెడ్డి, ప్రొఫెసర్ కాశీం, వేణుగోపాల్, ప్రసాద్ లాంటి విద్యా మేధావులతో ప్రసంగాలతో ఉపాధ్యాయులు విద్యాభిమానులు సమాజంలో మార్పును కాంక్షించే సందేశాలుంటాయన్నారు.. ఖమ్మంలో జరిగే విద్య వైజ్ఞానిక మహాసభల కు ఉపాధ్యాయులు విద్యాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు,పూజారి మనోజ్,ఉపాధ్యక్షులు జె.స్వామి, కార్యదర్శులు మల్లయ్య, బందు ప్రసాద్,ఈదుల వీరాస్వామి,ఉమ్మడి జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి ఉత్కూరి అశోక్, బిమళ్ల సారయ్య, సురేష్ గుప్త, ఛక్రు నాయక్,. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలను పాటిద్దాం

- విలువైన ప్రాణాలను కాపాడుకుందాం
- రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరం భాగస్వాములం అవుదాం
- జిల్లా ఎస్పీ రితిరాజ్





**గద్వాల నడిగడ్డ, జనవరి 24 (జనంసాక్షి) :** వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని,రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ రితి రాజ్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల పై రాష్ట్ర డిజిపి మంగళవారము విడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేయడం జరిగిందని వారి ఆదేశాల జిల్లా లో రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల ఈ నెల 15 నుండి ఫిబ్రవరి 14 వరకు జిల్లాల ప్రజలకు అవగహన కార్యక్రమం లు చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లా లో గత సంవత్సరం లో జరిగిన రోడ్డు ప్రమాదాలలో 100మంది చనిపోగా 148 మంది గాయపడ్డారని , మనం చేసే చిన్న చిన్న తప్పిదాల వాళ్ల విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలలో భాగంగా నేడు , రేపు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించిన వారిని అభినందిస్తూ ఈ నెల 26 నుండి రోడ్డు భద్రతా నియమాలను పాటించకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ దరించకపోవడం, మొబైల్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయటం, మైనర్ డ్రైవింగ్ చేయడం, ఓవర్ స్పీడ్, రాస్ డ్రైవింగ్ చేసే వారికి వారికి జరిమానాలు విధించడం తో పాటు జరిమానాలు చెల్లించేవిధంగా పోలీస్ అధికారులు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

## హెల్మెట్, షీట్ బెల్ట్ ధరించిన వారికీ పూలతో అభినందనలు

జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగ పోలీస్ స్టేషన్ల అధికారులు తమ పరిధి లోని రోడ్ల పై వెళ్లే వాహనదారులు వారి భద్రతా కోసం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ హెల్మెట్, షీట్ బెల్ట్ ధరించిన వాహన దారులకు పుష్పాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వాహన దారుడు ఇంటి నుండి బయటకు వెళ్ళేటప్పుడు తప్పని సరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, బయటకు వెళ్ళిన తన కోసం కుటుంబ సభ్యులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటరన్న విషయాన్ని వాహన దారులు గుర్తించాలని, అనుకొని ప్రమాదాల వల్ల కుటుంబాలు ఇంటి పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని, వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని అందులో హెల్మెట్, షీట్ బెల్ట్ తప్పని సరి ధరించాలని , అతి వేగం, ర్యాస్ డ్రైవింగ్, మద్యం త్రాగి డ్రైవింగ్ చేయటం, మొబైల్స్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయటం వంటివి చేయవద్దని పోలీస్ అధికారులు వాహనదారులకు సూచించారు.

# మేడారం ట్రస్ట్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి

- తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి వంక నరేష్



**ఏటూరు నాగారం, జనవరి 24(జనంసాక్షి) :** ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతర ఐన శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం జాతర ఫిబ్రవరి మాసం సమీపిస్తున్నప్పటికి వరకు కూడా పాలక మండలి మేడారం ట్రస్ట్ బోర్డుని ఏర్పాటు చేయలేదు. కావున త్వరితగతిన మేడారం పాలక మండలిని ఏర్పాటు చేయడమే కాకుండా అందులో ప్రతి మండలంలోని ఆదివాసీలను ట్రస్ట్ బోర్డు మెంబర్ గా నియమించాలి. గత ప్రభుత్వాలు ట్రస్ట్ బోర్డు సభ్యులగా గిరిజనేతరులను నియమించడం జరిగింది. వారికి ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాల మీద అవగాహన లేదు కాబట్టి ఆదివాసీలకే మాత్రమే ఈ ట్రస్ట్ బోర్డులో సభ్యులు గా అవకాశం ఇవ్వాలని, బెల్లం, కొబ్బరికాయలు, లిక్కర్ యొక్క టెండర్స్ ని కూడా ఆదివాసులకే ఇవ్వాలని తుడుం దెబ్బ మండల పార్టీ అధ్యక్షుడు ములుగు జిల్లా ప్రభాకర్ కార్యదర్శి వంక నరేష్ డిమాండ్ చేశారు.

# ఉత్తమ సింగరేణియన్‌గా జీఎం(కో ఆర్డినేషన్) ఎం.సురేష్

- అత్యుత్తమ సేవలకు లభించిన గుర్తింపు
- సన్మానించనున్న ఛైర్మన్,ఎండీ ఎన్.బలరామ్

(ప్రత్యేక ప్రతినిధి - జనం సాక్షి)

సింగరేణి వ్యాప్తంగా అత్యుత్తమంగా సేవలు అందించే అధికారులకు లభించే అత్యున్నత పురస్కారమైన "ఉత్తమ సింగరేణియన్ అవార్డు" ఈ ఏడాది జనరల్ మేనేజర్(కో ఆర్డినేషన్ మరియు చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్) ఎం.సురేష్ ను వరించింది. ప్రతీ ఏడాది రిపబ్లిక్ డే సందర్భంగా ఏరియా నుంచి ఒక్కో అధికారిని ఉత్తమ అధికారి గా.. అలాగే అన్ని ఏరియాల్లో కలిపి అత్యుత్తమ అధికారుల్లో ఒకరిని ఉత్తమ సింగరేణియన్ గా ఎంపిక చేసి సన్మానించుకోవడం జరుగుతుంది. ఈ ఏడాది ఈ ప్రతిష్టాత్మక పురస్కారానికి ఎం.సురేష్ పేరును అవార్డుల ఎంపిక కమిటీ సిఫార్సు చేసింది. గత 36 సంవత్సరాలుగా ఆయన కంపెనీకి అందించిన విశిష్ట సేవలను, సమర్థ నాయకత్వ పటిమను గుర్తించి ఉత్తమ సింగరేణియన్గా ఎంపిక చేయడం విశేషం. 1987 సంవత్సరంలో మైనింగ్ గ్రాడ్యుయేట్ ట్రైనీగా సింగరేణి సంస్థలో చేరిన ఆయన తన 36 సంవత్సరాల సర్వీసులో 34 సంవత్సరాలు కూడా బొగ్గు గనుల్లోని ఉత్పత్తి విభాగాలలో పనిచేయడం విశేషం. ప్రస్తుత ములుగు జిల్లా జంగాలపల్లి లో జన్మించిన ఆయన అంచెలంచెలుగా ఎదుగుతూ.. జనరల్ మేనేజర్(కో ఆర్డినేషన్) స్థాయికి చేరుకున్నారు. అలాగే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ గా, సింగరేణి సేవా సమితి వైస్ ప్రెసిడెంట్ గానూ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ గా ఆయన పని చేసిన ఇల్లందు, రామగుండం 2, శ్రీరాంపూర్ ఏరియాలలో నూటికి నూరు శాతం పైగా లక్ష్యాలు సాధించారు. రక్షణకు అధిక ప్రాధాన్యతనిచ్చి పనిచేసిన నేపథ్యంలో కేకే 5 గని మేనేజర్ గా, కోయగూడెం ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ గా ఆయన భారత రాష్ట్రపతి గారి చేతుల మీదుగా రెండుసార్లు నేషనల్ సేఫ్టీ అవార్డు అందుకున్నారు. అలాగే అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా ఏరియా స్థాయిలో గత ఏడాది ఆగస్టు 15 సందర్భంగా సీఎండీ చేతుల మీదుగా ఉత్తమ అధికారి గానూ అవార్డును అందుకున్నారు.






# గరీబోళ్లకు అండగా ఉప్పల

- పేదింటి అమ్మాయిల పెళ్లికి పుస్తె,మెట్టెలు విరాళంగా అందజేత

**హైదరాబాద్, జనవరి 24 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని వనస్థలిపురానికి చెందిన జి.వాసు - కృష్ణవేణి ల కూతురు, కులం:నిరు పేద ఆర్యవైశ్య కుటుంబం అమ్మాయి జి.ఝాన్సీ వివాహం కోసం హైదరాబాద్ నాగోల్‌లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంప్ కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా వారికి, ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఉప్పల శ్రీనివాస్ గుప్త, ఆయన సతీమణి ఉప్పల ఫౌండేషన్ కో చైర్ పర్సన్ ఉప్పల స్వప్న చేతుల మీదుగా పుస్తె మెట్టెలు, చీర, గాజులు విరాళంగా అందజేశారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయాధికారి

**కౌటాల, జనవరి 24 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు, దుకాణ యాజమానులు బిల్లులతోపాటు, స్టాక్ రిజిస్టర్ లలో నమోదు చేసుకోవాలని సూచించారు, ప్రతి దుకాణంలో ధరల పట్టికలను సూచించాలని తెలిపారు, రైతులకు ఎరువులను అధిక ధరలకు విక్రయించవద్దని సూచించారు, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు, ఈ కార్యక్రమంలో, మండల వ్యవసాయ అధికారి రాజేష్, ఏఈఓ గణ శ్యామ్, అంజన్న పాల్గొన్నారు



# ఉదారత చాటుకున్న యువజన కాంగ్రెస్ నాయకులు రూపేష్ రెడ్డి



**బేల, జనవరి 24 (జనం సాక్షి) :** కండరాల క్షీణత వ్యాధితో కాళ్లు చేతులు వంకరై ఎనిమిదేళ్లుగా మంచానికి పరిమితమైన బాలుడికి యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి చేయూత అందించారు.బేల మండలలోని దుబ్బగూడ (ఏం ) గ్రామానికి చెందిన కోడప బీంరావ్ యశోద దంపతుల పెద్ద కుమారుడు రాజేష్ దయనీయస్థితిపై ఆయన బుధవారం స్పందించాడు. బాలుడి పరిస్థితి పై ఆరాతీశారు.నెల రోజులకు సరిపడా రూ.7 వేల విలువైన కిరాణా సామాన్లు సొంత డబ్బులతో కొనుగోలు చేసి అందజేశారు.బాలుడికి సదరం సర్టిఫికెట్ ఇప్పించడంతో పాటు మెరుగైన వైద్య చికిత్సలు అందించేలా ఐటిడిఏ అధికారులతో మాట్లాడి వైద్యం చేయించేలా చూస్తామన్నారు.తమ ప్రభుత్వం హాయంలో ఇల్లు మంజూరుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమలో నాయకులు గాన్ శ్యామ్, ఎంపీటీసీ అరుణ్, విపిన్,బోక్రే శంకర్,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించాలి

- జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల కరపత్రం ఆవిష్కరించిన కలెక్టర్ గౌతమ్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 24 (జనంసాక్షి) :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించినట్లయితే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్లో జిల్లా ట్రాన్స్పోర్టు అధికారి కిషన్ తో కలిసి జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల2024 కు సంబంధించిన కరపత్రాన్ని, బ్యానర్, లను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ.. ఈనెల 15వ తేదీ నుంచి ఫిబ్రవరి 14వ తేదీ వరకు ఈ మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మోటారు వాహనాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, రహదారి ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయని ప్రస్తుత వేగవంతమైన, పోటీతత్వంలోని మానవతప్పిదాల వల్ల, అతివేగంగా వాహనాలను నడపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని కలెక్టర్ గౌతమ్ వివరించారు. ప్రతినిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిని నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు విచ్ఛిన్నం కావడంతో పాటు ఎంతో మంది క్షతగాత్రులు కావడం ఎంతో బాధాకరమని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. దీంతో పాటు రహదారి ప్రమాదాలతో వారిపై ఆధారపడిన కుటుంబాలు సైతం అనాథలవుతున్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి జాగ్రత్తగా వాహనాలు నడపాలని కలెక్టర్ సూచించారు. అలాగే అతివేగం ప్రమాదకరమని మద్యం సేవించి, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, హెల్మెట్ తప్పకుండా పెట్టుకోవాలని డ్రైవింగ్ లైసెన్సులు లేని వారు వాహనాలు నడపరాదని కలెక్టర్ గౌతమ్ వివరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలని కలెక్టర్ గౌతమ్ ఆకాంక్షించారు.

# ఇచ్చిన గ్యారంటీ హామీలు నెరవేర్చాలి

- హామీలు నెరవేర్చకపోతే ప్రజల పక్షాన పోరాడుతాం
- వెంటనే రైతు బంధు రూ.15 వేలు, రూ.2 లక్షల రుణమాఫీ అందించాలి
- మహిళలకు ప్రతి నెల రూ. 2500 లు చెల్లించాలి
- బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి



**భీంగల్ ప్రతినిధి, జనవరి 24 (జనంసాక్షి) :** భీంగల్ మండలంలోని జాగిర్యాలలో హెల్త్ సబ్ సెంటర్ రూ. 20 లక్షలతో, రూప్లా తండా గ్రామ పంచాయతీ భవనం రూ.20 లక్షలతో, దేవన్ పల్లి జీపి రూ.20 లక్షలతో, లింగపూర్ జీపీ రూ. 20 లక్షలతో, పల్లికొండ హెల్త్ సబ్ సెంటర్ రూ. 12 లక్షలతో, పిప్రి హెల్త్ సబ్ సెంటర్ రూ. 20 లక్షలతో, బడా భీంగల్ లో బస్ షెల్టర్ రూ. 3 లక్షలతో నిర్మించిన భవనాలను బుధవారం ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ప్రారంభించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి గ్యారంటీనీ గ్యారంటీగా వెంటనే అమలు చేయాలని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసుకుని పూర్తి చేసుకున్న గ్రామ పంచాయతీ, హెల్త్ సబ్ సెంటర్లను ప్రారంభించుకున్నాము. హెల్త్ సబ్ సెంటర్ లలో ఒక ఎంబిబిఎస్ డాక్టర్ ను ఏర్పాటు చేయాలని అప్పటి ప్రభుత్వానికి విన్నవించాము. అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ అంగీకరించారు. ఈ ప్రభుత్వం వెంటనే సబ్ సెంటర్ లలో వైద్యులను నియమించాలి. సబ్ సెంటర్లలో మందులు కూడా అందుబాటులో ఉంచాలి. దీనివల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యవసర వైద్యసేవలు అందుబాటులో ఉంటాయి అని ఎమ్మెల్యే అన్నారు. కొత్త ప్రభుత్వం ఎన్నో ఆశలు పెట్టింది. హామీలను నెరవేర్చాలి. రైతు బంధు అందరికీ ఇవ్వాలి. ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని చెప్పారు. అలాగే రూ. 2లక్షల ఋణమాఫీ హామీ ఇచ్చారు. వెంటనే రైతు బంధు ఇచ్చి,రుణమాఫీ చేయాలి. కరెంటు బిల్లు కట్టవద్దని ఎన్నికల్లో చెప్పారు. కానీ ఇంటింటికీ వెళ్లి బిల్లులు కొడుతున్నారు. అధికారంలోకి రాగానే కరెంట్ ఉచితంగా ఇస్తామని చెప్పిన మాట నిలబెట్టుకోవాలి. అలాగే మహిళలకు ప్రతి నెల ఇస్తామని హామీ ఇచ్చిన రూ. 2500 గ్యారంటీ హామీ తక్షణమే మొదలు పెట్టాలి. గ్యాస్ సిలెండర్ రూ.500 లకు ఇస్తామని చెప్పినప్పటికీ ఇంకా పాత ధరలోనే ప్రజలు కొనుగోలు చేయాల్సి వస్తుంది. ఆరు గ్యారంటీ లు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుర్తు చేస్తున్నాను. అమలు చేయకపోతే ప్రజల పక్షాన ఆందోళన చేయాల్సి వస్తుంది. ప్రజాప్రతినిధులుగా రాజకీయాల్లో ఉండడం అంటే ప్రజల కోసం పనిచేయడమే.ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన నేను బాధ్యత గల ప్రజాప్రతి నిధిగా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఎలాంటి ఆందోళనకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి,జెడ్పిటిసి మండల పార్టీ అధ్యక్షులు,సర్పంచ్ లు ఎంపిటిసి లు,మండల నాయకులు,కార్యకర్తలు, డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేష్ ,అధికారులు పాల్గొన్నారు.

# కందుల కోనుగోళ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్..

**బేల, జనవరి 24 (జనం సాక్షి) :** మండల కేంద్రము లోని మార్కెట్ యార్డులో బుధవారం ఎమ్మెల్యే పాయల్ శంకర్ కందుల కోనుగోళ్లు ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కందులను కోనుగోలు చేస్తున్నాయని అన్నారు.మార్కెట్లో కందుల ధరలు అధికంగా ఉండటంతో దళారుల చేతుల్లో రైతులు మోసపోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలతో కోనుగోలను ప్రారంభించిందని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇంద్రశేఖర్ , మార్కెట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పేటలో పుట్టగొడుగుల్లా ఇటుక బట్టీలు



- నిబంధనలకు తిలోదకాలు
- అనుమతులు లేకుండా భట్టీలు
- ఈ బట్టిలకు అన్నీ సౌకర్యాలు ఉచితాలే
- ప్రమాదాల బారిన ప్రజలు
- అధికారులకు మామూళ్లు
- చూసి చూడనట్లు వైనం
- కోట్లకు పదగెత్తిన యజమానులు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ పరిసర ప్రాంతాల్లో ఇటుక భట్టిలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. ఒక ఇటుక బట్టి ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వ శాఖలు పది శాఖల అనుమతులు తప్పనసరి.కానీ నారాయణపేట లో మాత్రం ఎలాంటి అనుమతులు లేకుండా దాదాపు 25నుండి30కి పైగా ఇటుక బట్టిలు యదేచ్చగా కొనసాగుతున్నాయి. వాస్తవానికి బట్టి ఏర్పాటు చేయాలంటే యజమాని అభ్యంతరం లేదన్న ధృవీకరణ, రెవిన్యూ శాఖ,లేబర్ శాఖ,మైనింగ్ శాఖ,విద్యుత్ శాఖ,రవాణా శాఖ,ఇరిగేషన్ శాఖ, అటవీశాఖ, పంచాయితీ,లేదా మున్సిపాలిటీ శాఖల అనుమతులు తప్పని సరిగా వుండాలి.కానీ ఇటుక బట్టి యజమానులు మాత్రం ఇవి ఏమి పాటించకుండా అన్ని శాఖల అధికారులను మచ్చిక చేసుకుని నెలవారీ మామూళ్లు అందిస్తూ ఇటుకల వ్యాపారం సాగిస్తూ కోట్లకు పదగెత్తారు.అయితే ప్రధానంగా మైనింగ్ శాఖ అనుమతి లేనిదే యదేచ్చగా మట్టి తరలించడం, ఉచితంగా కరెంటు వాడుకుంటూ వ్యాపారం సాగిస్తున్నారు. అంతే కాకుండా కూలీలను బయటి రాష్ట్రాల నుంచి గంపగుత్తగా మాట్లాడుకుని లేబర్ యాక్ట్ ప్రకారం కూలి ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే బాల కార్మికుల చేత సైతం వెట్టి చాకిరీ చేయిస్తున్నట్లు తెలిసింది. కాగ కూలి చేస్తున్న కూలీలకు ఎలాంటి సదుపాయాలు కల్పించక పోవడంతో బట్టిల వద్ద రాత్రి పూట ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన వారికి నామమాత్రంగా పరిహారం చెల్లించి అధికారులను మేనేజ్ చేసి కేసులు కాకుండా మాయం చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని తెలిసింది. అలాగే ప్రధాన రహదారుల పక్కనే బట్టీలు ఏర్పాటు చేయడంతో కాలుష్యం పెరిగిపోతోంది.దాంతో ప్రజలు ఉబ్బసం వ్యాధుల బారిన పడుతూ ఇబ్బందులకు గురవుతున్నారు.కొందరు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి.అలాగే రోడ్డు పక్కన బట్టీల వల్ల వాహనదారుల కళ్ళల్లో పొగ దూలి వెళ్లడంతో అనేక రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి.అయినా అధికారులు ఎవరు స్పందించక పోవడం గమనార్హం.అయితే ఇటుక బట్టి యజమానులు అన్ని శాఖల అధికారులు,రాజకీయ నాయకులు,ప్రజాప్రతినిధులను లోబారుచు కోవడం వల్లే ఎవరు స్పందించడం లేదని ప్రజలు బాహాటంగా ఆరోపిస్తున్నారు.కానీ ఇప్పుడు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి,జిల్లా కలెక్టర్ శ్రీహర్ష స్పందించి ఇటుక బట్టి ల వల్ల ఇబ్బందులకు గురి అవుతున్న ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతున్నారు.



## స్కిల్ డెవలప్మెంట్ కళాశాల అప్ గ్రేడ్ చేసుకొందాం

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
స్కిల్ డెవలప్మెంట్ కళాశాలను అప్ గ్రేడ్ చేసుకుందామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ వోకేషనల్ (గర్ల్స్) కళాశాలలో కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఈ కళాశాలలో అండర్ గ్రాడ్యుయేట్‌గా అప్ గ్రేడ్ చేసుకుందామని, విద్యార్థులకు అవసరమైన మేర స్కల్ డెవలప్మెంట్ కోసం సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఆయన విద్యార్థులచే ఏర్పాటు చేసిన ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సుకు సంబంధించిన డిజైన్‌లను వీక్షించారు. వాటిని తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అయోషా మస్రత్ ఖానం, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన బాలికలకు కలెక్టర్ ప్రశంసా

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, సబ్ నేషనల్ ఛాంపియన్ షిప్, సబ్ జూనియర్ నేషనల్ స్థాయిలో ప్రతిభ చాటిన నారాయణపేట ధన్వాడ, మరికల్ కు చెందిన బాలికలను నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం అభినందించారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సీడీ పివో కార్యాలయంలో ఏ ర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇటీవల జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ నేషనల్ కబడ్డీ పోటీలో ప్రతిభ చాటిన అక్షయ, నెట్ బాల్ పోటీలో ప్రతిభ చాటిన కావ్య, రెజ్లింగ్ లో ప్రతిభ చాటిన నాగలక్ష్మి ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శాలువాతో సన్మానించి ప్రశ ంసా పత్రాన్ని అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూచదువుతో పాటు క్రీడల్లోనూ జిల్లాకు చెందిన బాలికలు ప్రతిభ చాటడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులోనూ ఇలాగే అన్ని రంగాల్లో రాణించి జన్మ నిచ్చిన తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని బాలికలకు సూచించారు.ఈ కార్యక్రమంలో డి డబ్ల్యూఓ వేణుగోపాల్, కో ఆర్డినేటర్ నర్సింహులు, డివైఎస్ఓ వెంకటేష్, వ్యాయామ ఉపాధ్యా యులు చెన్నారం వెంకటప్ప, స్వప్న, కోచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అనీమియా ముక్త్ తెలంగాణగా రూపొందాలి



- విద్యార్థుల్లో అనీమియా నివారనే ప్రధాన ధ్యేయం
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

సంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 24 (జనం సాక్షి)
సంగారెడ్డి జిల్లాలో అనీమియా ముక్త్ తెలంగాణగా కార్యక్రమాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. ఏ ఒక్క విద్యార్థి రక్తహీనతతో బాధపడకూడదనీ, తెలంగాణను అనీమియా ముక్త్ తెలంగాణగా రూపొందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు. బుధవారం పుల్కల్ మండలం, శివ్వంపేట స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "అనీమియా ముక్త్ తెలంగాణ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పిల్లలకు రక్తహీనత ఉండకూడదన్న ఉద్దేశంతో రాష్ట్రస్థాయిలో అనీమియా ముక్త్ తెలంగాణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాల వరకు ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆరోగ్యంగా ఉండడానికి రక్తహీనత నిర్మూలించాలని ఈ కార్యక్రమం పెట్టామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చే నెల రోజులు ప్రతిరోజు 100 నుంచి 300 మంది విద్యార్థులకు టెస్టులు చేయడం జరుగుతుందని, రక్తహీనతతో బాధపడే విద్యార్థులను గుర్తించి, వారికి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. హిమోగ్లోబిన్ లెవెల్స్ పెరగడానికి తీసుకునే ఆహారంలో ఐరన్ లోపం లేకుండా ఉండాలని, పౌష్టికాహారం తీసుకోవాలని విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమం కింద జిల్లాలోని విద్యార్థులందరికీ టెస్టులు చేయడం జరుగుతుందన్నారు. రక్తహీనత లేని ఆరోగ్య సమాజం ఏర్పడాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటే దేశం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. పాఠశాలలోని పలువురు విద్యార్థులకు డాక్టర్లు పరీక్షించి హిమోగ్లోబిన్ శాతాన్ని చెక్ చేయడాన్ని మంత్రి స్వయంగా దగ్గరుండి పరిశీలించారు. నిర్ణీత శాతం కన్న హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్న విద్యార్థులకు ఐరన్ టాబ్లెట్స్ ఇచ్చారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్. వి. కర్ణన్ మాట్లాడుతూ అనీమియా విముక్త్ తెలంగాణ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమమని, మనిషికి రక్తం ఎంత ముఖ్యమో, రక్తానికి హిమోగ్లో బిన్ అంతే ముఖ్యమని అన్నారు. రక్తహీనత నివారణపై అవగాహన కల్పించాలన్నారు. రక్తహీనత గల పిల్లలు మంచి ఐరన్ కలిగిన ఆహారం తీసుకోవాలని, మందులు కూడా వాడాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ జిల్లాలో రక్తహీనత సమస్య లేకుండా నివారిద్దామని అన్నారు. రక్తహీనతతో బాధపడే బాలికలకు పెద్దయ్యాక గర్భసమయంలోనూ ఇబ్బందులు ఏర్పడతాయని, ఎవరు కూడా రక్తహీనతతో బాధపడకుండా కావలసిన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గాయత్రీ దేవి, డాక్టర్లు, ఆందోల్ ఆర్డిఓ, పోలీస్ అధికారులు, ఎంపీడీవో, తహసిల్దార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్, జాతీయ రహదారులకు సంబంధించిన భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్**

**నాగర్ కర్నూల్‌బ్యూరో, జనవరి 24(జనం సాక్షి):**
ఇరిగేషన్, జాతీయ రహదారులకు సంబంధించిన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ ఆదేశించారు. బుధవారం ఉదయం ఐడిఓసి. కాన్ఫరెన్స్ హాల్లో ఇరిగేషన్, రెవెన్యూ, జాతీయ రహదారి ఇంజనీర్లు, అధికారులతో భూసేకరణ, ఇరిగేషన్ పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించారు. ఎస్.ఎల్.బి.సి, పాలమూరు రంగారెడ్డి, ఉమామహేశ్వర రిజర్వాయర్, దిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, జాతీయ రహదారి పనులకు సంబంధించి, భూసేకరణ కారణంగా నిలిచిపోయిన పనులు, పునరావాస కేంద్రాల పురోభివృద్ధి, ఇతరత్రా సమస్యల పై చర్చించి పలు సూచనలు చేశారు. పబ్లికేషన్స్, అడ్మిన్ కు సంబంధించిన బడ్జెట్ ఈ.ఎన్.సి. నుండి విడుదల చేయించాలని ఇరిగేషన్ అధికారులను సూచించారు. అచ్చంపేట నియోజకవర్గానికి సంబంధించి ప్యాకేజ్ 29 కింద అవసరమైన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ప్యాకేజ్ 30కి సంబంధించి డి.పి.ఆర్ ప్రకారం అమోదిత అలైన్మెంట్ ప్రకారం



పనులు కొనసాగించాలని సూచించారు. మార్కండేయ రిజర్వాయర్‌పై సమీక్షిస్తూ భూసేకరణ పనులు పి.ఎన్. స్టేజ్ లో ఉన్నవాటిని అవార్డ్ స్టేజ్‌కి తీసుకురావాలని రెవెన్యూ అధికారులు ఆదేశించారు. డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు సంబంధించి నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న ముంపు బాధితుల కొరకు వారికి దగ్గరనే ఉన్న నల్గొండ జిల్లాలో పునరావాసం కల్పించేందుకు స్థలం కేటాయిస్తే ముంపు బాధితులతో మాట్లాడి తరలించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయంలో నల్గొండ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని నల్గొండ జిల్లాకు సంబంధిన ఈ. ఈ ఇరిగేషన్ ను సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో కల్వకుర్తి నుండి నంద్యాలకు వెళ్లే జాతీయ రహదారి జిల్లాలో 79.3 కిలోమీటర్లు మేరకు సాగనున్న రహదారి విస్తీర్ణ పనులకు 110 హెక్టార్ల భూసేకరణ కావలసి ఉండగా ఇప్పటివరకు 60 హెక్టార్ల భూ సేకరణ అవార్డు కాగా, ఇంకా కావలసిన 50 హెక్టార్ల భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేసి అందించాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాకు మంజూరైన జాతీయ రహదారి వివిధ ప్రాజెక్టుల భూ సేకరణ ఇతరత్రా పనుల విషయంలో ఎప్పటికప్పుడు రెవిన్యూ, ఇరిగేషన్, జాతీయ రహదారి శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతారామారావు, పాలమూరు రంగారెడ్డి ఎస్సి సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి నాగర్ కర్నూల్ ఆర్డి.ఓ రామ్ రెడ్డి, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, అచ్చంపేట ఆర్డి.ఓ గోపిరామ్, కొల్లాపూర్ ఆర్డిఓ నాగరాజ్, ఇరిగేషన్ ఈఈలు మురళి, సంజీవరావు, జాతీయ రహదారి ఈ.ఈ కల్వకుర్తి రాజేందర్, డి పి ఆర్ ఓ సీతారాం, వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టుల ఏఈలు, డిఈలు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ పార్లమెంట్ సీటును గొల్ల కురుమలకే కేటాయించాలి



**జిల్లా కురుమ సంఘం తీర్మానం**

**సంగారెడ్డి టౌన్ జనం సాక్షి:**
మెదక్ పార్లమెంట్ సీటును గొల్ల కురుమలకే కేటాయించాలని గొల్ల కురుమ నాయకులు తీర్మానం చేశారు. జిల్లా ఆ కుర్మా సంఘం అధ్యక్షులు బూరుగడ్డ నాగేష్ అధ్యక్షతన సంగారెడ్డి బైపాస్ రోడ్ లోని తెలంగాణా ఫోర్త్ క్లాస్ భవన్‌లో సమావేశం బుధవారం నిర్వహిం చారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు బూరుగడ్డ నాగేష్ అధ్యక్షత వహించారు. మొదటగా జిల్లా కురుమ సంఘం అధ్యక్షులుగా పనిచేసి ఇటీవల మరణించిన అంబారి రాములు చిత్రపటానికి సంఘ సభ్యులు పూల మాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బూరుగడ్డ నాగేష్ మాట్లాడుతు అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని పార్టీలు కురుమలకు సీట్లు ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ ఓకే సీటును ఇచ్చిందని రాష్ట్రము లో 50 లక్షల జనాభా కలిగిన గొల్ల కురుమలకు ప్రాతినిధ్యం జనాభా ప్రకారం ఇవ్వాలని అన్నారు. అన్ని పార్టీలు మెదక్ లోక్ సభ స్థానాన్ని గొల్ల కురుమలకు కేటాయించాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ పేట మున్సిపల్ చైర్మన్ మల్లన్న మాట్లాడుతూ టిఆర్ఎస్ తరఫున మెదక్ ఎంపీ సీటు దరఖాస్తు చేసుకున్న తెలంగాణా ఉద్యమకారుడు బీసీ నేత బీరయ్య యాదవ్ కు బీఆర్ఎస్ టికెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. విజ్ఞప్తి చేశారు కురుమ సంఘం బీరయ్య యాదవ్ కు మద్దతుగా ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో టీచర్ కురుమ సంఘం నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు గారి కృష్ణయ్య కురుమలకు అన్ని పార్టీలు 2 ఎంపీ సీట్లు ఇవ్వాలని కోరారు. బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణా ఉద్యమ కారుడు బీరయ్య యాదవ్ మాట్లాడుతూ బీసీల కోసం జీవితాంతం పోరాడిన కర్పూరి ఠాకూర్‌కు (నాయి బ్రాహ్మణ) కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వడాన్ని స్వాగతించారు. తాను తెలంగాణా ఉద్యమం ఎన్నో త్యాగాలు చేశానని అందుకు తనకు మెదక్ పార్లమెంట్ సీటును కేటాయించాలని బీఆర్ఎస్ అధిష్ఠానంను కోరినట్లు.. జిల్లా కురుమ సంఘం తనకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా కురుమ సంఘం నాయకులు అనంతయ్య, దశరథ్, ఉత్తర్ పల్లి మానయ్య, మిట్టప్ప బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పోచారం, రాములు జిల్లా గొర్రెల కాపారుల సంఘం డైరెక్టర్స్ డాకూరి భూమయ్య పెద్దగొల్ల నాగేష్, శంకర్ యాదవ్, గోకుల్ కృష్ణ కాలువ గడ్డ మల్లయ్య కొండాపూర్ ఉప సర్పంచ్ రవి నరేష్ తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థికి ప్రశంసా పత్రాన్ని అందజేసిన అడిషనల్ కలెక్టర్

**వనపర్తి బ్యూరో జనవరి 24 (జనంసాక్షి)**
51వ రాజ్య స్తార్య బాల్ వైజ్ఞానిక ప్రదర్శనకి రాష్ట్రస్థాయిలో ఎంపిక అయిన మదర్స్ లాప్ హై స్కూల్ కు చెందిన విద్యార్థి మహమ్మద్ ఇమదుద్దీన్ కు వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మదర్స్ లాప్ హై స్కూల్ ప్రిన్సిపల్ అబ్దుల్ ముఖీన్. గైడ్ టీచర్ ఫిర్దౌస్ హుస్సేన్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మదర్స్ లాప్ హై స్కూల్ ప్రిన్సిపల్ అబ్దుల్ ముఖీన్ మాట్లాడుతూ "సైన్స్ ఫెయిర్" లలో విద్యార్థులు చురుకుగా పాల్గొనడం ద్వారా వారికి భవిష్యత్తు సైంటిస్టులు కావాలనే ఆలోచన ధోరణి వారిలో కలుగుతుంది అని విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు నైతిక విలువలతో కూడిన అత్యుత్తమ విద్యను అందించడమే తమ ధ్యేయం అని అన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
కోస్గి మద్దూర్ మండలాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. బుధవారం డిఆర్డిఓ ఈ ఈ పిఆర్ ఎంపీడీవో ఎంపీవో ఏ ఈ పిఆర్ లతో అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పథకాల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. కోస్గి మద్దూరు మండలాలలో పర్యటించి నివేదిక సమర్పించాలన్నారు



## మైనార్టీ విద్యార్థినుల కోసం విద్యతో పటు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)



మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థినిల కోసం విద్యతోపాటు, ఉపాధి అవకా శాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని మహబూబ్ నగర్ శాసనస భ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం అయన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని భగీరథ కాలనీ సమీ పంలో ఉన్న జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న అల్పసంఖ్యాక వర్గాల బాలికల రెసిడెన్షియల్ పాఠశాల మరియు వృత్తి విద్యా కళాశాలలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ టీ ఇఎంఆర్ఐఎస్ కార్యదర్శి ఆయోషా మస్రత్ ఖానంతో కలిసి కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ ల్యాబ్‌ను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ విద్య, శిక్షణా కేంద్రంగా మహబూబ్‌నగర్ ను తయరు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. మహబూబ్ నగర్‌లో ఉన్న మైనారిటీ బాలికలు ఖచ్చితంగ ఈ అవకాశన్నీ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక్కడ శిక్షణ తీసుకొనిపై చదువులలో, గ్రాడ్యుయేషన్, లా కోర్స్ పొంధవ చ్చున్నారు. మహబూబ్ నగర్‌లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు రావాలని దానికి తగిన ప్రణాళికను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్చిస్తామన్నారు. ఈ సందర్భంగా ( టీఎంఆర్ఐఎస్) కార్యదర్శి ఆయోషా మశ్రత్ ఖానం మట్లాడుతూ ప్యాషన్ డిజైనింగ్‌లో ప్రతి అమ్మాయి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రవీంద్రనాథ్, తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధికారులు, కళాశాల లెక్చరర్లు , పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
25 జనవరి 2024

## సెక్యూరిటీ సిబ్బందికి క్రమశిక్షణ కీలకం

### జి.యం జాన్ ఆనంద్ వెల్లడి

**ఇల్లందు జనవరి 24 (జనం సాక్షి)**

భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ఎల్లందు సింగరేణి ఏరియాలో జి ఎం పర్యటిస్తూ సెక్యూరిటీ విభాగంలో క్రమశిక్షణ చాలా కీలకమని అందుకు అనుగుణంగా అందరూ బాధ్యతగా పనిచేయాలని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ తెలిపారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక 24 ఏరియాలోని రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో నిర్వహిస్తున్నటువంటి సెక్యూరిటీ సిబ్బంది మొబలైజేషన్ పరేడ్ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెక్యూరిటీ విభాగంలో పనిచేసే ప్రతి ఒక్కరూ మానసికంగా శారీరకంగా ధృతం కలిగి ఉన్నప్పుడే బాధ్యతాయుతమైన విధులను క్రమశిక్షణతో నిర్వర్తించగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్)జి.వి.మోహన్ రావు, ఏరియా సివిల్ అధికారి రవి కుమార్, సెక్యూరిటీ అంజిరెడ్డి, జూనియర్ ఇన్స్పెక్టర్ అక్బర్ అలీ సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో బెల్ట్ షాపులు మూసివేస్తేనే నిధులు తెస్తా

- పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే
- సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా తరగతి గదులు ప్రారంభం
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**మునుగోడు జనవరి24(జనం సాక్షి):**

మునుగోడు నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్వీకారం చుట్టారు. మునుగోడు మండలం కొంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ సహకారంతో నూతనంగా నిర్మించిన మూడు అదనపు తరగతి గదుల భవనాన్ని ప్రారంభించిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి కోమటిరెడ్డి లక్ష్మీరాజ్ గోపాల్ రెడ్డిమునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిఅదేవిధంగా నూతనంగా నిర్మించిన తరగతి గదుల భవనంతో పాటు మరో మూడు తరగతి గదులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఈపాఠశాలకు వచ్చిచూస్తే తరగతి గదులు కూలే స్థితిలో ఉన్నాయి. ఆరోజుల్లో రెండు కోట్ల రూపాయల వ్యయంతో వీటిని నిర్మించాలనే ఆలోచన వచ్చింది.కానీ ప్రభుత్వ అను మతులు రావని స్థానికులు చెప్పడంతో సొంతంగా 30 లక్షల రూపాయలతో సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా తరగతి గదులు నిర్మాణం చేపట్టి ఈరోజు ప్రారం భించుకోవడం జరిగిందన్నారు. ఈపాఠశాలలో ఉన్న పెండింగ్ సమస్యలన్నీ విడుదలవారీగా పరిష్కరిస్తా రాబోయే రోజుల్లో ఈపాఠశాలలో 400 మంది విద్యా ర్థులు ఉండేలా చూడాలని ఉపాధ్యాయులకు గ్రామ స్తులకు సూచించారు. పాఠశాలకు మౌలిక సదుపా యాలు కల్పించే బాధ్యత నాది విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యత మీదే అన్నారు.అనంతరం ఊకోండి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ నిర్వహించారు. గ్రామాలకు ఏ అభివృద్ధి కావాలన్నా రావాలన్నా బెల్టు షాపులు మూసివేయాల్సిందేనని కరాకండిగా చెప్పారు. వెంటనే స్పందించి ఊకొండి గ్రామస్తులు మహిళలతో బెల్ట్ షాపులుమూసివేయాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మండలంలోనిప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ సమస్యలను డాక్టర్ల ఎమ్మెల్యేకు తెలుపగా హాస్పటల్‌కు కావలసిన మౌలిక సదుపాయాలుకల్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నారబోయిన రవిముదిరాజ్, డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, కొంపెల్లి సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, సంబంధిత అధికారులు, మాజీ సర్పంచులు ఎంపిటిసిలు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్‌పై పల్లె సుద్దుల కళాజాత

**అశ్వారావుపేట, జనవరి 24(జనం సాక్షి)**

అశ్వరావుపేట పట్టణంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఎస్ కంట్రోల్ సొసైటీ సహకారంతో పోలూరి రాము జానపద కళాబృందం వారు హెచ్ఐవి ఎయిడ్స్ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పైన కాండమ్ ఉపయోగాలు ఆర్ట్ మందుల ప్రాధాన్యత రక్తదాన ప్రాముఖ్యత సుఖ వ్యాధుల గురించి మొదలగుడిన అంశాల పైన కళారూపాల ద్వారా వివరించారు. ఇంకా పూర్తి సమాచారం తెలుసుకొనుటకు1097 టోల్ ఫ్రీ నెంబర్‌కి ఫోన్ చేసినట్లయితే పూర్తి సమాచారాన్ని తెలియజేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట డాక్టర్ విజయకుమార్, కౌన్సిలర్ జోసెఫ్, ఎల్ టి సుధీర్, లింకు వర్కర్ స్వప్న, కళాకారులు పోలూరి రాము, ఆరేంపుల సతీష్, గుడిపాటి పుల్లారావు, కొచ్చేల గురవయ్య, లలిత తదితర కళాకారులు పాల్గొన్నారు.

## పామాయిల్ రైతుకు గిట్టుబాటు ధరకై

# కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం

### మంత్రి తుమ్మల



**దమ్మపేట జనవరి 24 (జనం సాక్షి):**

దమ్మపేట మండలం అల్లిపల్లి గ్రామంలో బుధవారం ఆంధ్ర పామాయిల్ రైతులు తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావును కలిశారు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష వైఖరి నిర్ణయాల వల్ల పామాయిల్ రైతాంగానికి అపార నష్టం వస్తుందని రైతులు మంత్రి వద్ద వాపోయారు. ప్రస్తుతం ఉన్న 12వేల చిల్లర ధర గిట్టుబాటు కావడం లేదని లేబర్ కాస్ట్ , ఫెర్టిలైజర్స్ కాస్ట్ అన్ని పెరిగిపోవడంతో పామాయిల్ రైతులు నష్టాల్లోకి కూరుకుపోతున్నారని,కనీసం 18 వేలకు మద్దతు ధర అయితే రైతులకు గిట్టుబాటు అవుతుందన్నారు. ఒక ఆంధ్ర తెలంగాణ రాష్ట్రమే కేంద్రంపై మద్దతు ధర కోసం పోరాడితే సరిపోదని కర్ణాటక ప్రభుత్వాన్ని కూడా కలుపుకొని సమిష్టిగా కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి మద్దతు ధర ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని రైతులు తుమ్మలను కోరారు. తుమ్మల మాట్లాడుతూ ఇప్పటికే ఆ దిశగా తనవంతు ప్రయత్నాలు చేస్తున్నాను అని,గతంలో తెలంగాణ ఫార్మలనే కేంద్ర ప్రభుత్వం అనుసరించటం వల్ల పామాయిల్ రైతులు కొంత లాభాలు పొందారు అని అయితే ప్రస్తుతం కేంద్రం ప్రభుత్వం తీసుకుంటున్న అనుచిత నిర్ణయాలతో పామాయిల్ పంటను కొనసాగించే పరిస్థితులు లేవన్నారు. ఇంపోర్ట్ టాక్స్ తగ్గింపు వల్ల ధరలు తగ్గి రైతులకు నష్టం వస్తుంది. ఆయిల్ ఎక్స్ ట్రాక్షన్ రేట్ ఓ.ఈ.అర్ ఫార్ములా ప్రకారం రైతులకు ధరలు చెల్లించాలి అని తెలంగాణా, ఆంధ్రా, కర్ణాటక రైతులకు ఉమ్మడిగా కేంద్రం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి రైతుకు గిట్టుబాటు ధర ఇచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఏ రాష్ట్రంలో ఉన్నా పామాయిల్ రైతుల కోసం పోరాడతా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర రైతు సంఘం అధ్యక్షుడు వీర రాఘవరావు, నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఆలపాటి రామచంద్ర ప్రసాద్, ఎర్ర వసంతం, ఎర్రగొర్ల రాధాకృష్ణ, కాంగ్రెస్ నాయుకులు, పామాయిల్ రైతులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ప్రశంసా పత్రం అందుకున్న సాయిల నర్సి

**దమ్మపేట జనవరి 24 (జనం సాక్షి):**

గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ తరఫున విస్తృత ప్రచారం చేసిన దమ్మపేట మండల యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిల నరసింహారావు(నర్సి)ను హైదరాబాదులోని గాంధీభవన్లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీప్ దాస్ మున్షీ అభినందనలు తెలుపుతూ, ప్రశంసా పత్రమును అందజేశారు. కాంగ్రెస్ పార్టీ తరఫున విస్తృత ప్రచారం చేసిన విభాగంలో రాష్ట్రస్థాయిలో ఖమ్మం జిల్లాకు మొదటి స్థానం దక్కగా, దమ్మపేట మండలం మందలపల్లికి చెందిన సాయిల్ నర్సికి కూడా ఇంటింటి ప్రచారంలో అద్భుతమైన ప్రదర్శన చూపి, తనదైన శైలిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి, రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానంలో నిలిచారు. అద్భుత ప్రదర్శన చూపిన కారణంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరపున నర్సికు ప్రశంసాపత్రమును అందజేశారు. తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి కూడా నర్సిని అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ క్రమంలో సాయిల నరసింహారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయానికి ఎల్లవేళలా కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ గెలుపే ప్రజా గెలుపు అని ప్రజలు తీర్పునిచ్చారని, రానున్న ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థుల గెలుపుకై నిరంతరం పోరాడుతూ విజయం సాధిస్తామని వ్యక్తం చేశారు.తనకు ఈ గౌరవం దక్కటం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సాయిల నర్సి వెంటా రొయ్యల కుమార్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మణుగూరు డిగ్రీ కళాశాల అడ్మిషన్ల (దోస్త్-24) బ్రోచర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్

**మణుగూరు,జనవరి 24 (జనం సాక్షి):**

మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2024 దోస్త్ అడ్మిషన్ బ్రోచర్‌ను సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించాలని అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్‌కు తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాణ్యమైన విద్యా బోధన అందించే అంశాన్ని విద్యార్థులకు తెలియజేసే విధంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని దానికి అనుగుణంగా కళాశాల సిబ్బంది కృషి చేయాలని అన్నారు . కళాశాలకు అవసరమైన సౌకర్యాల విషయంలో తనను ఎల్లప్పుడూ సంప్రదించవచ్చని తెలిపారు. మారుమూల ప్రాంత ప్రజల సేవ కోసం దృఢ సంకల్పంతో పనిచేయాలని దానికి అనుగుణమైన ప్రణాళికలు కళాశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందించే కోర్సుల వివరాలను, అడ్మిషన్ల విధానాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకుని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్, దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ సల్లా రమేష్ బాబు, అధ్యాపకులు డాక్టర్ మహమ్మద్ కరీం, డాక్టర్ పి .భాస్కరరావు, కళాశాల సిబ్బంది ఎండి దిలావర్ హుస్సేన్, ఎన్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీఓ నెం.55ను తక్షణమే రద్దు చేయాలి

- యూనివర్సిటీలలోని భూముల జోలికొస్తే ఊరుకోం
- నూతన హైకోర్టు నిర్మాణానికి ఇతర ప్రభుత్వ భూములు కేటాయించాలి.
- బి.వీరభద్రం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి




**అశ్వారావుపేట, జనవరి 24( జనం సాక్షి)**

స్థానిక అశ్వారావుపేట మండల కేంద్రంలోని వ్యవసాయ కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులతో జీవో నెంబర్ 55 ను తక్షణమే రద్దు చేయాలని గేటు వరకు ర్యాలీ నిర్వహించి బయట బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా,రాజేంద్రనగర్ లోని వ్యవసాయ,హార్టికల్చర్ యూనివర్సిటీలలో 100 ఎకరాల భూమిని నూతన హైకోర్టు నిర్మాణానికి కేటాయిస్తూ విడుదల చేసిన జీవో నెంబర్ 55ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ, హార్టికల్చర్ యూనివర్సిటీలలోని భూములను హైకోర్టు నిర్మాణానికి కేటాయించడం ద్వారా యూనివర్సిటీలో జీవవైవిధ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని, అక్కడి అనేక అంతరించే పక్షి జాతులు, జంతు జాతులు, మొక్కలు ఉన్నాయనీ ఆయా జీవాజాలం మనుగడ భవిష్యత్తులో ప్రశ్నార్థకం కానుందని అన్నారు. వ్యవసాయ యూనివర్సిటీలో పశుసంవర్ధక, ఉద్యాన, వ్యవసాయ, పట్టు పరిశ్రమ రంగాలలో పరిశోధనలు జరుగుతున్నాయనీ, బయోడైవర్సిటీ ప్లాంట్ కొనసాగుతుందనీ, అటువంటి భూమిని ఇతర కట్టడాలకు కేటాయించడం దుర్మార్గమైన చర్య అన్నారు. వ్యవసాయ కళాశాల భూములను ప్రభుత్వం లాగేసుకుంటే భవిష్యత్తులో వ్యవసాయ, హార్టికల్చర్ విద్యార్థులు పరిశోధనలు ఎక్కడ చేయాలని ప్రశ్నించారు. హైదరాబాద్ చుట్టుపక్కల వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లో ఉన్నాయని వాటిని లాక్కొని హైకోర్టు నిర్మాణం చేపట్టాలని కోరారు. హైకోర్టు నిర్మాణానికి ప్రత్యామ్నాయంగా ఇతర ప్రభుత్వ భూములు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మంద నాగకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిహెచ్ రామ్ చరణ్ , అగ్రికల్చర్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అలుపెరుగని కార్మికులు..ఆర్టీసీ వాహన చోదకులు

### సురక్ష బస్టాండ్ ఆవరణలో ఘనంగా డ్రైవర్స్ డే

### ఆర్టీసీ డ్రైవర్‌ను సన్మానించిన సిఐ రమాకాంత్

**మణుగూరు, జనవరి 24 (జనం సాక్షి):**

అలుపెరగని బాటసారి ఆర్టీసీ రథసారథులు ఒకచోట నుంచి మరో చోటుకి సురక్షితంగా చేరవేయడంలో ప్రత్యేకతను చాటుకుంటారని మణుగూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ అన్నారు. బుధవారం మణుగూరు పట్టణంలో డ్రైవర్స్ డే సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై మణుగూరు సురక్ష బస్ స్టాండ్‌లో ఆర్టీసీ డ్రైవర్‌ను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మేడారం నేపథ్యంలో డ్రైవర్లు.. నిర్లక్ష్యంగా వ్యవవరించకుండా జాగ్రత్తలు పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. డ్రైవర్ వాహనం నడిపేటప్పుడు చరవాణి వాడకం నియంత్రించటం వల్ల రోడ్డు మరణాలు నియంత్రించవచ్చు. దూరప్రాంతాలకు వెళ్లి డ్రైవర్లకు ఆయా స్టేషన్లో విశ్రాంతి గదులు ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు జరగకుండా ఉంటాయని అన్నారు. దేశంలో ఎక్కువ శాతం ప్రమాదాలు డ్రైవర్ అలసిపోవడం వల్ల నిద్ర లేకపోవడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతాయన్నారు. డ్రైవర్ల ఆరోగ్యంతో పాటు రవాణా భద్రత విషయంలో ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమం కల్పించాలన్నారు వారు చేసే వృత్తిని దైవంగా భావించి వారికి వారి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఆర్టిసి డ్రైవర్లు కండక్టర్లు ఇతర డ్రైవర్లు పాల్గొన్నారు.



## వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చిన సిఐ రమాకాంత్..

**హెల్మెట్ ధరించండి సురక్షితంగా గమ్యస్థానానికి చేరండి**

**నెంబర్ ప్లేట్ సరిగా లేకపోయినా, విరిగిన వాహనాలు సీజ్**

**ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**

**మణుగూరు, జనవరి 24 (జనంసాక్షి):**

మణుగూరు పట్టణంలో పట్టుబడ్డ వాహనదారులకు సీఐ రమాకాంత్ కౌన్సిలింగ్ ఇచ్చారు. బుధవారం నెంబర్ ప్లేట్ లేని వాహనాలను వాహన కాగితాలు లేని వాహన చోదకులను పట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మణుగూరు పట్టణంలోని వాహనదారులు తమ వాహనాలకి నెంబర్ ప్లేట్ విరిగిన సరిగా లేకపోయినా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన, వాహనానికి సంబంధించిన పత్రాలు సరిగా లేకపోయినా, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా ఎదురుగా రావడం, రోడ్డు క్రాస్ చేసేటప్పుడు ఎలాంటి సిగ్నల్స్ ఇవ్వకుండా ఇష్టానుసారంగా నడుపుతూ తోటి వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రమాకాంత్, ఎస్సై శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పోడుకు హక్కులిచ్చిందే కాంగ్రెస్



- పథకాల అమలులో పట్టువిడేది లేదు
- అభివృద్ధికి కలిసి పని చేద్దాం
- గ్రామీణ రోడ్ల అభివృద్ధికి ప్రణాళిక - వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

**కారేపల్లి, జనవరి 24 (జనం సాక్షి) :**

పోడు సాగు చేస్తున్న గిరిజనులకు హక్కు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆయాంలో పోడుకు హక్కు కల్పించటం జరిగిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ తెలిపారు. బుధవారం కారేపల్లి మండలం అప్పాయిగూడెం రైతు వేదికలో కళ్యాణలక్ష్మి, షాధీముబారక్ లబ్ధిదారులు 41మందికి రూ.41.05 లక్షల విలువైన చెక్‌లను అందజేశారు. ఈసందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పోడు కారేపల్లి, కొణిజర్ల ఏన్కూర్ మండలాలలో తీవ్రంగా ఉందని హక్కులున్న పోడులో స్వంతగా బోరు, కరెంట్ ఇచ్చుకునే పరిస్థితిలేదన్నారు. దీనిపై అధికారులతో తీవ్రంగానే చర్చిస్తున్నట్లు తెలిపారు. 10 ఏండ్ల క్రితం రూ.17500 మిగులు బడ్జెట్‌తో తెలంగాణ అవతరిస్తే నేడు కేసీఆర్ కుటుంబం రూ. రూ.7లక్షల కోట్లతో ప్రభుత్వంను అప్పగించిందని ఎద్దేవా చేశారు. బడ్జెట్‌కు లోటు ఉన్నా హామీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాల అమలులో పట్టువీడేది లేదన్నారు. ఇప్పటి ఒక హామి అమలు చేశామని మిగతా అమలుకు కార్యచరణలో భాగంగా దరఖాస్తులు స్వీకరించి ఆన్‌లైన్ చేయటం జరిగిందన్నారు. ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వమని, అధికారులు, ప్రతిపక్షం ప్రజల ఆకాంక్షను తీర్చటానికి కలిసి కృషి చేద్దామన్నారు.

### గ్రామీణ రోడ్ల అభివృద్ధికి ప్రణాళిక

కారేపల్లి మండలంలో గ్రామీణ రోడ్ల అభివృద్ధి ప్రణాళిక తయారు చేయాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అధికారులకు సూచించారు. అప్పాయిగూడెం రైతు వేదికలో జరిగిన కళ్యాణలక్ష్మి చెక్‌ల పంపిణికి వస్తున్న ఎమ్మెల్యేకు అప్పాయిగూడెం, గుట్టకిందిగుంపు గ్రామస్తులు పూలజల్లుతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా లింక్ రోడ్డు సమస్యను ఎమ్మెల్యేకు వివరించటంతో స్పందించిన ఆయన ఐటీడీఏ అధికారులతో మాట్లాడారు. మండలంలో అన్ని లింక్ రోడ్లను బీటీ రోడ్లుగా మార్పుకు కృషి చేస్తానన్నారు. అప్పాయిగూడెంలో నిరుపయోగంగా ఉన్న పోస్టు మెట్రిక్ హాస్టల్‌ను కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)గా ఉపయోగించుకోవటానికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతలకిషోర్, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సర్పంచ్ అజ్మీర అరుణ, ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి తిరుపతిరావు, మండల కోఆప్షన్ ఎండీ.హనీఫ్, ఎంపీడీవో చంద్రశేఖర్, సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై పుష్పాల రామారావు, సొసైటీ డైరక్టర్ బానోత్ హీరాలాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, జిల్లానాయకులు ఇమ్మడి తిరుపతిరావు, ఎస్సీసెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్, మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లానాయక్, బానోత్ పద్మావతి, నాయకులు బానోత్ రాంమ్మూర్తి, గుగులోత్ భీముడు, సపావట్ నాగులు, నూనావత్ సాయికిరణ్, గుగులోత్ హర్షానాయక్, తాజుద్దీన్, లావుడ్యా వీర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి తుమ్మలను కలిసిన వనమా గాంధీ

**అన్నపురెడ్డిపల్లి, జనవరి 24, జనంసాక్షి:**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వనమా గాంధీ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తుమ్మల స్వగ్రామమైన గండుగులపల్లిలో మంత్రిని కలుసుకొని అన్నపురెడ్డి పల్లి మండలంలో నెలకొన్న పలు సమస్యల మీద మాట్లాడారు. కాగా మండల సమస్యలపై మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు భూక్య చెన్నారావు, కల్లోజు నర్సింహారావు, ఇళ్ళ శ్రీనివాసరావు, ఇనుగంటి ప్రసాద్, మారగాని రవి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులపై నిఘా..
# అమెజాన్‌కు భారీ జరిమానా




**పారిస్ (జనం సాక్షి):**
ఈ-కామర్స్ సంస్థ అమెజాన్‌కి ఫ్రాన్స్ డేటా ప్రొటెక్షన్ ఏజెన్సీ సీఎన్ఐఎల్ భారీ జరిమానా విధించింది. ఉద్యోగుల పనితీరుపై మితిమీరిన నిఘా ఉంచినందున 32 మిలియన్ యూరోలు (సుమారు రూ.280 కోట్లు) చెల్లించాలని ఆదేశించింది. యూరోపియన్ యూనియన్ జనరల్ డేటా ప్రొటెక్షన్ రెగ్యులేషన్ ప్రకారం ఉద్యోగుల వ్యక్తిగత డేటా సేకరణ, వినియోగంపై వారి అనుమతి తప్పనిసరి. నిబంధనలకు విరుద్ధంగా అమెజాన్ డేటాను సేకరించినట్లు సీఎన్ఐఎల్ ఆరోపించింది. దీనిపై ఉద్యోగుల నుంచి అందిన ఫిర్యాదు ఆధారంగా విచారణ జరిపి జరిమానా విధించినట్లు తెలిపింది. వినియోగదారులు ఆర్డర్ చేసే ఉత్పత్తుల వివరాలను నమోదు చేసే స్కానింగ్ యంత్రాల ద్వారా నిఘా ఉంచినట్లు తెలిపింది. పది నిమిషాల కంటే ఎక్కువ సమయం అవి పనిచేయకుంటే.. యాజమాన్యానికి అలర్ట్ మెసేజ్ పంపుతాయని, వాటి ఆధారంగా ఉద్యోగి పనితీరుని విశ్లేషిస్తున్నట్లు వెల్లడించింది. దాంతోపాటు పని ప్రదేశంలో ఉద్యోగులు ఎంతసేపు ఉంటున్నారనే సమాచారం సేకరిస్తున్నట్లు తెలిపింది. ఈ తరహా నిఘా వల్ల సిబ్బంది తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని వెల్లడించింది. కాగా, దీనిపై అమెజాన్ తన చర్యలను సమర్థించుకుంది. వినియోగదారులకు మెరుగైన సర్వీసులను అందించేందుకు, ప్రొడక్ట్‌ను డెలివరీ చేసే ముందు సిబ్బంది పూర్తిస్థాయిలో తనిఖీ చేస్తున్నారా? లేదా? అని తెలుసుకునేందుకు ఇలాంటి వ్యవస్థ తప్పనిసరిగా ఉండాలని సంస్థ అధికార ప్రతినిధి తెలిపారు. ఉద్యోగులపై నిఘా కోసం ఈ డేటా ఉపయోగిస్తున్నారనే ఆరోపణలను తోసిపుచ్చారు. సీఎన్ఐఎల్ జరిమానాపై అప్పీల్ చేస్తామన్నారు. ఫ్రాన్స్‌లో అమెజాన్‌కు 8 అతిపెద్ద పంపిణీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో సుమారు 20 వేల మంది పనిచేస్తున్నారు.

## సరోగసీ చట్టం-2021' పనితీరు ఎలా ఉంది..

**దిల్లీ జనం సాక్షి:**
సరోగసీ చట్టం-2021 అమలులోకి వచ్చినప్పటి నుంచి సరోగసీ పొందిన వారి సంఖ్య గురించి నివేదిక అందించాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కోరింది. దేశంలో విట్రో ఫెర్టిలైజేషన్ క్లినిక్‌లను నియంత్రించడానికి, వాణిజ్య సరోగసీని నిషేధించడానికి 2021లో సరోగసీ నియంత్రణ, అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ(ఐఆర్‌టీ) నియంత్రణ చట్టాలను కేంద్రం అమలులోకి తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఈ చట్టాల అమలు, ఇప్పటివరకు విజయవంతంగా సరోగసీ పొందిన జంటలు, ఒంటరి, అవివాహిత మహిళల వివరాలపై నివేదిక అందించాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించింది.

## అమ్మకానికి 'అమెజాన్' పుట్టినిల్లు..!

ఆన్‌లైన్‌లో ఓ చిన్న పుస్తక విక్రయ వేదికగా ప్రారంభమైన అమెజాన్.. ప్రపంచ దిగ్గజ సంస్థల్లో ఒకటిగా ఎదిగిన విషయం తెలిసిందే. అలాంటి 'అమెజాన్' పుట్టినిల్లు ప్రస్తుతం అమ్మకానికి సిద్ధంగా ఉంది. 1540 అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆ ఇంటిని 2001లో పునర్నిర్మించారు. ప్రస్తుతం దాని ధర 2.28 మిలియన్ డాలర్లుగా పేర్కొన్నట్లు సమాచారం. 1994లో జెఫ్ బెజోస్, ఆయన మాజీ భార్య మెకంజీ స్కాట్‌లు కలిసి అమెరికాలోని సియాటెల్‌లో ఓ చిన్న ఇంటిని అద్దెకు తీసుకున్నారు. మూడు బెడ్‌రూమ్‌లున్న ఆ ఇంటినే కార్యాలయంగా మార్చుకొని ఆన్‌లైన్‌లో పుస్తకాలను విక్రయించడం మొదలుపెట్టారు. ఓ కంప్యూటర్, ఒక డెస్కు, చిన్న ఆఫీసుకు అవసరమైన సామగ్రి మాత్రమే ఉండేవి. ఆ ఇంటికి బెజోస్ నెలకు 890 డాలర్లు అద్దె చెల్లించేవారట.



### మూడేళ్లలో రూ.కోటి కోట్లకు

అమెజాన్ మొదట్లో కేవలం పుస్తకాలను మాత్రమే విక్రయించేది. అనంతరం కొన్నేళ్లలోనే ప్రపంచవ్యాప్తంగా తన మార్కెట్‌ను సొంతం చేసుకొని పలు రంగాల్లో దూసుకెళ్తోంది. దిగ్గజ సంస్థల్లో ఒకటైన అమెజాన్.. ప్రస్తుత మార్కెట్ విలువ 1.6 ట్రిలియన్ డాలర్లుగా అంచనా. ప్రపంచంలోనే ఐదో అత్యంత విలువైన కంపెనీగా నిలిచింది.

# రూ.8.50 లక్షల కోట్ల సంపద ఆవిరి

**71,000 పాయింట్ల దిగువకు సెన్సెక్స్‌హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ షేర్లు డీలా**

మదుపర్ల అమ్మకాలు పోటెత్తడంతో మంగళవారం సూచీలు కకావికలమయ్యాయి. పశ్చిమాసియా, ఎర్ర సముద్రంలో ఉద్రిక్తతలు పెరగడంతో, సూచీలో అధిక వెయిటేజీ ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బీఐ వంటి దిగ్గజ షేర్లు డీలాపడ్డాయి. కార్పొరేట్ కంపెనీల డిసెంబరు త్రైమాసిక ఫలితాలు నిరాశపరచడమూ తోడైంది. ఫలితంగా సెన్సెక్స్ కీలకమైన 71,000 పాయింట్లు, నిఫ్టీ 21,500 పాయింట్ల స్థాయులను కోల్పోయాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి 9 పైసలు తగ్గి 83.16 వద్ద ముగిసింది. బ్యారెల్ ముడిచమురు 0.40% నష్టంతో 79.74 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ముగియగా, ఐరోపా సూచీలు నష్టాల్లో ట్రేడయ్యాయి. సూచీల నష్టాల నేపథ్యంలో మదుపర్ల సంపదగా పరిగణించే, బీఎస్ఈలోని నమోదిత సంస్థల మొత్తం మార్కెట్ విలువ మంగళవారం ఒక్కరోజే రూ.8.50 లక్షల కోట్లు తగ్గి రూ.365.97 లక్షల కోట్లకు పరిమితమైంది. సెన్సెక్స్ ఉదయం 71,868.20 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్న సూచీ.. ఒకదశలో 70,234.55 పాయింట్ల వద్ద కనిష్ఠానికి పడింది. చివరకు 1053.10 పాయింట్ల నష్టంతో 70,370.55 వద్ద ముగిసింది. నిఫ్టీ 333 పాయింట్లు కోల్పోయి 21,238.80 దగ్గర స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 21,192.60-21,750.25 పాయింట్ల మధ్య కదలాడింది. జీ షేరు విలవిల: సోనీతో విలీన ఒప్పందం రద్దు కావడంతో జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేరు విలువ భారీగా పతనమైంది. ఇంట్రాడేలో 34% కుప్పకూలిన షేరు రూ.152.50 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరకు 32.73% నష్టంతో రూ.155.90 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.7,285 కోట్లు తగ్గి రూ.14,974.50 కోట్లకు చేరింది. త్రైమాసిక లాభం 32% పెరగడంతో సిప్లా షేరు 7.35% పరుగులు తీసి రూ.1,409.05 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 షేర్లలో 24 కుదేలయ్యాయి. ఇండస్‌ఇండ్ బ్యాంక్ 5.87%, ఎస్‌బీఐ 4.19%, హెచ్‌యూఎల్ 3.81%, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 3.45%, బజాజ్ ఫైనాన్స్ 3.16%, యాక్సిస్ బ్యాంక్ 2.84%, టాటా స్టీల్ 2.84%, ఏషియన్ పెయింట్స్ 2.62%, ఎల్ అండ్ టీ 2.36%, టాటా మోటార్స్ 2.27%, జేఎస్‌డబ్ల్యూ



స్టీల్ 2.18%, రిలయన్స్ 2.11% క్షీణించాయి. సన్‌ఫార్మా 4.05%, భారతీ ఎయిర్‌టెల్ 3.22%, ఐసీఐసీఐ బ్యాంక్ 2.10% లాభపడ్డాయి. రంగాల వారీ సూచీల్లో స్థిరాస్తి 5.46%, సేవలు 4.06%, లోహ 3.97%, చమురు-గ్యాస్ 3.96%, ఇంధన 3.70% నీరసపడ్డాయి. ఆరోగ్య సంరక్షణ ఒక్కటే మెరిసింది. బీఎస్ఈలో 3049 షేర్లు నష్టాల్లో ముగియగా, 886 స్క్రిప్‌లు లాభపడ్డాయి. 132 షేర్లలో ఎటువంటి మార్పు లేదు. మెడిఅసిస్ట్ షేరు ట్రేడింగ్ స్టాక్ మార్కెట్లో మెరుగ్గా ప్రారంభమైంది. ఇష్యూ ధర రూ.418తో పోలిస్తే షేరు 11.24% లాభంతో రూ.465 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో రూ.473.80 వద్ద గరిష్ఠాన్ని తాకి.. చివరకు 0.16% నష్టంతో రూ.464.25 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.3,196.79 కోట్లుగా నమోదైంది. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో 'గణనీయ' ఆర్డర్లు దక్కించుకున్నట్లు ఎల్ అండ్ టీ తెలిపింది. కంపెనీ రూ.1000- 2500 కోట్ల ఆర్డర్లను గణనీయమైనవిగా పరిగణిస్తుంది. టీసీఎస్‌తో భాగస్వామ్యాన్ని ముగిస్తున్నట్లు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రకటించింది. ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షల్లో 'సాంకేతిక లోపాలు' తలెత్తడమే ఇందుకు కారణమని వెల్లడించింది. యూనివర్సిటీ ప్రవేశ పరీక్షల కాంట్రాక్టును గత ఏడాదిలో టీసీఎస్ దక్కించుకోగా.. కంపెనీ విభాగం టీసీఎస్ ఐయాన్ వీటిని నిర్వహిస్తోంది. 2015 వేలంలో కొనుగోలు చేసిన స్పెక్ట్రమ్‌కు సంబంధించిన బకాయిల నిమిత్తం రూ.8,325 కోట్లను ముందస్తుగా టెలికాం విభాగానికి చెల్లించినట్లు ఎయిర్‌టెల్ తెలిపింది.

## భారీ నష్టాలకు కొన్ని కారణాలు

**డిసెంబరు ఫలితాల తర్వాత హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేరు పతనం కొనసాగుతోంది. ఈ ప్రభావంతో ఇతర బ్యాంకింగ్ షేర్లు కూడా డీలాపడ్డాయి.**
**రిలయన్స్ షేరు అమ్మకాల ఒత్తిడికి లోనవ్వడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. అంతర్జాతీయ బ్రోకరేజీ సంస్థ సిటీ.. ఆర్ఐఎల్ షేరును రూ.2910 లక్ష్యంతో తటస్థ రేటింగ్‌కు తగ్గించింది. ఈ ప్రభావంతో ఇతర చమురు-గ్యాస్ షేర్లు 4-6% వరకు పడ్డాయి.**
**ఫిబ్రవరి 1 నుంచి విదేశీ మదుపర్లకు యాజమాన్య నిబంధనలను సెబీ కఠినతరం చేయొచ్చన్న వార్తలు కూడా అమ్మకాలకు కారణమయ్యాయి.**
**ఈ నెలలో ఇప్పటి వరకు విదేశీ మదుపర్లు రూ.13,000 కోట్లకు పైగా విలువైన షేర్లను అమ్మేశారు. మంగళవారమూ ఇదే ధోరణి కొనసాగింది.**
**నీ నిఫ్టీ కీలకమైన 21,500 పాయింట్ల మద్దతును నిలబెట్టుకోలేకపోవడంతో నష్టాలు మరింత పెరిగాయి**

# బ్యాంకు కుంభకోణం కేసులో వాధ్వాన్ సోదరుల బెయిల్ రద్దు




**దిల్లీ జనం సాక్షి:**
రూ.వేల కోట్ల బ్యాంకు కుంభకోణం కేసులో నిందితులుగా ఉన్న డీహెచ్ఎఫ్ఎల్ ప్రమోటర్లు కపిల్ వాధ్వాన్, ధీరజ్ వాధ్వాన్‌లకు జారీ చేసిన బెయిల్‌ను సుప్రీంకోర్టు మంగళవారం రద్దు చేసింది. బెయిల్ జారీ విషయంలో ట్రయల్ కోర్టు, హైకోర్టు తప్పిదం చేశాయని జస్టిస్ బేలా ఎం.త్రివేది, ఎస్.సి.శర్మ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. నిర్ణీత సమయంలోగా ఛార్జిషీటు దాఖలైన నేపథ్యంలో ప్రతివాదులు డిఫాల్ట్ బెయిల్‌ను హక్కుగా కోరడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది. నేరశిక్షాస్మృతిలోని సెక్షన్ 167(2) ప్రకారం.. రిమాండ్‌కు పంపిన 60 లేదా 90 రోజుల్లోగా దర్యాప్తు సంస్థ అభియోగాలను నమోదు చేయలేకపోతే ఆ నిందితుడు డిఫాల్ట్ బెయిల్‌కు అర్హులు. ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదైన 88 రోజుల తర్వాత అక్టోబర్ 15, 2022న ఛార్జిషీట్ దాఖలైంది. వాధ్వాన్ సోదరులను గత ఏడాది జులై 19న సీబీఐ అరెస్టు చేసింది. గడువులోగా ఛార్జిషీట్ దాఖలు చేయలేదన్న పేరుతో వారు బెయిల్‌కు దరఖాస్తు చేసుకోగా.. ట్రయల్ కోర్టు మంజూరు చేసింది. దీన్ని సీబీఐ సవాల్ చేయగా..దిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరును సమర్థించింది. అయితే, ఈ కేసు పూర్వాపరాలను మాత్రం తాము పరిశీలించలేదని స్పష్టం చేసింది.

# బైజూస్ విలువ రూ.16,600 కోట్లే..

## ఏడాదిలో 90% పతనం

**దిల్లీ జనం సాక్షి:**
బైజూస్ బ్రాండ్‌పై కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎడ్‌టెక్ సంస్థ థింక్ అండ్ లెర్న్ తన విలువను భారీగా కోల్పోయింది. ఏడాది వ్యవధిలోనే ఈ సంస్థ విలువ రూ.1,82,600 కోట్ల నుంచి రూ.16,600 కోట్లకు పడిపోవడం సంస్థ పరిస్థితికి నిదర్శనంగా నిలుస్తోంది. ఫిబ్రవరిలో తాజా షేర్లను జారీ చేయడం ద్వారా ప్రస్తుత పెట్టుబడిదార్ల నుంచి 100 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.830 కోట్ల)ను సమీకరించాలని బైజూస్ భావిస్తోంది. 2022 చివర్లో జరిగిన నిధుల సమీకరణ సమయంలో కంపెనీ విలువను 22 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 1,82,600 కోట్లు)గా లెక్కగట్టగా.. తాజాగా 2 బిలియన్ డాలర్లు (సుమారు రూ.16,600 కోట్లు)గానే లెక్కగట్టడం గమనార్హం. అంటే సంస్థ విలువ 90 శాతానికి పైగా తగ్గిందన్నమాట. కొన్ని నెలలుగా నగదు లభ్యత సమస్యల్లో ఉన్న ఈ కంపెనీ, కొత్తగా సమీకరించే నిధులతో వెండార్లకు చెల్లింపులు చేయనుందని విశ్వసనీయ వర్గాల సమాచారం. నష్టాలు మరింత పెరిగాయ్: అనుబంధ సంస్థలు వైట్ హాట్ జూనియర్, ఒస్మోల్లో నష్టాల కారణంగా 2021-22లో సంస్థ నిర్వహణ నష్టం రూ.6,679 కోట్లకు పెరిగింది. ఇందులో పైన పేర్కొన్న రెండు సంస్థల నష్టాలే 45 శాతం (రూ.3,800 కోట్లు) ఉన్నాయి. 2020-21లో సంస్థ నష్టం రూ.4,143 కోట్లతో పోలిస్తే 2021-22 నష్టం మరింత పెరిగినట్లయింది. ఆదాయాలు కూడా రూ.2428.39 కోట్ల నుంచి రూ.5,298.43 కోట్లకు పెరిగాయి. బైజూస్ ఇతర అనుబంధ సంస్థలైన ఆకాశ్, గ్రేట్ లెర్నింగ్ ఆదాయాలు పెరిగాయి. ఆకాశ్ ఆదాయం 40% పెరిగి రూ.1491 కోట్లకు, గ్రేట్‌లెర్నింగ్ ఆదాయం 80% వృద్ధితో రూ.628 కోట్లకు చేరింది.




# జాతీయం అంతర్జాతీయం




## ఇజ్రాయెల్ వైఖరితో ప్రపంచ శాంతికి ముప్పు

### గుటెరస్

**న్యూయార్క్ జనం సాక్షి:**
స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటును ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వ్యతిరేకించడాన్ని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ తప్పుబట్టారు. ఈ వైఖరి మారకపోతే.. ప్రపంచ శాంతికి సవాల్ విసురుతున్న ఇరు దేశాల వివాదం సుదీర్ఘకాలం కొనసాగే ప్రమాదం ఉందని తెలిపారు. చాలా చోట్ల తీవ్రవాద సంస్థలు పుట్టుకు రావొచ్చని హెచ్చరించారు. ఐరాస భద్రతా మండలి సమావేశంలో మంగళవారం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాలస్తీనా ప్రజల స్వతంత్ర దేశ ఏర్పాటు హక్కును ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిందే. రెండు దేశాల ఏర్పాటు పరిష్కారాన్ని ఎవరు నిరాకరించినా ఆ నిర్ణయాన్ని తిరస్కరించాల్సిందే. ఎలాంటి స్వతంత్రం, హక్కులు, గౌరవం లేకుండా అంతమంది పాలస్తీనా ప్రజలు ఒక ప్రాంతంలో ఉండడం అసలు ఊహించలేం" అని గుటెరస్ అన్నారు. హమాస్- ఇజ్రాయెల్ ఘర్షణలు.. ప్రాంతీయంగా అల్లకల్లోలానికి దారితీస్తాయనే అంచనాలు నిజమవుతున్నాయని తెలిపారు. అందుకు ఇటీవల లెబనాన్, యెమెన్, సిరియా, ఇరాక్, పాకిస్థాన్‌లో జరిగిన దాడులను ఉదాహరణగా చూపారు. వెంటనే ఇరు పక్షాలు కాల్పుల విరమణ పాటించాలని సూచించారు.

### ఇజ్రాయెల్‌కు భారీ షాక్



గుటెరస్ కాల్పుల విరమణ పిలుపును ఐరాసలోని ఇజ్రాయెల్ రాయబారి గిలద్ ఎర్డన్ తిరస్కరించారు. 2023 అక్టోబర్ 7న తమపై అత్యంత క్రూరంగా దాడి చేసిన హమాస్‌పై పోరాటం కొనసాగుతుందని తేల్చి చెప్పారు. ఏమాత్రం వెనక్కి తగ్గినా హమాస్ మిలిటెంట్లు మరింత రెచ్చిపోయి ఇజ్రాయెల్‌పై దాడులకు తెగబడతారని తెలిపారు. ఈ వివాదానికి మూలం ఇరాన్‌లోనే ఉందని ఆరోపించారు. హమాస్, హెజ్‌బొల్లా, హౌతీలకు ఆ దేశమే ఆయుధాలు సరఫరా చేస్తోందన్నారు. ఇప్పటి వరకు ఇజ్రాయెల్ దాడుల్లో 25 వేల మంది పాలస్తీనా పౌరులు మరణించారని గాజా ఆరోగ్య శాఖ మంత్రి వెల్లడించారు. దాదాపు 85 శాతం మంది ప్రజలు వలస వెళ్లారని తెలిపారు. మిగిలిన వారు తీవ్ర ఆకలితో అలమటిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# అయోధ్యలో కొనసాగుతున్న భక్తుల రద్దీ..

## బస్సు సర్వీసులకు బ్రేక్

**అయోధ్య జనం సాక్షి:**
బాలరాముడి దర్శనం కోసం అయోధ్యలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ప్రాణప్రతిష్ఠ అనంతరం సాధారణ భక్తులను మంగళవారం నుంచి అనుమతించిన సంగతి తెలిసిందే. తొలిరోజు సుమారు ఐదు లక్షల మంది దర్శించుకోగా.. మరో మూడు లక్షల మంది క్యూలైన్లలో వేచి ఉన్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. బుధవారం కూడా పెద్ద సంఖ్యలో తరలి రావడంతో అయోధ్య భక్తులతో కిక్కిరిసి పోయింది. రద్దీని తగ్గించేందుకు అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. లఖ్‌నవూ నుంచి అయోధ్యకు బస్సు సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ప్రైవేటు వాహనాలను నగరంలోకి అనుమతించడం లేదని తెలిపారు. భక్తుల రద్దీ తగ్గిన తర్వాత బస్సు సర్వీసులను పునరుద్ధరిస్తామని యూపీఎస్ఆర్టీసీ అధికారి వెల్లడించారు. ప్రస్తుతం 8 వేల మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు అయోధ్య ఐజీ ప్రవీణ్ కుమార్ తెలిపారు. "బాలరాముడి దర్శనం కోసం భక్తులు తొందరపడాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం రద్దీ ఎక్కువగా ఉంది. వృద్ధులు, దివ్యాంగులు రెండు వారాల తర్వాత తమ ప్రయాణాన్ని షెడ్యూల్ చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నాం" అని తెలిపారు.



# మణిపుర్‌లో కాల్పుల కలకలం..

## తోటి సిబ్బందిని కాల్చి, జవాన్ ఆత్మహత్య

భారత్-మయన్మార్ సరిహద్దులో దక్షిణ మణిపుర్‌లో కాల్పులు కలకలం సృష్టించాయి. అస్సాం రైఫిల్స్‌కు చెందిన సైనికుడు ఒకరు తోటి సిబ్బందిపై కాల్పులు జరిపి తర్వాత తనను తాను కాల్చుకొని ప్రాణాలు కోల్పోయారు.

### ఈ ఘటనలో ఆరుగురు గాయపడ్డారు.

గత ఏడాది మణిపుర్‌లో రెండు జాతుల మధ్య చోటుచేసుకున్న ఘర్షణలు దేశవ్యాప్తంగా ఆందోళనలు రేకెత్తించాయి. కాల్పులకు పాల్పడిన సైనికుడిది ఈ ఉద్రిక్తతలకు కేంద్ర బిందువైన చురాచాంద్‌పుర్ కావడం గమనార్హం. అతడు కుకీ వర్గానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. బాధితులు మైతేయ్ వర్గానికి కానీ, మణిపుర్ కానీ చెందినవారు కాదని సమాచారం. ఈ సైనికుడి అసాధారణ ప్రవర్తనకు గల కారణాలపై ఉన్నతాధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఎటువంటి వదంతులకు తావులేకుండా ఉండేందుకు అస్సాం రైఫిల్స్ ఈ ఘటన వివరాలు వెల్లడించింది.



# దాడుల ఎఫెక్ట్.. భారీ భద్రతతో టీఎంసీ నేత ఇంటికి ఈడీ

**కోల్‌కతా జనం సాక్షి:**
పశ్చిమ బెంగాల్‌లో సోదాలకు వెళ్లిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులపై అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)కు చెందిన ఓ నేత అనుచరులు మూకుమ్మడి దాడికి పాల్పడటం తీవ్ర కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. మరోసారి సోదాలు నిర్వహించేందుకు ఆ నేత నివాసానికి ఈడీ బృందం భారీ భద్రతతో చేరుకుంది. రేషన్ పంపిణీ కుంభకోణానికి సంబంధించి జనవరి 5న ఉత్తర 24 పరగణాల జిల్లా సందేశ్‌ఖాలీ ప్రాంతంలో స్థానిక తృణమూల్ నేత షేక్ షాజహాన్ ఇంటికి ఈడీ అధికారులు వెళ్లారు. లోపలి నుంచి తాళం వేసి ఉండటంతో తలుపు పగలకొట్టేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలో అక్కడికి చేరుకున్న షాజహాన్ అనుచరులు, స్థానికులు వందల సంఖ్యలో ఈడీ అధికారులతో వాగ్వాదానికి దిగారు. మారణాయుధాలతో వెంట పడ్డారు. అడ్డుకున్న సిబ్బందిపై దాడి చేశారు. దీంతో అధికారులు ప్రాణభయంతో పరుగులు తీశారు. ఈ కేసులో ఇప్పటివరకు నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.



## ఛలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

**కరీంనగర్ బ్యూరో, జనవరి 24 (జనం సాక్షి) :** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో వచ్చే నెల ఫిబ్రవరి 5, 6 తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ పేర్కొన్నారు. బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని తెలంగాణ చౌక్ లో చలో ఢిల్లీ పోస్టర్ బుధవారం నాడు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వచ్చేనెల ఐదు ఆరు తేదీలలో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని దేశవ్యాప్తంగా జనగణనలో కుల గణన చేపట్టాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు కూడా బీసీలకు సరైన ప్రాధాన్యత రాజకీయంలో, విద్యా, ఉద్యోగ రంగాలలో చాలా వెనుకబడి ఉన్నారన్నారు. కేంద్రంలో ప్రధాని మోడీ ఒక బీసీ బిడ్డ ఉన్నందున జన గణనలో కుల గణన ప్రక్రియను వెంటనే చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టి బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించే దిశగా ఆర్ కృష్ణ అన్న నాయకత్వంలో అన్ని బీసీ కుల సంఘాలు ముందుకు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్ మాట్లాడుతూ... హలో బిసి చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 5,6 తేదీన కులాలకతీతంగా పాల్గొని పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నల్లగోని శ్రీనివాస్, నగర అధ్యక్షులు అనుమాస నితిన్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, కరీంనగర్ మండల అధ్యక్షులు బెల్లం నరేందర్, సోషల్ మీడియా ఇంచార్జ్ మారుతి, సంగం నాయకులు దేవేందర్, వెంకటేష్, దినేష్, రమేష్, కార్తీక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వార్డ్‌బాయ్‌లే వైద్యులు

**పేరు ఘనం.. నిర్వహణ శూన్యం - పేరున్న ప్రైవేట్ ఆస్పత్రుల్లో అడ్డగోలు ఫీజులు..అర్హత లేని వైద్యులు**

**చోద్యం చూస్తున్న వైద్య ఆరోగ్యశాఖ**

**జగిత్యాల జనవరి 23 (జనంసాక్షి ప్రతినిధి)** జగిత్యాల గొల్లపల్లి రోడ్ లో ఓ పేరున్న ప్రైవేట్ ఆసుపత్రికి నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతున్న కొమురయ్య వెళ్ళాడు. అక్కడ ఆసుపత్రి వైద్యుడు లేకపోవడంతో సీనియర్ కాంపౌండర్లు వ్యాధి నిర్ధారణ చేసి సూది మంది ఇచ్చి పంపించారు. జిల్లాలోని కొంతమంది ప్రాథమిక వైద్యులు కిరాయి భవనాల్లో నర్సింగ్ హోమ్ ఏర్పాటు చేసుకొని పేరున్న వైద్యుల పేర్లు బోర్డులపై రాసుకొని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు నడిపిస్తున్నారు రాజధాని పరిధిలో ఉన్న ప్రముఖ వైద్యులు సదరు నర్సింగ్ హోమ్ కు వచ్చింది లేదు చికిత్స చేసింది లేదు. అదేమని అడిగితే అత్యవసరమైతే వైద్యులను పిలిపిస్తామని చెప్తున్నారు. మరికొన్ని ప్రైవేటు ఆసుపత్రిలో మెడికల్ షాప్ నిర్వాహకులే వైద్యులతో మందులు రాయించడం వారి వ్యాపారానికి తగినట్టు రోగులనుంచి అవసరమైన చికిత్సలు రోగనిర్ధారణ పరీక్షలు నిర్వహించేలా నిబంధనలు పెడుతూ వైద్యులకు ఇటు వైద్య రంగానికి మకిలి పట్టిస్తున్నారు . ఇది ఒకటో రకం ప్రైవేటు వైద్య మోసం. ఇక నరాలు గుండె పక్షవాతానికి సంబంధించిన ఆసుపత్రులు అనేకం వెలిశాయి. ఓటు బ్యాంకు కోసం ప్రజా ప్రతినిధిగా మారిన ఓ వైద్యుడు వీరందరిని వెనుకేసుకొస్తున్నట్లు తెలుస్తుంది. గత యిదేళ్లు గా ఇ శంకర్ దాదాల సంఖ్య అడ్డగోలు గా పెరిగింది. జగిత్యాల జిల్లాలో అనుమతి లేని ఆసుపత్రులు అర్హత లేని వైద్యులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చారు వీరంతా ఇంటర్ చదివారో లేదో తెలియదు కానీ ఏకంగా ఎంబిబిఎస్ ఎండి జనరల్ ఫిజిషియన్ సర్జన్ ఇలా పలువురు స్పెషలిస్టులమని వైద్యం పేరుతో పెద్ద దందానె నడుపుతున్నారు. ఆర్ఎంపీలను కూడగట్టుకుని ఏదేచంగా స్కానింగ్ అబార్షన్లు చేస్తున్నారు. ఇందులో నిపుణులైన డాక్టర్ లేకపోగా నర్సుల అబార్షన్లు చేస్తున్నారు. పర్యవెక్షించాలిసి న ఉన్నతాధికారులు పట్టించు కోవడం లెదనే విమర్శలు










ఉన్నాయి. దొరికితే దొంగ దొరుక్కుంటూ దొర అన్నట్టు ఉంది జిల్లాలో కొందరు ప్రైవేట్ ఆస్పత్రుల పరిస్థితి అర్హత లేకపోయినా సంపాదన లక్ష్యంగా ఆసుపత్రిలో నిర్వహిస్తూ ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారు. బోర్డులో ఉన్న డాక్టర్లు సీట్లో ఉండరు. కనీసం జిల్లాలో కూడా ఉండరు. వీళ్ళు ఎలా ఉంటారో జిల్లా వైద్యాధికారులెవరికీ తెలియదు. జూనియర్ డాక్టర్లను సీట్లో కూర్చొ పెట్టి ప్రముఖ వైద్యుల పేరుతో వైద్యం చేస్తున్నారంటే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎంత గాఢ నిద్రలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ వ్యవహారం అంతా జిల్లా కేంద్రంలోని జరుగుతుండడం విశేషం. ప్రముఖ వైద్యుల పేర్లతో పదుల సంఖ్యలో నకిలీ ఆసుపత్రులు పుట్టుకొస్తున్న పట్టించుకునే దిక్కు దివానం లేదు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కొందరు స్థానికులు కావడంతో పరిచయాలు మొహమాటం అడ్డొచ్చి అర్హత లేని ఆస్పత్రులపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. మరికొంతమంది వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఇలాంటి అర్హత లేని నకిలీ ఆసుపత్రుల నుండి నెలనెలా మామూలు భారీగా వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లా వైద్యాధికారి వివరణ కోరగా అర్హత లేని ఆసుపత్రులపై ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అంటే తనిఖీ లు చేసే అధికారం జిల్లా వైద్యాధికారులకు లేనట్లు చెప్పుకొచ్చారు. వివరణలొ కూడా ఎంత నిర్లక్ష్యం ఉందో అర్థం చేసుకోవచ్చు. వెరసి గులాబీ ప్రజా ప్రతినిధి అండ దండలు నీతికెకించుకుని జిల్లా ప్రయివేట్ నకిలీ వైద్యం సామాన్య రోగులకు మరణ శాసనం రాస్తుంది.



## బలుమూరి వెంకట్ ఎమ్మెల్సీగా ఏకగ్రీవ నియామకంపై సంబరాలు

**కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత గౌరవం కాంగ్రెస్ పార్టీ లోనే సాధ్యం :మునిగంటి అనిల్.**

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :**ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షులు బలుమూరు వెంకట్ ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్సీగా నియ మించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం రోజు ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మునిగంటి అనిల్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ లో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మునిగంటి అనిల్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విలువలను నమ్మి ఎన్ ఎస్ యు ఐ వేదిక ద్వారా విద్యార్థి దశ నుండి రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన పొన్నం ప్రభాకర్ కి బుధవారం రోజు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించడం అలాగే రాష్ట్ర ఎన్ఎస్యుఐ అధ్యక్షులు బల్మూరు వెంకట్ ని ఏకగ్రీవ ఎమ్మెల్సీగా నియమించడం జరిగింది. ఏఐసీసీ, పిసిసి ఆదేశాల మేరకు నిత్యం విద్యార్థి, యువత, ప్రజా సమస్యలపై పోరాడిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ సముచిత గౌరవం కల్పిస్తుంది అనడానికి ఇది నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంప్రసాద్, పండుగ సాయి, హరీష్ , సనాత్, దిలీప్, విక్రమ్, అయాన్ రాజేష్ , రంజిత్ , విష్ణు , అజయ్ రామ్మోహన్ ఆచార్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండంను వెలుగుల గుండంగా మారుస్తా..

- 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి
- విస్తరణ పనులు చేపడితే అందులో పని చేస్తున్న ఉద్యోగులకు భరోసా
- స్థానిక యువతకు పూర్తి స్థాయిలో ఉద్యోగ అవకాశాలు
- రామగుండం ఎంఎల్ఏ రాజ్ ఠాకూర్



**గోదావరిఖని(జనంసాక్షి):**టీఎస్ జెన్కో పవర్ హౌస్ విస్తరణ పనుల గురించి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ అలీ మూర్తుజా రిజ్వి ని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ కలిశారు. రామగుండానికి పూర్వ వైభవం రావాలంటే బి పవర్ హౌస్ ను 800 మెగావాట్లతో విస్తరించాల న్నారు. మంచెస్టర్ ఆఫ్ ఇండియాగా పేరు గాంచిన రామగుండం నియోజకవర్గంలో నూతనంగా నిర్మించే 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రంతో నియోజక వర్గంలోని ఎంతో మంది యువతి. యువకులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ గారు అన్నారు. మళ్లీ రామగుండం పారిశ్రామిక ప్రాంతం చీకటి మయంగా మారకుండా ఉండాలంటే ప్రస్తుతం పాత పద్ద 62.5 మెగా వాట్లతో ఉన్న టీఎస్ జెన్కో విద్యుత్ కేంద్రాన్ని 800 మెగా వాట్లతో విస్తరణ ప్రారంభ పనులు మొదలు పెట్టాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ గారు టీఎస్ జెన్కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ అలీ మూర్తుజా రిజ్వి గారిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. అనంతరం విస్తరణ పనులు ప్రారంభించాలని వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ గారు మాట్లాడుతూ... రామగుండం నియోజకవర్గంలో పాత పద్ద 62.5 మెగా వాట్లతో ఉన్న టీఎస్ జెన్కో విద్యుత్ కేంద్రాన్ని 800 మెగావాట్లతో విస్తరణ చేయడానికి రామగుండంలో సహజ వనరులన్నీ ఉన్నాయని బొగ్గు నీరు భూమి లాంటి సౌకర్యాలు స్థానికంగానే అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రామగుండంలో విద్యుత్ కేంద్రం విస్తరణ పనులు చేపట్టినట్లయితే అందులో పని చేస్తున్న ఉద్యోగులకు భరోసాగా ఉంటుందని అన్నారు. అలాగే నియోజకవర్గంలోని ఎంతోమంది నిరుద్యోగ యువతకు, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. విస్తరణ పనులకు కావలసిన అనుమతులు అలాగే అన్ని రకాల సహాయ సహకారాలు గాని పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. విద్యుత్ కేంద్రాన్ని విస్తీర్ణం చేయాడం వల్ల నియోజకవర్గ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు..



## ప్రజల వద్దకే... ఉచిత వైద్యం

**మంథని, (జనంసాక్షి) :** మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాలతో కాకర్లపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గద్దలపల్లి ప్రాథమిక హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో హెల్త్ శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి రక్త నమూనాలు సేకరించి, మందులు పంపిణి చేశారు. అదే విధంగా మంత్రి శ్రీధర్ బాబుసోదరులు దుద్దిళ్ళ శ్రీను బాబు ఎప్పటికప్పుడు ఫోన్ లో ప్రజలకు అందుతున్న ఉచిత వైద్య శిబిరం గురించి అడిగి తెలుసుకుంటున్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ముస్కులా సురేందర్ రెడ్డి, బీసీ సెల్ నాయకులు బండారి ప్రసాద్, పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి అరెల్లి కిరణ్, వైద్య శిబిరం దగ్గరకి చేరుకొని పెషేంట్ ల పరిస్థితిని తెలుసుకొని డాక్టర్ లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందె విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. డాక్టర్ లు, సూపర్ వైజర్, ల్యాబ్ టెక్నీషన్, ఫార్మసిస్టు,ఏఎన్ఎం,ఆశా వర్కర్స్,సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

- ఇకపై మన ఇసుక వాహనం మొబైల్ యాప్ ద్వారా మాత్రమే అనుమతులు
- దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలి :జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ బ్యూరో, జనవరి 24 (జనంసాక్షి)** :జిల్లాలో ఎక్కడా ఇసుక అక్రమ రవాణ జరగకుండా కట్టుదిట్టమెన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి డి.ఎల్.ఎస్.సి. సమావేశానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడ అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరపడం రవాణా వంటి వాటిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ లేదా ప్రవేటు నిర్మాణాలన్నింటికి మన ఇసుక వాహనం ద్వారా మాత్రమే అనుమతులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఓ.టి.పి ఆధారంగా ఇసుకను తవ్వడానికి అనుమతి ఇవ్వడం జరుగుతుంది కాబట్టి నిర్దేశించిన క్వారీల ద్వారా మాత్రమే ఇసుకను తీసుకోవాలని, అందుకు విరుద్ధంగా వ్యహరించే వారిపై చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ ఇసుక కృత్రిమ కొరత లేకుండా చూడాలని, సంబంధిత శాఖల అధికారులందరు అక్రమ రవాణాపై తనిఖీలను ముమ్మరం చేసి అక్రమ రవాణ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరినీచే వారిపై గతంలో కన్న మరింత కఠినంగా వ్యవహరించి పెనాల్టీలను విధించాలని అధికారులను ఆదేశించారు. మన ఇసుక వాహనం గురించి జిల్లా నుండి గ్రామ స్థాయి వరకు ప్రజల్లో అవగాహన కల్పించాలని, ఆ దిశగా మన ఇసుక వాహనం ద్వారా ఇసుక అనుమతులను ఏ విధంగా పొందాలి అని తెలియజేసే పోస్టర్లు, పాంప్లెట్లను కార్యాలయాల నోటీసు బోర్డులలో ఉంచాలని పేర్కొన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో మన ఇసుక వాహనం ద్వారా ఇసుకను తరలించడానికి 2030 వాహనాలు నమోదు చేసుకున్నాయని తెలిపారు. జిల్లాలో అక్రమ రవాణా జరిపే వాహనాలకు ఆన్ లైన్ ద్వారా చాలాన్లను జనరేట్ చేసేలా చూడాలని సూచించారు. జిల్లాలో అన్యాక్రాంతముయిన భూములలో జరిపిన భవన నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందుకు బాద్యులైన ప్రతి ఒక్కరిపై కూడా తగిన చర్యలు ఉంటాయిని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డిఓలు కె. మహేశ్వర్, ఎస్. రాజు, గనులు భూగర్భశాఖ సహాయ సంచాలకులు యన్. రామాచారి, జడ్పి సిఈఓ పవన్ కుమార్, ఎసిపిలు ఎ. లక్ష్మినారాయణ, కాశీనాథ్, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కుప్పకూలిన రష్యా సైనిక విమానం

**ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలు సహా 74 మంది మృతి**

**మాస్కో(జనంసాక్షి):** ఉక్రెయిన్ సరిహద్దుల్లో రష్యా విమానం కుప్పకూలింది. అందులో ప్రయాణిస్తున్న మొత్తం 74 మంది దుర్మరణం చెందారు. ఈ సైనిక రవాణా విమానం లో 65 మంది ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలు, తొమ్మిది మంది సిబ్బంది ఉన్నారని రష్యా వెల్లడించింది. ఉక్రెయిన్ సమీపంలోని బెల్గోరాడ్‌లో ఈ దుర్ఘటన చోటుచేసుకుందని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీనికి గల కారణాలను గుర్తించేందుకు స్పెషల్ మిలిటరీ కమిషన్ ఘటనా స్థలానికి బయలుదేరింది.వుతున్నాయి. ప్రమాదానికి ముందు విమానం అదుపుతప్పి వేగంగా కిందికి పడిపోతున్నట్లు కనిపిస్తోంది. తర్వాత ఇది నివాసప్రాంతాల వద్ద నేలను తాకింది. దాంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఖైదీల మార్పిడిలో భాగంగా ఉక్రెయిన్ ఖైదీలను బెల్గోరాడ్ ప్రాంతానికి తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని రష్యా అధికారులు తెలిపారు.ఆ విమానాన్ని తమ రక్షణబలగాలు కూల్చివేసినట్లు ఉక్రెయిన్‌లోని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. అందులో రష్యా క్షిపణులను తరలిస్తోందని, యుద్ధ ఖైదీలను కాదని పేర్కొన్నాయి. కానీ రష్యా మాత్రం అందులో ఉన్నది యుద్ధ ఖైదీలేనని చెప్తోంది. దీనిపై రష్యా పార్లమెంట్ స్పీకర్ మాట్లాడుతూ.. 'సొంత సైనికులు వెళ్తున్న విమానాన్ని వారు కూల్చివేశారు. మానవతా మిషన్‌లో భాగమైన మా పైలట్లు దానిలో ఉన్నారు' అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇక ఈ సైనిక రవాణా విమానం(ఐఎల్-76)లో బలగాలు, సరకులు, సైనిక సాధనాలను తరలించే వీలుంది. ఈతరహా విమానాలు భారత వైమానిక దళంలో కూడా సేవలు అందిస్తున్నాయి.

## పెండింగ్ కేసులపై దృష్టిసారించాలి

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి**



**కరీంనగర్ బ్యూరో, జనవరి 24 (జనం సాక్షి) :** కరీంనగర్ లోని టౌన్ ఏసీపీ సబ్ డివిజన్ స్థాయి నేరసమీక్ష సమావేశాన్ని బుధవారంనాడు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి, టౌన్ ఏసీపీ కార్యాలయంనందు నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ... టౌన్ సబ్ డివిజన్ పరిధిలో పోలీసు స్టేషన్ల వారీగా పెండింగులో ఉన్న కేసుల వివరాలు, వాటి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వాటిల్లో పెండింగ్ లకు గల కారణాలు తెలుసుకుని త్వరితగతిన వాటిని దర్యాప్తు జరిపి ముగించాలన్నారు. పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ ఓ లు పిటిషన్ మేనేజ్మెంట్ సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎటువంటి కేసులైనా నెలల తరబడి పెండింగ్ లో ఉంచకూడదన్నారు. వీలైనంత త్వరగా సాక్షాదారాలను సేకరించి సంబంధిత కేసులను పూర్తి చేయాలని సూచించారు. నిత్యం నమోదయ్యే క్రిమినల్ కేసులతోపాటు, ఆర్థిక నేరాలు, భూతగాధాలు, అక్రమంగా భూ ఆక్రమణ, రౌడీషీటర్స్ పై నిఘా, పెండింగ్ వారెంట్ ల అమలు , మొదలగు అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపిలు నరేందర్ (టౌన్ డివిజన్) , విజయ్ కుమార్ (సీసీఆర్బి), ఇన్స్పెక్టర్లు సరిలాల్ (వన్ టౌన్), వెంకటేష్ (టూ టౌన్), శ్రీనివాస్ (త్రీ టౌన్), శ్రీలత (మహిళ పోలీస్ స్టేషన్) ఇతర సబ్ ఇన్స్పెక్టర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి మీద దృష్టి పెట్టండి

**అవిశ్వాసం మీద కాదు**


- ఆమడ దూరంలో అభివృద్ధి..
- అగ్రభాగాన అవినీతి..
- ఎక్కడి సమస్యలు అక్కడే..
- నిధులు రాబట్టడంపై దృష్టిపెట్టండి
- హితవు పలికిన మద్దెల దినేష్..



**గోదావరిఖని(జనంసాక్షి):**రామగుండం నగర అభివృద్ధి పాలక సంస్థలో పరిదిలో అభివృద్ధి లేదు కాని అంత అవినీతి మాయం చేశారని ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని అవినీతికి చిరునామాగా రామగుండం నగర పాలక సంస్థను మార్చారని వాటిని పట్టించుకోకుండా వారు స్వాలబాల కొరకు అవిశ్వాసం పేరుతో ముందుకు పోవడం సుగ్గుచేటని ఏనాడూ అభివృద్ధి కోసం పోరాటం చేయని వారు ప్రశ్నించని అధికార పార్టీ ప్రజాప్రతినిధులు అవిశ్వాసం అని కొత్తనాటకానికి తెరలేపడం సిగు చేటు అని ఏ మాత్రం అభివృద్ధి చేయని పాలకులను చూసి ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ అన్నారు. రామగుండం నగరపాలక సంస్థలో బీఆర్ఎస్ పాలకవర్గం అధి కారంలో ఉందని పాలకవర్గంలో ఎప్పుడూ గొడవలు, విభేదాలు, అవినీతి చోటు చేసుకుంటున్నాయన్నారు. గడిచిన నాలుగేళ్లలో ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు ఏమి రాలేదని, అభివృద్ధిలో విఫలమయ్యారనే ఆరోపణలు కొకళ్ళలుగా ఉన్నాయని, ప్రతి డివిజన్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీటి, విద్యుత్ దీపాల సమస్యలు అనేకం ఉన్నాయి అన్నారు. కొన్ని డివిజన్లలో కార్పొరేటర్లు అసలు ఉన్నారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అని అన్నారు. ఇంకొన్ని డివిజన్లలో కార్పొరేటర్ల కాలనీల్లోకి వెళ్లే పరిస్థితి కూడా లేదన్నారు. ఈ రామగుండం నగర పాలకసంస్థకు ఐఏఎస్ అధికారి వస్తే తప్ప ఈ ప్రాంతం అభివృద్ధి చెందదు అని వారు అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ అంటే అవునితి కార్యాలయంగ మార్చారని ప్రతి శాఖలో అవినీతి మయం అని వాటిని ప్రక్షాళన చేయడం చేతకాదు కాని అవిశ్వాసం పేరుతో కాలయాపన చేయకుండా అభివృద్ధి మీద దృష్టి పెట్టాలని నగర పాలక సంస్థ లోని అధికార పార్టీ కార్పొరేటర్లకు హితువు దినేష్ పలికారు.

## నిత్య అన్నదానానికి వెయ్యి రోజులు పూర్తి..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,వేములవాడ (జనంసాక్షి)**



కరోనా కష్టకాలంలో మిత్రుల సహకారంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పడి ఆనాటి నుండి ప్రతినిత్యం దాతల సహకారంతో1000 రోజులుగా దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమము నిర్వహిస్తున్నారు. బుధవారం వరకు వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రామ తీర్థపు మాధవి,డాక్టర్ పంతగాని శోభారాణి, డాక్టర్ కల్లెపెల్లి అక్షితలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ఐసోలేషన్ కేంద్రంలో చికిత్స పొందుతున్న వారికి ఉదయము టిఫిన్, రెండు పూటలా భోజనము అందించడంతో పాటు వారికి చికిత్స చేస్తున్న వైద్య సిబ్బంది కూడా టిఫిన్లు భోజనాలు అందజేయడం అభినందనీయమన్నారు. నాటి నుండి నేటి వరకు కూడా ప్రతినిత్యము అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను, సహకారం అందిస్తున్న దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు మేము ఎక్కడ చూడలేదని,అన్నదానం అనేది ఒక గొప్ప కార్యమని ఇంత గొప్ప కార్యక్రమానికి మమ్మల్ని ఆహ్వానించినందుకు ట్రస్టు వారికి ఋణపడి ఉంటామని మావంతు సహాయ, సహకారాలు ఎల్లవేళలా వుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్,నేరెళ్ల తిరుమల గౌడ్,నగుబోతు రవీందర్, గొంగళ్ళ రవికుమార్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, బస్మంగి బసవరాజు తాళ్లపల్లి ప్రశాంత్, వొద్యాల వేణు, ప్రతాప సంతోష్, ప్రతాప నటరాజు, కళా అశోక్, పొలాస రాజేందర్, గొండ ప్రసాద్, సగ్గు దేవరాజు, కొప్పుల హనుమాన్, గుండర్స్ మాధవ్, చల్ల సత్తయ్య, తోట లహరి, వీరగోని ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ రంగంలో నీలా శ్రీనివాస్ సేవలు మరువలేనివి

**ఘనంగా నీలా శ్రీనివాస్ పదవి విరమణ అభినందన సభ**





**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**బ్యాంకింగ్ రంగంలో నీలా శ్రీనివాస్ సేవలు మరువలేనివని రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. సూర్యాపేటతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో బ్యాంకు శ్రీనివాస్ అంటే తెలియని వారు ఉండరని ఆయన అందించిన సేవలు అలాంటివని అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాలులో జరిగిన బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు నీలా శ్రీనివాస్ ఉద్యోగ విరమణ అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బ్యాంక్ ఉద్యోగుల సంఘం నాయకుడిగా బ్యాంక్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు బ్యాంకుకు వచ్చే ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ అమూల్యమైన సేవలు అందించారని కొనియాడారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్క బ్యాంకు లోన్లు ఇస్తామని అంటున్నాయని,కానీ ఆ రోజుల్లో బ్యాంకు శ్రీనివాసు నిరుపేదలకు రుణాలు అందించడంలో విశేష కృషి చేశారని గుర్తు చేశారు. బ్యాంకు శ్రీనివాస్ పదవి విరమణ పొందడం ఉద్యోగులకు, సంఘానికి తీరని లోటు అయినప్పటికీ ఆయన భావి జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్బిహెచ్ ఉద్యోగ సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరరావు, సీనియర్ పాత్రికేయులు దేగల జనార్దన్, ఎస్బిఐ రీజనల్ మేనేజర్ జ్యోతి, నాయకులు పెద్దిరెడ్డి రాజా,వై.వెంకటేశ్వర్లు, జుట్టుకొండ సత్యనారాయణ, కేవీఎల్,రాంబాబు,బూర వెంకటేశ్వర్లు,జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య , బోనాల రవీందర్, ఉప్పల ఆనంద్,గోపాలరావు, శ్రామిక్, మహేష్,గుండా హరినారాయణ, బండారు రాజా,గుండా రమేష్ , చామల అశోక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆట

## కోహ్లీ స్థానంలో పాటిదార్!

ఇంగ్లండ్‌తో జరిగే తొలి రెండు టెస్టులకు విరాట్ కోహ్లీ స్థానంలో ఎవరు భారత జట్టులోకి వస్తారనే ఊహాగానాలకు తెరపడింది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఇంగ్లండ్‌తో జరిగే తొలి రెండు టెస్టులకు విరాట్ స్థానంలో రజత్ పాటిదార్‌ను ఎంపిక చేసినట్లు సమాచారం. దాంతో టెస్ట్ జట్టులో చోటు ఆశించిన ఛతేశ్వర్ పుజారా, సర్ఫరాజ్ ఖాన్, రింకూ సింగ్‌లకు నిరాశే ఎదురైంది. వ్యక్తిగత కారణాల వల్ల హైదరాబాద్, విశాఖపట్నంలో జరిగే రెండు మ్యాచ్‌లకు కోహ్లీ దూరం అయిన విషయం తెలిసిందే. ఇంగ్లండ్ లయన్స్‌పై వరుస సెంచరీలు (111, 151) బాదడంతో ఇంగ్లండ్‌తో జరిగే తొలి రెండు టెస్టులకు రజత్ పాటిదార్‌ను బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఎంపిక చేసిందట. 30 ఏళ్ల పాటిదార్ 202 డిసెంబర్ 21న దక్షిణాఫ్రికాపై పార్ల్‌లో భారత్ తరఫున వన్డేల్లో అరంగేట్రం చేశాడు. ఆ మ్యాచ్‌లో 22 పరుగులు చేశాడు. పాటిదార్ రైట్ హ్యాండ్ బ్యాటింగ్, రైట్ ఆర్మ్ ఆఫ్ బ్రేక్ బౌలర్. ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇండియా ఎ తరఫున అతడు ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు. అయితే భారత ప్లేయింగ్ 11లోకి ఎంపికైతే.. మిడిల్ ఆర్డర్‌లో (కోహ్లీ ఆడే నాలుగో స్థానం) ఆడే అవకాశం ఉంది. ఒకవేళ శుభ్‌మన్ గిల్‌కు అవకాశం కల్పించాలని భావిస్తే యంత్రం పాటిదార్ బెంచ్‌కు పరిమితం కాక తప్పదు. 2021 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున ఐపీఎల్ అరంగేట్రం చేసిన రజత్ పాటిదార్.. ఇప్పటివరకు 12 మ్యాచ్‌లు ఆడి 404 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ, 2 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా తొలి టెస్ట్ మ్యాచ్ హైదరాబాద్ వేదికగా జనవరి 25 నుంచి ప్రారంభం కానుంది. తొలి రెండు టెస్ట్‌ల కోసం భారత జట్టును ఇదివరకే ప్రకటించగా.. అందులో పాటిదార్‌కు చోటు దక్కలేదు. విరాట్ కోహ్లీ తప్పుకోవడంతో సెలెక్టర్లు పాటిదార్‌ను అతని ప్రత్యామ్నాయంగా ఎంపిక చేశారు.తొలి రెండు టెస్ట్‌లకు భారత జట్టు:
రోహిత్ శర్మ (కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), కేఎస్ భరత్ (వికెట్ కీపర్), ధృవ్ జురెల్ (వికెట్ కీపర్), శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్, అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మొహమ్మద్ సిరాజ్, ముకేశ్ కుమార్, ఆవేశ్ ఖాన్, రజత్ పాటిదార్.



# నేడే తొలిటెస్టు

- భారత్, ఇంగ్లండ్ టెస్ట్ మ్యాచ్ కోసం ట్రాఫిక్ ఆంక్షలు
ఉదయం 6.30 నుంచి ప్రేక్షకులకు స్టేడియంలోకి అనుమతి
- ఎలా ఆడాలనే దానిపై మాత్రమే దృష్టి : రోహిత్

నేటి నుంచి హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వేదికగా భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య మొదటి టెస్ట్ మ్యాచ్ జరగనుంది. గురువారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమయ్యే ఈనెల 29 వరకు అంటే మొత్తం ఐదు రోజుల పాటు జరగనుంది. మ్యాచ్ కోసం ఇరు జట్లు ఇప్పటికే హైదరాబాద్ నగరానికి చేరుకున్నాయి. ప్రాక్టీస్ కూడా షురూ చేశాయి. సుమారు ఆరేళ్ల తర్వాత ఉప్పల్ స్టేడియంలో టెస్ట్ క్రికెట్ మ్యాచ్ జరగనుంది. ఈ సందర్భంగా నగరవాసులతో పాటు క్రికెట్ అభిమానులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంది. దీంతో స్టేడియంలోకి క్రికెట్ ప్రేక్షకులను ఉదయం 6.30 నిమిషాలకే అనుమతించనున్నారు. గ్రౌండ్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. స్టేడియం చుట్టూ 360 సీసీ కెమెరాలతో నిఘాను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉంటే ఈ మ్యాచ్ కొనసాగే ఐదు రోజుల పాటు ఉప్పల్ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపు ఉంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. వాహనాల పార్కిగ్ స్థలాలు, సాధారణ ట్రాఫిక్‌తో పాటు ముఖ్యమైన కూడళ్లు, ప్రధాన రహదారులు, ఉప్పల్ మైదానం వైపు వచ్చే మార్గాలను దారి మళ్లిస్తున్నారు. కార్లు, బైక్స్, ఇతర వాహనాల పార్కింగ్ కోసం మొత్తం 15 స్థలాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. వీటి గురించి తెలుసుకునేందుకు రహదారులపై మాస్టర్ డైరెక్షనల్ బోర్డులు, లోకేషన్ మ్యాప్ లను సైతం ఏర్పాటు చేశారు. ఉప్పల్ స్టేడియం వైపు వెళ్లే మార్గాల్లోనూ మాస్టర్ డైరెక్షన్ బోర్డులను ఏర్పాటు చేశారు. ఉప్పల్ ఎక్స్ జంక్షన్ రోడ్డు, స్ట్రీట్ నెం.8 జంక్షన్, హబ్సిగూడ జంక్షన్, ఏక్ మినార్ మసీదు, తదితర ప్రాంతాల్లోనూ పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. ఇక ఉప్పల్ పరిసరాల్లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు250 మంది ట్రాఫిక్ సిబ్బందిని నియమించారు. నగరవాసులు ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపులను గమనించి సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.ఉదయం 6.30 నుంచి ప్రేక్షకులకు స్టేడియంలోకి అనుమతి గురువారం ఉదయం 6.30 నుంచి ప్రేక్షకులను ఉప్పల్ స్టేడియంలోకి అనుమతిస్తామని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. ఉప్పల్ స్టేడియం చుట్టూ 360 సీసీ కెమెరాలు ఉన్నాయని, పోలీస్ అధికారులపై కూడా నిఘా ఉంచుతామని చెప్పారు. పీక్ హవర్స్‌లో మైదానానికి ప్రేక్షకులు వస్తారు కాబట్టి స్టేడియం చుట్టూ ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని రాచకొండ సీపీ పేర్కొన్నారు. భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు రంగం సిద్ధమైంది. హైదరాబాద్ వేదికగా గురువారం (జనవరి 25) నుంచి తొలి టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా రాచకొండ సీపీ సుధీర్ బాబు మీడియా సమావేశం నిర్వహించారు. రాచకొండ సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ%ఔ% 'ఉదయం 6.30 నుండి ప్రేక్షకులను ఉప్పల్ స్టేడియంలోకి అనుమతిస్తాం. స్టేడియం చుట్టూ 360 సీసీ కెమెరాలు ఉన్నాయి. మా పోలీస్ అధికారులపై కూడా నిఘా ఉంచుతాం. పీక్ హవర్స్‌లో ప్రేక్షకులు వస్తారు కాబట్టి.. స్టేడియం చుట్టూ ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి. 1500 మంది పోలీసులతో మ్యాచ్‌కి బందోబస్తు ఏర్పాటు చేశాం. ఆక్టోపస్ బలగాలు కూడా ఉంటాయి. 100 షీ టీమ్స్ మఫ్టీలో ఉంటాయి. స్టేడియంలోకి కెమెరాలు, ల్యాప్ టాప్స్, బ్యాగ్స్, సిగెరెట్స్, హెల్మెట్స్, వాటర్ బాటిల్స్, పెన్స్, పవర్ బ్యాంక్స్, బయటి ఫుడ్ అనుమతించం' అని తెలిపారు.'డీసెంట్ క్రౌడ్ బిహేవియర్ ఉండాలి.

### టెన్నిస్ కోర్టులో కొత్త చరిత్ర సృష్టించిన

# రోహన్ బోపన్న

ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల డబుల్స్‌లో భారత్‌కు చెందిన రోహన్ బోపన్న, ఆస్ట్రేలియాకు చెందిన మాథ్యూ ఎబ్డెన్‌లు సెమీ ఫైనల్‌లోకి ప్రవేశించారు . ఈ విజయంతో బోపన్న ఏటీపీ డబుల్స్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచిన ప్రపంచంలోనే అత్యంత పెద్ద వయసు కలిగిన ఆటగాడిగా నిలిచాడు. కొడగుకు చెందిన రోహన్ బోపన్న 43 ఏళ్ల వయసులో ఈ ఘనత సాధించాడు. ఇంతకు ముందు ఏటీపీ డబుల్స్ ర్యాంకింగ్స్ జాబితాలో అమెరికా ఆటగాడు ఆస్టిన్ క్రాజిసెక్ అగ్రస్థానంలో ఉన్నాడు. కానీ, ఆస్ట్రేలియన్ ఓపెన్ డబుల్స్‌లో, క్రాజిసెక్, అతని క్రొయేషియా భాగస్వామి ఇవాన్ డోడిగ్ రెండవ రౌండ్‌లోనే నిష్క్రమించారు. రోహన్ బోపన్న టెన్నిస్ (డబుల్స్) ర్యాంకింగ్స్‌లో మాథ్యూ ఎబ్డెన్‌తో కలిసి సెమీ–ఫైనల్‌కు చేరుకోవడం ద్వారా అగ్రస్థానంలో నిలిచాడు.రోహన్ బోపన్న ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచిన నాల్గవ భారత టెన్నిస్ స్టార్‌గా కూడా నిలిచాడు. అంతకుముందు డబుల్స్‌లో మహేష్ భూపతి, లియాండర్ పేస్, సానియా మీర్జా నెం.1 స్థానంలో నిలిచారు. ఇప్పుడు రోహన్ బోపన్న ఈ వయసులో అద్భుత ప్రదర్శన చేయడం ద్వారా డబుల్స్ ర్యాంకింగ్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. దీని ద్వారా ఈ ఘనత సాధించిన ప్రపంచంలోనే అత్యంత వయస్కుడిగా రికార్డు సృష్టించాడు.2017లో రోహన్ బోపన్న మిక్స్‌డ్ డబుల్స్‌లో గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. కెనడా క్రీడాకారిణి గాబ్రియేలా డబ్రోవ్‌స్కీతో కలిసి ఫ్రెంచ్ ఓపెన్‌లో ఈ ఘనత సాధించాడు. అలాగే యుఎస్ ఓపెన్ పురుషుల డబుల్స్‌లో రెండుసార్లు రన్నరప్‌గా నిలిచింది. 2010లో పాకిస్థాన్‌కు చెందిన ఐసామ్–ఉల్–హక్ ఖురేషీతో, 2023లో ఎబ్డెన్‌తో గ్రాండ్‌స్లామ్ ఫైనల్ ఆడాడు. అయితే టైటిల్ రౌండ్‌లో రోహన్ బోపన్న ఓడిపోయి నిరాశపరిచాడు.ఇప్పుడు 2024 ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల డబుల్స్‌లో, మాథ్యూ ఎబ్డెన్ – రోహన్ బోపన్న 6–4, 7–6 (5)తో అర్జెంటీనాకు చెందిన మాక్సిమో గొంజాలెజ్, ఆండ్రెస్ మోల్టెనిని ఓడించి సెమీస్‌లోకి ప్రవేశించారు. అలాగే ఇండో–ఆసీస్ జోడీ సెమీఫైనల్లో చెక్–చైనీస్ జోడీ టోమస్ మచక్, జిజెన్ జాంగ్‌తో తలపడనుంది.






# 2024 పండగే.. పండగా

ఈ యేడు భారీ సినిమాలు
రానున్న నెలల్లో తెలుగు ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురు చూసే సినిమాలు చాలానే వున్నాయి. రామ్ పోతినేని, పూరి జగన్ కాంబినేషన్ లో వస్తున్న 'డబుల్ ఇస్మార్ట్', ఎన్టీఆర్, కొరటాల శివ చేతులు కలిపిన 'దేవర' పార్టు వన్, అల్లు అర్జున్ తో దర్శకుడు సుకుమార్ చేస్తున్న 'పుష్ప 2' ఇంకా ప్రభాస్ నటించిన 'కల్కి 2898 ఏడి'. ఇందులో కొంచెం బడ్జెట్ ఎక్కువ వున్న సినిమాలు వున్నాయి, సీక్వెల్స్ వున్నాయి. పైన చెప్పిన సినిమాలు అన్నీ విడుదల తేదీలు అధికారికంగా ప్రకటించారు, ఇంకా రామ్ చరణ్, శంకర్ కాంబినేషన్ లో వస్తున్న 'గేమ్ చెంజర్' విడుదల తేదీ ప్రకటించలేదు కానీ ఆ సినిమా కూడా ఈ సంవత్సరమే విడుదలవుతుంది. అయితే ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలన్నీ విడుదల తేదీలు ప్రకటించినా ఈ సినిమాలన్నీ వాయిదా పడే అవకాశం వుందని అంటున్నారు. పూరి జగన్, రామ్ పోతినేని సినిమా ఇంకా షూటింగ్ చెయ్యాల్సి ఉందని, అదీ కాకుండా ఆ సినిమాకి కొంచెం ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురయ్యాయని వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్ గా నటిస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఓటిటి, శాటిలైట్ హక్కులు ఇంతకు ముందులా పోవటం లేదని, అది కూడా ఒక కారణం అని అంటున్నారు. అందుకని ఈ సినిమా మార్చి నుండి వేసవి సెలవుల్లో విడుదల ఉండొచ్చు అని అంటున్నారు. దీనిమీద ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. ఇక ఎన్టీఆర్, కొరటాల శివ సినిమా 'దేవర' కూడా చాలా షూటింగ్ ఉందని, ఈ సినిమాకి ముఖ్యంగా కంప్యూటర్ గ్రాఫిక్స్ పని చాలా ఉందని అందుకని ఈ సినిమా అనుకున్న తేదీకి రాకపోవచ్చు అని అంటున్నారు. ఈమధ్యనే ఇందులో విలన్ గా నటిస్తున్న బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ గాయాలు పాలై ఆసుపత్రిలో చేరారు. అతను కోలుకొని మళ్ళీ సెట్స్ కి రావటానికి కొంచెం టైము పడుతుంది అని, అప్పుడు షూటింగ్ లో డిలే ఉండొచ్చు, అందుకని సినిమా విడుదల వాయిదా వేయడానికి అవకాశం ఉందని అంటున్నారు.ఇక ప్రభాస్, నాగ్ అశ్విన్ ప్రతిష్టాత్మకంగా చేస్తున్న 'కల్కి 2898 ఏడి' అనే సినిమా కూడా ఇంకా చాలా గ్రాఫిక్ పని వుంది, షూటింగ్ కూడా కొంచెం చెయ్యాల్సి వుంది అని వార్తలు వస్తున్నాయి. అందుకని ఈ సినిమా కూడా అనుకున్న తేదీకి కాకుండా వాయిదా పడే అవకాశం వుంది అని అంటున్నారు. ఇది పాన్ ఇండియన్ సినిమాగా విడుదల అవుతుంది కాబట్టి, ఈ సినిమాకి హిందీ సినిమాలు ఏమీ పోటీ లేకుండా వున్న తేదీని చూసి విడుదల చేస్తారు అని అంటున్నారు. ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకోన్, దిశా పటాని, దుల్కర్ సల్మాన్ లాంటి చాలామంది స్టార్స్ నటిస్తున్నారు. ఇంకా రానా దగ్గుబాటి కూడా వున్నారు అని అంటున్నారు. షూటింగ్ కూడా చెయ్యాల్సింది ఉందని అందుకని ఈ సినిమా వాయిదా పడే అవకాశం వుంది అని అంటున్నారు. ఇక 'పుష్ప 2' షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. దర్శకుడు సుకుమార్ తాను అనుకున్న అవుట్ పుట్







సరిగా వచ్చేవరకు తీస్తాడు. విడుదల తేదీ ప్రకటిం చేసాం కదా అని తొందరగా తీసే స్వభావం కాదు అతనిది. ఇంకా చాలా షూటింగ్ చెయ్యాల్సి వుందని అంటున్నారు. సినిమా మొత్తానికి హైలైట్ గా ఉండబోతున్న గంగమ్మ జాతర పాట ఒక్కటే సుమారు ఒక నెల రోజుల పాటు చిత్రీకరించారని తెలిసింది. అదీ కాకుండా నీళ్లలో ఒక పోరాట సన్నివేశం ఉందని, దానికి హోమ్ వర్క్ చెయ్యడమే నెల రోజులు అయిందని, దానికి యాక్షన్ కొరియోగ్రాఫర్ పీటర్ హెయిన్స్ నేతృత్వంలో చేశారు అని తెలుస్తోంది. ఇప్పుడు ఆ పోరాట సన్నివేశం చిత్రీకరించాల్సి వుంది. ఇక ఈ సినిమాలో కేశవ పాత్ర చేసిన జగదీశ్ అరెస్టవటంతో అతనితో చెయ్యాల్సిన సన్నివేశాలు డిలే అయ్యాయని కూడా తెలిసింది. అతను బయటకి వచ్చాడు, అతని మీద సన్నివేశాలు తీయాల్సి ఉందని అంటున్నారు. రష్మిక మందన్న ఇంకా పూర్తిగా ఈ సినిమా షూటింగ్ లో పాల్గొనలేదని, ఆమె మీద చిత్రీకరించాల్సింది చాలా ఉందని అంటున్నారు. అలాగే పాటలు కూడా చిత్రీకరించాలి. అందుకని అనుకున్న విధంగా ఆగస్టు 15కి రాలేరని పరిశ్రమలో టాక్ నడుస్తోంది.ఇలా అన్ని సినిమాలు విడుదల తేదీల్లో మార్పులు ఉండొచ్చు అని పరిశ్రమలో కొన్ని రోజుల నుండి చర్చ జరుగుతోంది. అలాగే సామజిక మాధ్యమాల్లో కూడా ఈ సినిమాలు విడుదల తేదీలు గురించి చాలా చర్చ వైరల్ అవుతోంది.

# జనంసాక్షి సినిమా

## జైహనుమాన్ ఆంజనేయుడుగా రానా ?




టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'హనుమాన్' భారీ విజయంతో సీక్వెల్‌గా జై హనుమాన్ ప్రకటించారు. తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ దగ్గర సంచలనాలు సృష్టిస్తుంది. ఇప్పటివరకు ఈ చిత్రం వరల్డ్‌వైడ్‌గా రూ.200 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఇదిలావుంటే ఈ సినిమా ముగింపులో సీక్వెల్ ఉంటుందని ప్రశాంత్ వర్మ ప్రకటించిన విషయం తెలిసిందే. 'హనుమాన్'కు సీక్వెల్‌గా రానున్న 'జై హనుమాన్ కు సంబంధించి ఇప్పటికే స్క్రిప్ట్ కూడా సిద్ధమయిపోయిందని ప్రశాంత్ వర్మ వెల్లడించాడు. దీంతో ప్రేక్షకులంతా సెకండ్ పార్ట్ 'జై హనుమాన్' కోసం ఎంతో క్యూరియాసిటీతో ఎదురు చూస్తున్నారు. కాగా ఈ సినిమాలో హనుమంతుడిగా ఎవరు కనిపించబోతున్నారనేది అందరిలో ఆసక్తి నెలకొంది. అయితే ఈ సినిమాలో హనుమంతుడిగా కనిపించబోయేది ఇతడే అంటూ టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి గురించి సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. రానా కూడా హనుమంతుడి రోల్‌లో బాగా సెట్ అవుతాడని సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇక దీనిపై అధికారిక ప్రకటన రాకపోగా.. దర్శకుడు ప్రశాంత్ వర్మ క్లారిటీ ఇవ్వవలసి ఉంది. ఇక ఈ సినిమా 2025లో ప్రేక్షకుల ముందుకు రానుంది.




## సోహెల్..బూట్ కట్ బాలరాజు

బిగ్ బాస్ ఫేమ్ సోహెల్ ఇప్పుడు వరస సినిమాలతో బిజీగా వున్నారు. ఇంతకు ముందు 'మిస్టర్ ప్రగ్నెంట్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సోహెల్, ఆ సినిమాతో తన ప్రతిభని చూపించాడు. అటు క్రిటిక్స్, ఇటు ప్రేక్షకులు ఆ చిత్రాన్ని ఎంతో మెచ్చుకున్నారు. ఇప్పుడు 'బూట్ కట్ బాలరాజు' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు సోహెల్. ఈ సినిమా ట్రైలర్ విడుదలైంది. ఈ ట్రైలర్ విడుదల వేడుకలో సోహెల్ బాగా ఎమోషనల్ అయ్యాడు. సినిమాలు, వెబ్ సిరీస్, రియాలిటీ షో, షార్ట్ ఫిలిం ఇలా ఏది చేసినా గుర్తింపు కోసం చేస్తాం, బతకడానికి చేస్తాం. 'నేను పరిశ్రమలో అడుగుపెట్టినప్పుడు ఓ షార్ట్ ఫిలిం లో నటించాను. తరువాత 'కొత్త బంగారు లోకం' సినిమాలో చిన్న పాత్ర చేసాను, ఆలా చేసుకుంటూ ఈరోజు ఈ స్థాయికి వచ్చాను', అని అన్నాడు సోహెల్. ఇలా తన గురించి చెపుతూ సంక్రాంతి పండగ నాడు ఒక హీరో కి ఫోన్ చేస్తే అతను ఫోన్ లిఫ్ట్ చేసాడు, 'నేను సోహెల్' అనగానే ఫోన్ పెట్టేసాడు అని చెప్పి బాధపడ్డాడు సోహెల్. వాళ్లంతా పెద్ద హీరోలు, కానీ వెంకటేష్ గారికి ఒక మెసేజ్ పెడితే వెంటనే నాకు అల్ ది బెస్ట్ చెప్తూ సమాధానం ఇచ్చారు, వాయిస్ మెసేజ్ కూడా పెట్టారు. నాకు చాలా ఆనందం వేసింది. అందరూ ఒకేలా వుండరు అని, ఒకరికొకరు సహాయం చేసుకోవాలని, తనలాంటి వాళ్లు అడిగినప్పుడు ఒక మాట సాయం చేస్తే చాలు అని సోహెల్ బాధపడుతూ చెప్పాడు.



# సబ్ రిజిస్ట్రారా... మజాకా!

## రిజిస్ట్రేషన్ కోసం వెళితే ఫ్రస్టేషన్

### అనుకూలమైన వ్యక్తులకే ఎర్ర తివాచి

**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):**
ప్లాట్లు, భూముల రిజిస్ట్రేషన్ తో ప్రభుత్వానికి గణనీయమైన ఆదాయం వస్తుంది. ఇలా వచ్చిన ఆదాయంతోనే ప్రభుత్వం ఇతర సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఉంటుంది. రిజిస్ట్రేషన్లు ఎన్ని ఎక్కువ దొరికితే అంత ఎక్కువ ఆదాయం ప్రభుత్వ ఖజానాకు జమ వుతుంది. అయితే ప్రభుత్వానికి సమకూరే ఆదాయం కన్నా.. తమ వ్యక్తిగత అవసరాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు కొంతమంది సబ్ రిజిస్ట్రార్లు. వీరి వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడటమే కాకుండా, ప్రభుత్వానికి, ప్రభుత్వ పనితీరుకు చెడ్డపేరు వస్తుంది.

**సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వింత పోకడ**
ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్ లో ఉన్న రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అధికారి వింత పోకడలు పోతున్నాడు. ఒక రిజిస్ట్రేషన్ జరగాలంటే రోజుల తరబడి ప్రజలు ఎదురుచూడాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. రిజిస్ట్రేషన్ కు సంబంధించి అన్ని డాక్యుమెంట్లు సక్రమంగానే ఉన్నప్పటికీ ఆయన చేసే నిర్లక్ష్యం ఫలితంగా సేవలకు అంతరాయం కలుగుతుంది. ఇదేమని ఎవరైనా ప్రశ్నిస్తే తనదైన శైలిలో డాక్యుమెంట్ మొత్తం పూర్తిగా వెరిఫై చేయాలి కదా, అందుకు సమయం పడుతుంది కదా అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు. అసలు విషయం మాత్రం వేరే ఉంటుంది.

**కొంతమంది దస్తావేజు లేఖరులకు అనుకూలమట..**
ఈ సబ్ రిజిస్ట్రార్ తనకు నచ్చిన కొంతమంది దస్తావేజు లేఖరులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. తనకు నచ్చితే ఏ డాక్యుమెంట్ అయినా క్షణాల్లో రిజిస్ట్రేషన్ అవుతుందని, నచ్చకుంటే కొర్రీలు పెడుతూ రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుతున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎప్పటినుండో తనకు పరిచయం ఉండి, ఇక్కడ తిష్ట వేసిన కొంతమంది దస్తావేజు లేఖరులు ఆయనకు కావలసిన సరంజామా అంతా ఇస్తూ ప్రసన్నం చేసుకోవడంతో ఈ పరిస్థితి నెలకొంటుంది. కొంతమంది దస్తావేజు లేఖరులు నిబంధనలు పాటిస్తూ రిజిస్ట్రేషన్ కోసం వచ్చినప్పటికీ తనకున్న విశేష అధికారాలను అడ్డుపెట్టుకొని వారిని ఫ్రస్టేషన్ కు గురి చేస్తున్నాడు. ఎంతగా బరితెగించాడంటే కార్యాలయ పనివేళల్లో బాహాటంగానే తనకు అనుకూలమైన దస్తావేజు లేఖరుల కార్యాలయంకు వెళ్లి గంటల తరబడి కూర్చొని వారితో ముచ్చటించటం వివాదాస్పదమవుతుంది. ఆయన ఇలా చేయడం, కూర్చోవడం మిగిలిన దస్తావేజులేఖరులకు వ్యాపారం నడవకుండా చేయడమేనని వారు వాపోతున్నారు.

**పనంతా రాత్రివేళల్లోనే..**
సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉదయం విధులకు వచ్చిన ఉద్యోగులు కార్యాలయ వేళలు ముగిసిన తర్వాత కూడా ఉద్యోగం చేయాల్సిన దుస్థితిని ఈ రిజిస్ట్రార్ కల్పించాడు. పని వేళల్లో దస్తావేజు లేఖరుల కార్యాలయాలకు వెళ్లి కూర్చుంటూ, తనకోసం వచ్చిన స్నేహితులతో ముచ్చటిస్తూ పనులు మాత్రం ముందుకు సాగనివ్వడం లేదు. దీంతో కార్యాలయ పని వేళలు సాయంత్రం ముగిసిన తర్వాత కూడా ఉద్యోగులు ఇంటికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అధికారి చెప్పిన మాట వినాల్సి రావడంతో చేసేది లేక లోలోన తిట్టుకుంటూ పనులను చక్కబెడుతున్నారు. ఎక్కువ రిజిస్ట్రేషన్లు, ఆఫీస్ వర్క్ కూడా రాత్రివేళల్లోనే జరుగుతున్నట్లు సమాచారం. ఇలాంటి అధికారుల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు రావటమే కాకుండా, ఆలయానికి గండి పడుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**“ ధూమపానం కోసమే వెళుతున్నా..**
*గంగవరపు నరేందర్, సబ్ రిజిస్ట్రార్, ఖమ్మం రూరల్*
నేను దస్తావేజు లేఖరుల కార్యాలయానికి వెళుతున్న మాట వాస్తవమే. అయితే అది వారికి అనుకూలంగా పనులు చేసేందుకు మాత్రం కాదు. అక్కడకు వెళ్లి ధూమపానం చేసేందుకు మాత్రమే వెళుతున్నాను. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేందుకు వచ్చిన డాక్యుమెంటును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే రిజిస్ట్రేషన్లు చేస్తున్నాను. రాత్రివేళ ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయడం లేదు. కేవలం ఆఫీస్ వర్క్ మాత్రమే చేస్తున్నాం.



## హైదరాబాద్ ప్రాపర్టీ షో13వ ఎడిషన్‌ను ప్రకటించిన క్రెడాయ్

**ఖైరతాబాద్, జనవరి 24 (జనంసాక్షి) :**
దేశంలోని ప్రైవేట్ రియల్ ఎస్టేట్ డెవలపర్‌ల అత్యున్నత సంస్థ అయిన కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా, 13వ ఎడిషన్ క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో ను హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో 2024 మార్చి 8, 10 మధ్య నిర్వహించనున్నట్లు ప్రకటించింది. వి.రాజ శేఖర్ రెడ్డి, ప్రెసిడెంట్, ఎన్.జైదీప్ రెడ్డి, ప్రెసిడెంట్ ఎలెక్ట్, బి.జగన్నాథరావు, జనరల్ సెక్రటరీ, క్రెడాయ్ హైదరాబాద్, కొత్తపల్లి రాంబాబు, ప్రాపర్టీ షో కన్వీనర్, వైస్ ప్రెసిడెంట్ క్రెడాయ్ హైదరాబాద్ తో కూడిన క్రెడాయ్ సీనియర్ నాయకత్వ బృందం సమక్షంలో ఈ ప్రకటన వెలువడింది. ఈ సంద ర్భంగా క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ వి.రాజశే ఖర్ రెడ్డి మాట్లాడుతూ .. అతిపెద్ద రియల్ ఎస్టేట్, ప్రాపర్టీ షో క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో 2024, ఇక్కడ గృహ కొనుగోలుదారులు తమ అవసరా లు, ఎంచుకున్న ప్రదేశం, బడ్జెట్ ఆధారంగా తమ కలల ఇంటిని కనుగొనగలిగే అవకాశం వుందన్నా రు. ఈ ప్రాపర్టీ షోలో, హైదరాబాద్ నగర వ్యాప్తంగా ఉన్న అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లు, విల్లాలు, ప్లాట్లు, కమర్షియల్ స్పేస్‌లను కలిగి ఉన్న ఉత్తమ ప్రాజెక్ట్‌లు ప్రదర్శించ బడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బి.ప్రదీప్ రెడ్డి, సిజి.మురళీ మోహన్, ఎం శ్రీకాంత్, కోశాధికారి మనోజ్ కుమార్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శు లు జి.నితీష్ రెడ్డి, క్రాంతి కిరణ్ రెడ్డితో పాటు ప్రాపర్టీ షోకు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు, కో-కన్వీనర్లు ఎం.శ్రీరామ్, ఎన్.వంశీధర్ రెడ్డి, క్రెడాయ్ యూత్ వింగ్(సివైడబ్ల్యు) కో-ఆర్డినేటర్ ఎం.అరవింద్ ఆనందరావు, పవీన్, సెక్రటరీ సివైడబ్ల్యు, ధీరజ్ పాల్గొన్నారు.



## సీఎం రేవంత్‌రెడ్డి పాలన చూసి కేటీఆర్ తట్టుకోలేకపోతుండు

### మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఘాటు వ్యాఖ్యలు



**ఖైరతాబాద్, జనవరి 24 (జనంసాక్షి) :**
సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాకర్షక పాలన చూసి కేటీఆర్ తట్టుకోలేకపోతున్నాడని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. తమ గతం గురించి మాట్లాడితే.. తాము కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అరాచకాలు, అవినీతిపై బరాబర్ మాట్లాడతా మని అన్నారు. గతంలో సీఎంలుగా చేసిన వారు పలు పార్టీలు మారలేదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా పార్టీలు మారాడని, అయితే అందులో తప్పుపట్టాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. కేటీఆర్ ప్రతి విషయాన్ని రాజకీయ కోణంలో చూడడం మానేయ్యాలని హితవు పలికారు. ప్రతిపక్షంలో ఉన్న ఎమ్మెల్యేలు సీఎం కలవొద్దు అనే రూల్ లేదని, ఒకవేళ కలిసినా అందులో తప్పేముందని అన్నారు. సమైక్య రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ ఎమ్మెల్యేలు కిషన్‌రెడ్డి, బండారు దత్తాత్రేయ సీఎం కలవడానికి వచ్చేవారని గుర్తు చేశారు. సమైక్య రాష్ట్రంలో ఉన్న స్నేహపూరిత సంప్రదాయాన్నే నేడు సీఎం రేవంత్‌రెడ్డి కొనసాగించడం అభినందనీయమని జగ్గారెడ్డి అన్నారు.

## సాగర్ జలాలు విడుదల చేసి త్రాగు, సాగు నీటి అవసరాలను తీర్చాలి

**చిలుకూరు,జనవరి 24(జనం సాక్షి):**
సాగర్ జలాలు వెంటనే విడుదల చేసి త్రాగు, సాగు నీటి అవసరాలను తీర్చాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సి.పి.ఎం పార్టీ ఆధ్వర్యంలో కోదాడ హుజూర్నగర్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. తదనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు, పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ కరుణ శ్రీ కి అందించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్రమైన నీటి ఎద్దడి ఏర్పడిందని బోర్లు కింద, బావుల కింద వరి సేద్యం చేసిన రైతుల పంట పొలాలు నిట్ట నిలువున ఎండిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం వర్షాలు సరిగా కురవకపోవడంతో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటడం వలన గ్రామాలలో త్రాగునీటి సమస్య తీవ్రంగా తయారయింది అన్నారు. వెంటనే సాగర్ నీరు విడుదల చేసి గ్రామాలలో ఉన్న చెరువులను నింపి ప్రజల దాహార్తిని తీర్చాలని ఎండిపోతున్న రైతుల పంట పొలాలను కాపాడాలని అన్నారు. ఇప్పటికైనా సాగర్ నీటి పారుదల శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు వీలైనంత త్వరగా స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జే నరసింహారావు, సి.పి.ఎం మండల కార్యదర్శి నాగాటి చిన్న రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు, బత్తిని వెంకటయ్య, ఎగ్గాడి లింగయ్య, పిల్లి వీరమల్లు, కొండాపురం ఉప సర్పంచ్ యాదాల వీరస్వామి, గట్టు లింగయ్య ,అమరబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల అవసరాలకు అనుగుణంగా బడ్జెట్ అంచనాలు

- త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలి
- పన్ను వసూళ్లు 100 శాతం పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ వెంకట్రావు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
మున్సిపాలిటీలలో ప్రజల అవసరాల అనుగుణంగా ఉండేటట్లు అంచనా బడ్జెట్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్.ప్రియాంక, ఏ.వెంకట్‌రెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్లు మున్సిపాలి టీలలోని ప్రజలకు అవసరాలకు అనుగుణంగా వాస్తవాలకు దగ్గరలో ఉండేటట్లు అంచనా బడ్జెట్ రూపొందించాలని పేర్కొన్నారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని మున్సిపాలి టీలలో త్రాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలని ఆదేశించారు.మున్సిపల్, మిషన్ భగీరథ అధికారులు సమన్వ యంతో పనిచేసి నీటి సరఫరా సక్రమంగా జరిగేటట్లు చూడాలన్నారు.అన్ని మున్సిపాలిటీలలో ఇంటిగ్రేటెడ్ నాన్ వెజ్ మార్కెట్, మురుగునీటి శుద్ధి జల భాండాగారాలు, వైకుంఠధామాలను, ఆధునిక దోబీగాట్లలను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. రానున్న సంవత్సరం స్వచ్ఛ సర్వేక్షన్ ద్వారా ఉత్తమమైన జాతీయ ర్యాంకు సాధించినందుకు తగిన ప్రణాళిక ఏర్పాటు చేసుకొని తగనుగుణంగా మున్సిపల్ అధికారులు పనిచేయాలని, ఘన,వ్యర్థపదార్థాల నిర్వహణలో భాగంగా తడి పొడి చెత్తను వేరుచేసి ఇంటింటి నుండి చెత్త సేకరణ కార్యక్రమం నిర్మాణాత్మకంగా 100 శాతం 00చేయాలన్నారు. పట్టణాలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ కమిషనర్లు వార్డులలో ప్రతిరోజు ఉదయం పర్యటించాలని కలెక్టర్ ఆదేశించారు.పట్టణాలలో ఆస్తి పన్ను వసూళ్ల సకాలంలో 100 శాతం పూర్తి చేయాలన్నారు.పాత బకాయిలపై ప్రత్యేక డ్రైవ్ ద్వారా వసూలు చేయాలన్నారు.

## 28న కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాక

### సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బండి సంజయ్ పిలుపు

ఈనెల 28న ఎస్సారార్ కళాశాల మైదానంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వేలాది మంది కార్యకర్తలతో సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా హాజరయ్యే ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ఒక్కో పోలింగ్ బూత్ నుండి 20 మంది కార్యకర్తలను ఆహ్వానిస్తున్నామని, పార్లమెంట్ వ్యాపంగా వేలాది మంది కార్యకర్తలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ఈ సమ్మేళనానికి వచ్చే కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలవడంతో తప్పేముంది

### ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

సీఎం రేవంత్ రెడ్డిని కలవడంతో వస్తున్న వదంతులపై దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డిని కలవడంలో తప్పేముంది అని ఆయన ప్రశ్నించారు. తనపై హత్యాయత్నం జరిగిన తర్వాత కూడా తన గన్‌మెన్లను కుదించడం పట్ల, వారి పనివేళల్లో మార్పుల పట్ల రాష్ట్ర ఇంటెలిజెన్స్ ఐజీని కలిశానని ఆయన తెలిపారు. ఇదే విషయమై ముఖ్యమంత్రిని కలిశానని వివరించారు.

### మేడిపల్లిలో రజకులకు కేటాయించిన స్థలం

## ఉప్పల్ భగాయత్‌కు మార్పు

- రజకుల డిమాండ్‌ను అంగీకరించిన బీసీ మంత్రి
- తక్షణమే అమలుకు కలెక్టర్‌కు ఫోన్



**హైదరాబాద్, జనవరి 25 (జనంసాక్షి) :**
రజకులకు ఉప్పల్ మేడిపల్లిలో గత ప్రభుత్వం ఐలమ్మ అభివృద్ధి భవన నిర్మాణం పేరుతో 2 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. కానీ రజకులు రాళ్లు రప్పలతో కూడిన ఆ స్థలం వద్దు అని, ఉప్పల్ భగాయత్ లో కేటాయించాలని అనేక సార్లు కేసీఆర్ ప్రభుత్వంను కోరారు. కానీ ఆ కోరిక ఫలించలేదు. ఇదే అంశం గురించి రజక సంఘాల ఛైర్మన్ బస్వరాజ్ శంకర్ ఆధ్వర్యంలో రజక సంఘాల నాయకులు బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి తమ ఆవేదనను వ్యక్తం చేయగా మంత్రి తక్షణమే స్పందించి ఉప్పల్ బాగాయత్ లో మూడు ఎకరాలు స్థలం కేటాయించాలని కలెక్టర్ ను ఆదేశించారు. త్వరలో భవన నిర్మాణానికి నిధులు కూడా విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రజక సంఘాల నేతలు మంత్రికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అక్కినపల్లి రమేష్,రజక సెల్ నాయకులు కొన్నె సంపత్, దుబ్బాక రమేష్ పంజాగరి ఆంజనేయులు,కోట్ల శ్రీనివాస్ పెద్దాపురం కుమార స్వామి , పెద్దవురే బ్రహ్మయ్య, గంగాధర్, పోతరాజు రాములు, వెంకటేష్, సంతోష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### సర్వే లాండ్ రికార్డ్స్ యూనియన్ డైరీని

## ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 24 (జనంసాక్షి) :**
టిఎన్జీఓస్ సర్వే లాండ్ రికార్డ్స్ యూనియన్ 3024 డైరీనీ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు ఎస్.నరహరిరావు, సర్వే డిపార్ట్మెంట్ ఎదుర్కుంటున్న సమస్యలను మంత్రికి వివరించారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్టు అనంతరం యూని యన్ నాయకులు మీడియాకు వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎస్.నరహరి రావు, ప్రధాన కార్యదర్శి ఎం.రాం చందర్, కోశాధికారి వి.శ్రీరామ్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.





### డిప్యూటీ సీఎంను కలిసిన


## నిమ్స్ ఉద్యోగ సంఘాల నేతలు

**ఖైరతాబాద్, జనవరి 24 (జనంసాక్షి) :**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కు ను బుధవారం బేగంపేట్ లోని వారి నివాసం జ్యోతిరావు పూలే భవన్లో నిమ్స్ ఉద్యోగ సంఘాల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ సీఎంను కలిసిన వాటిలో నిమ్స్ నాన్ ఫ్యాకల్టీ ప్రెసిడెంట్ ఏ సత్య గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పి.రాజ్ కుమార్, నిమ్స్ తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎం.రాజ్ కుమార్, టిపిసిసి అధికార ప్రతినిధి లోకేష్ తదితర ముఖ్య నాయకులు ఉన్నారు.

## సూక్ష్మ, లఘు, మధ్య తరహా పరిశ్రమలను ప్రొత్సహిస్తాం

- ఇండస్ట్రీయల్ క్లస్టర్స్ పెంచుతాము
- యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తాము
- సంపద సృష్టించే రంగాల్లో అందరిని భాగస్వాములు చేస్తాం
- వెండర్స్ డెవలప్ మెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, జనవరి 24 (జనంసాక్షి) :**
కాంగ్రెస్ ప్రభుత్వం..ఇందిరమ్మ రాజ్యంలో సూక్ష్మ, మధ్య, చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ ప్రైజెస్ డెవలప్ మెంట్ అండ్ ఫెసిలిటేషన్ ఆధ్వర్యంలో ఈ రోజు టూరిజం ప్లాజాలో నిర్వహించిన వెండర్స్ డెవలప్మెంట్ కార్యాక్రమానికి ఉప ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలకు ఊతమిచ్చేలా ఉత్పత్తి రంగమైన వ్యవసాయం నుంచి పారిశ్రామిక రంగం దిశగా గత ప్రభుత్వ పెద్దలు ప్రణాళిలు రచించి.. అందుకు అనుగుణంగా వ్యవస్థలను ఏర్పాటు చేశారని అన్నారు. నాడు వేసిన బలమైన పునాదులపై నేడు దేశం పురోగమిస్తోందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.
ఉత్పత్తి రంగం, పంచవర్ష ప్రణాలికలు, మిశ్రమ ఆర్థిక వ్యవస్థలే సువిశాలమైన భారతదేశ ఆర్థిక పురోగతిలో కీలకపాత్ర పోషిస్తున్నాయని, ఆర్థిక సరళీకరణ, ప్రపంచీకరణ నేపథ్యంలో దేశంలోకి అడుగుపెట్టిన బహుళ జాతి సంస్థలు మైక్రో, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ను మింగేశాయని అన్నారు. సంపద మొత్తం ఒకేచోట పోగుపడ్డం ప్రజాస్వామ్యానికి, సమాజానికి ఏ మాంత్రం మంచిది కాదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.
మైక్రో, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలకు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఉద్యోగ, ఉపాధి కల్పన, సమానత్వం, సామాజిక న్యాయం, వృద్ధిరేటు పెరగడానికి సూక్ష్మ, లఘు, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు అత్యంత ఆవశ్యకమని ఆయన స్పష్టం చేశారు.
మల్టీ నేషనల్ కంపెనీల వల్ల సామాజిక న్యాయం, సమాన త్వం, ఉద్యోగ-ఉపాధి కల్పన అనేవి భూతద్దం పెట్టి వెతికి చూసినా కనిపించవని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. బహుళజాతి సంస్థలతో అభివృద్ధి సాధ్యం అన్నది గోబెల్స్ ప్రచారం మాత్రమేననే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు. ఇండస్ట్రియల్ క్లస్టర్స్ ను పెంచుతామని, ప్రభుత్వ పరంగా ప్రోత్సహకాలు ఇస్తామని హామీ ఇచ్చారు.
ఇండస్ట్రియల్ క్లస్టర్స్ పెంచి యువ పారిశ్రామికవేత్తలకు ఆర్థికంగా, మేధోపరంగా సహకారం అందిస్తే పెద్ద ఎత్తున ఉద్యోగ-ఉపాధి కల్పన జరుగుతుందని అన్నారు. దీనివల్ల దేశ వృద్ధిరేటు పెరుగుతుందని అన్నారు. వనరులు సమానంగా పంచి, సంపద సృష్టించే రంగాల్లో అందరిని భాగస్వాములు చేయడం తోనే సమసమాజ స్థాపన జరుగుతుందని తేల్చి చెప్పారు.



సంపద సృష్టించే రంగాల్లో అందరిని భాగస్వామ్యం చేయకపోతే దేశంలో అసమానతలు పెరుగుతాయన్నారు. ఇది సమాజానికి, ప్రజాస్వామ్యానికి ఏ మాత్రం మంచిది కాదన్నారు. ఎస్సీ, ఎస్టీ యువ పారిశ్రామికవేత్తలకు, సూక్ష్మ, లఘు, మధ్య తరహా పరిశ్రమలకు మరిన్ని రాయితీలు, ప్రోత్సాహకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. కార్యక్రమం ఆనంతరం అక్కడ వివిద కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన ప్రారంభించి పరిశీలించారు. కార్యక్రమంలో ఆడిషనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ డి. చంద్రశేఖర్, ఎఫ్ఈటిఎస్ఐఏ అధ్యక్షులు ఎ. భాస్కర్‌రెడ్డి, పార్ధసారథి, జి.ఎ శ్రీనివాస్ మూర్తి, దీపక్‌కుమార్ శ్రీవాస్తవ, వి శ్రీనివాస్ రావు, ఎస్ఎంవి నానాజీ, ఎ.వి మురళీకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370